The 'B' Class diploma holders of the Ayurvedic College, Vijayawada, (other than those studying for B. A. M. & S. Course) were not taught all the subjects that were taught to the students of Government Ayurveda, College Hyderabad during the corresponding period.

శ్రీ ఎ. మాధవరావు:— ఇప్పుడు ఎ క్లాసువారూ, బి క్లాసువారూ—వీ రిద్దరూ ద్వంద్వయుద్ధము చేస్తూ ప్రభుత్వానికి రిప్రజెంటేషన్సు పంపిస్తున్నారు కదా. మరి ప్రభుత్వం యిట్లా రెండు క్లాసులు లేకుండా ఎ క్లాసుగానే చేయడానికి ఒక కమిటీనివేసి ఆ సిలబసు వగైరాలు మార్చడానికి ఆలోచన వున్నదా? అది ఎప్పుడు అమలులోకి రావడానికి అవకాశ మున్నది ?

శ్రీ ఎ. వాసుదేవరావు:— ఇప్పుడు నాదగ్గర దానికి సంబంధించిన సమాచారము లేదు కాని, సిలబసు ననుసరించి ఎ, బి క్లాసులు రెండూ వుంటున్నాయి. బి క్లాసు లేకుండా మొత్తమంతా ఎ క్లాసే చేయాలనే మాధవరావుగారి సలహాను నేను దీనికి సంబంధించిన మంత్రిగారికి అందచేస్తాను.

శ్రీ టి. ఎస్. మూర్తి:— మెట్రిక్యూలేషను నాన్ మెట్రిక్యులేషను అనిపెట్టి యీ కొట్లాటలకు వచ్చేబదులు ఒక మినిమిం క్వాలిఫికేషను పెట్టితే బాగుంటుంది కదా.

శ్రీ ఎ. వాసుదేవరావు:— ఇప్పుడు నాన్ మెట్రిక్యులేట్సును చేర్చుకోవడంలేదు. హైదరాబాదులో ఆయుర్వేద కాలేజి ప్రైవేటు కాలేజీగా వున్న రోజులలో చేర్చుకున్నారు తప్ప, ఆ తరువాత చేర్చుకోలేదని మనవి చేస్తున్నాను,

శ్రీ సి. సుబ్బయ్య:— గుంటూరు కాలేజీలో ఎ క్లాసు, బి క్లాసు చాలా డిస్క్రిమినేషను చేయడంవలన ఆ స్టూడెంట్సు నానా అవస్థలకూ లోనౌతున్నారు. అది కనుక్కొని వారికున్న యిబ్బందులను తీర్చడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. వాసుదేవరావు:— వారు రిప్రజెంటేషను వివరా లిచ్చినట్లయితే నేను తప్పకుండా దీనికి సంబంధించిన మంత్రిగారికి పంపుతాను.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు):— బి క్లాసువారు 5, 10 సంవత్సరాలు పని చేసి అనుభవం గడించిన తరువాత వారిని ఎ క్లాసుగా గుర్తించడానికి అభ్యంతరమేమిటి ? దీనిని గురించి ఒక కమిటీ వేయడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ ఎ. వాసుదేవరావు:— ఇది సాధ్యపడదు. డిప్లమా పొందేటప్పుడు వుండే అర్హత వుంటుంది కాని, తరువాత అర్హతనుపెంచే ప్రశ్న లేదిక్కడ.

## STIPEND TO HOUSE PHYSICIANS

131—

*769 (2728) Q.— Sri A. Madhava Rao :— Will the hon. Minister for Health & Medical be pleased to State :

(a) whether it is a fact that a monthly stipend of Rs. 75/- requested for by the House Physicians of the Government Ayurvedic Hospital, Hyderabad, is denied ; and if so, the reasons thereof :

(b) are they not eligible, if not, the reasons therefor ;

(c) whether the Director, Indian Medicine recommended the additional grant for this purpose, which may amount to only Rs. 4000 per annum ; and

(d) if so, what action the Government propose to take in this matter ?

Sri A. Vasudeva Rao :—

(a) It is not clear to which House-Physicians the question relates. It may, however, be stated that the students of the Government Ayurvedic Colleges, Hyderabad and Warangal for whom House-Physicianship of six compulsory are given a stipend of Rs. 75/- per month. It is only for the 'B' Class diploma holders of the Vijayawada and Guntur Colleges who are being pe-mitted to underthe House-Physicianship of six months that no stipends are being paid. In the case of these diploma holders, the house-physicianship trainlng is not compulsory. They have already been awarded their dipiomas by the Concerned authorities. It is only in their interest and to better their status that they are undergoing house-physicianship training.

(b) They are not eligible for the reason that the house-physicianship, as stated above, is not compulsory, and it is being run only for acquiring more experience, better bed-side knowledge and better status.

(c) Yes, Sir.

(d) Due to financial stringency, the stipend cannot be paid to these 'B' Class diploma holders during their house-physicianship training.

శ్రీ ఎ. మాధవరావు:— సంవత్సరానికి నాలుగువేల రూపాయలని గ్రాంటు చేసినది ఏ గ్రాంటుకోసమనా ? ఇది ఎ క్లాసా లేక బి క్లాసా ?

శ్రీ ఎ. వాసుదేవరావు:— అది బి క్లాసు కోసం.

శ్రీ ఎ. మాధవరావు:— రికమెండేషను చేసేటప్పుడు దాని పరిస్థితులు ఆలోచించారా ? నాలుగువేల రూపాయలు పెద్దమొత్తం కాదు మనకు. ఆలోచించి యిస్తారా?

శ్రీ ఎ. వాసుదేవరావు:— గవర్నమెంటు పరిశీలిస్తుంది యీ విషయం.

## POLICE FIRING ON HUT DWELLERS IN GUNTUR TOWN

132—

*106 (2434) Q.— Sri S. Vemayya :— Will the hon. Minister for Home be pleased to state :

(a) the circumstances that led for using teargas, lathicharge, firing on the 6,000 hut-dwellers residing at Khajee Manyam, which lies towards east of Amaravathy Road of Guntur Town on 19-4-1970; and

(b) number of persons died and injured due to firing and lathicharge referred to in clause (a) above ?

(The Minister for Home) :— (Sri J. Vengal Rao)

(a) When an unruly mob of thousands of people attempted to occupy inamlands on 19-4-70 in defiance of the Courts orders and

prohibitory orders u/s 144 Cr. P. C. the Police used tear gas and later made lathicharge. As they proved useless Police opened fire under the orders of the Taluk Magistrate, Guntur, after due warning.

(b) Three persons were injured due to lathicharge, one person was killed and two injured due to firing.

శ్రీ ఎస్. వేమయ్య:— చనిపోయే పరిస్థితివరకు యెందుకు వచ్చింది? కనీసం వార్నింగు యిచ్చినా, టియర్‌గాస్ వాడినా సరిపోయేది కదా. ఫైరింగువలన ఆ మనిషికి ఎక్కడ దెబ్బతగిలి చనిపోవడం జరిగింది? వివరం చెబుతారా?

శ్రీ జె. వెంగళరావు:— నా జవాబులో సమాధానం ఉంది. వార్నింగు యిచ్చారు. లాఠీ చార్జి చేసారు. టియర్‌గాస్ ఉపయోగించారు. అప్పుడు ఫయిరింగు జరిగి మనిషి చనిపోవడం జరిగింది. కోర్టు ఇంజెంక్షను యిచ్చిన తరువాత భూమిమీదకు వెళ్ళడంవలన యిదంతా జరిగింది.

శ్రీ ఎస్. వేమయ్య:— కాళ్ళమీద కాల్చవచ్చును కదా. ప్రాణం పోయేపరిస్థి యెందుకు వచ్చింది? పోస్టుమార్టం రిపోర్టు యెట్లా వుంది?

శ్రీ జె. వెంగళరావు:— పోస్టుమార్టం జరిగింది. మెజిస్ట్రీరియల్ ఇంక్వయిరీ కూడా జరిగింది.

## CHEATING OF GIRLS

133—

*55 (1998) Sri C. V. K. Rao :— Will the Hon. Minister for Home be pleased to state ;

(a) whether the investigation of the case of one Venkanna who cheated 40 girls in 1969 assuring them training in Nursing and collected Rs. 280 from each is completed and if so, at what stage the matter is pending now ; and

(b) whether the Government realised the monies from the person and paid back to the girls : if not, the reasons therefor ?

Sri J. Vengal Rao :—

(a) Yes Sir, The case was charged on 23-6-1970 and it is pending trial in the Court.

(b) No Sir. The accused spent away the money and it could not therefore be collected from him.

Sri C. V. K. Rao :— He said that it is now pending before the Court. When was that case taken up. That man has taken Rs. 280 from each girl number about 60 girls. At what stage is that case ? Was this man a bankrupt if so what happened ? Has the Government made any investigation and how is he going to reimburse it to the poor girls ?

శ్రీ జె. వెంగళరావు:— ఇటువంటి పనులు బాంక్రప్ట్ అయినవాడు కాకపోతే మంచివాడు యెట్లా చేస్తాడు? వాడు ఛీట్‌చేసాడు కనుక చార్జి చేసాము. కోర్టులో విచారణ జరుగుతున్నది.

శ్రీ సి. వి. కె. రావు:— ఆయనను వెడిచిపెట్టారు. బైట తిరుగుతున్నాడు. ఏదో కుట్ర పన్నుతున్నారు.

శ్రీ జె. వెంగళరావు:— లేదు. కేసు నడుస్తున్నది.

## REGISTER OF EUNUCHS

134—
*75 (2216) Q.— Sri Badri Vishal Pitti :— Will the hon. Minister for Home be pleased to state :

(a) whether the Government is maintaining any register indicating the names of the Eunuchs in the city and their places of residence as stipulated in the Andhra Pradesh (Telangana Area) Eunuchs Act and the names of the officer who has been appointed for this purpose ;

(b) if not, the reasons therefor ;

(c) if so, the number of eunuchs registered in Register on the first day of 1967, 1968, 1969 and 1970 ;

(d) whether the Government have extended the said Act to any other region ; and

(e) if so, the names of the said regions ?

Sri J. Vengal Rao :—

(a) No such register is being maintained and no officer has been appointed for the purpose.

(b) Since their evil effect on the general public & young boys is fast disappearing, registration is not being done ;

(c) Does not arise.
(d) No, Sir.
(e) Does not arise.

श्री बद्री विशाल पित्ती :- यह जो कानून बना है उस को क्या आवश्यकता महसूस की गई। अगर रजिस्टर नहीं बना है तो बनाना चाहिए क्योंकि शहर में और सदन में ऐसे बहुत से लोग परेशान कर रहे हैं।

శ్రీ జె. వెంగళరావు:— ఎర్స్టు వైల్ హైదరాబాదు రాష్ట్రంలో ఒక ఆక్టువుంది. ఇప్పుడు బద్రీ విశాల్‌పిట్టిగారు చెప్పినట్లుగా చాలామందిని సతాయిస్తున్నారనే దృష్టితోనే పెట్టారు. ఇప్పటి ఇన్‌ఫర్మేషను ప్రకారం వారిసంఖ్య తగ్గిపోయింది. వారిమీద మోజు వున్నవారి సంఖ్యకూడ తగ్గింది.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట):— వారికి యేదైనా ఏసోషియేషన్ ఉందా? ఉంటే దాని ప్రెసిడెంటు, సెక్రటరీపేర్లు చెబుతారా?

శ్రీ జె. వెంగళరావు:— రాయలసీమలో లేరు. ఎక్కువగా హైదరాబాదు సిటీలో ఉన్నారు. వారికి కూడా వోట్లు ఉన్నాయి. మిగతా ఇన్‌ఫర్మేషన్ లేదు.

## ALLEGATIONS AGAINST EX-PRESIDENT OF HANDLOOM WEAVERS, CO-OPERATIVE SOCIETY, KARIMNAGAR

135—

*266 (1561) Q :— Sri R. Mahananda :— Will the hon. Minister for Handlooms & Co-operative Factories be pleased to state .

(a) whether there is any representation on 13-3-70 from the President of the Handloom Weavers, Co-operative Society Ltd., Karimnagar, about the mal-administration of the Ex-President and the Managing Committee of the Society ;

(b) if so, what are the allegations and whether they have been enquired into ,

(c) whether it is a fact that the Government sanctioned a Housing Colony scheme for Handloom Weavers at Karimnagar in 1960-1961 ; and if so, how much amount was alloted ;

(d) whether it has been fully utilised and house built ; whether the accounts of this housing Colony were audited ; and

(e) What is the result of the audit report ?

The Minister for Handlooms & Co-operative Sugar Factories (Sri A. Bhagavantha Rao) :—

(a) A Memorandum dated 13-3-1970 from Sri N. Ramachandran, one of the members of the Board of Directors, has been received wherein allegations have been levelled against the former President and Secretary of the Society ;

(b) The allegations mainly relate to the Housing Colony Accounts and they are being enquired into ;

(c) (d) & (e) The society was sanctioned a housing colony scheme in 1960-61 for the construction of 100 houses for the benefit of its members. The financial assistance envisaged under the scheme and the amount released to the Society are as follows :

| | Loan | Common amenities | Grant | Total |
|---|---|---|---|---|
| Scheme | 2,40,000 | 35,500 | 1,20,000 | 3,95,500 |
| Amount released | 2,40,000 | 35,500 | 78,000 | 3,53,500 |
| Balance to be released | - | - | 42,000 | 42.000 |

All the houses have been constructed. In view of the irregularities noticed in the maintenance of accounts etc., relating to the housing colony of society, the accounts of the housing colony have not been finalised. Pending finalisation of its accounts, an amount of Rs. 42,000/- due to the society, under grant as per the scheme has not yet been released to the society. It is only during the audit of the society, including its housing colony, the auditor has pointed out

the defects noticed in the maintenance of the accounts. With reference to his report only, enquiry has been instituted and the matter is now under investigation.

శ్రీ ఆర్. మహానంద:— ప్రతి సంవత్సరం లెక్కలు తనిఖీ అవుతున్నాయి. ఆ యిరెగ్యులారిటీసు బయటికి రాకపోవడానికి కారణం ఏమిటి ? ఇండ్లు కట్టాము అన్నారు. 75 వేల రూపాయలకు సంబంధించిన అక్కౌంటు పుస్తకాలు లేవు అంటున్నారు. యధార్థమేనా ?

శ్రీ ఎ. భగవంతరావు:— ఇది 1962-63 ఆడిటులోనే తేలినది. ఇరెగ్యులారిటీసు బయటికి వచ్చాయి. ఎంక్వయిరీ చేస్తే అసిస్టెంటు ఇంజనీర్ ఆఫ్ ది రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు రిపోర్టు, జాయింట్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీసుయొక్క రిపోర్టు, చీఫ్ ఆడిటర్ ఆఫ్ అక్కౌంట్సుయొక్క రిపోర్టు యివన్నీ చూస్తే సుమారు 70 వేల రూపాయలకు యింకా అక్కౌంట్సు తేల్చడానికి కావలసిన కాగితాలు ఉన్నట్లు కనిపించలేదు. అందుచేత మొత్తం సరిచేయవలసిన అవసరం ఉండి దానిమీద అవకాశం లేదు కాబట్టి ఏ. సి. బీ. ఏంక్వయిరీ కూడా పెట్టాము.

శ్రీ ఆర్. మహానంద:— సొసైటీని లిక్విడేటు చేసినారు. కాని 70 వేలకు సంబంధించి ఏమీ తేలలేదు. పుస్తకాలు కనిపించలేదు. అంటే దానికి సంబంధించిన మేనేజిమెంటుమీద ఏమిచర్య తీసుకున్నారు. డబ్బు రాబట్టుకోడానికి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదా ?

శ్రీ ఎ. భగవంతరావు:— ఒక సెంటెన్సు చదువుతాను.

మిష్టర్ చైర్మన్:— చదవడానికి చాలా టైము పడుతుంది. రాజేశ్వరరావుగారు కూడా ప్రశ్న వేసిన తరువాత మీ సమాధానం చెప్పండి.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— 1961-62 నుంచి 1970-71 వరకు అక్కౌంట్సు సరిచేయడానికి సరిదిద్దడానికి సర్దుబాటు చేయడానికి ప్రభుత్వంనుంచి క్రిందివరకు ప్రయత్నాలు చేసినప్పటికీ సర్దుబాటు కాలేదు. దీని నిర్వాహకులు దీనిలో డబ్బు దొంగతనం చేసి దుర్వినియోగంచేసి హౌసింగు కాలనీ కట్టకుండా లెక్కలు మెయింటెయిన్ చేయకుండా నాశనంచేసిన విషయం నేను స్వయముగా మంత్రిగారి దృష్టికి తెచ్చాను. ఇంకా యెందుకు ఎంక్వయిరీ ప్రారంభం కాలేదు? ప్రజాధనాన్ని దుర్వినియోగంచేసిన దుర్మార్గులకు యింకా యెందుకు అవకాశం కలుగచేస్తారు ?

శ్రీ ఎ. భగవంతరావు:— ఇంక అవకాశం లేదు. సొసైటీ సూపర్‌సీడ్ అయిపోయింది. "The whereabouts and the correct addresses of the suppliers of materials to the Housing Colony Society could not be ascertained inspite of the efforts made by him in order to ascertain the genuineness of the transactions and fix up the responsibility against the persons concerned for the recovery of the amount," అని రిపోర్టు ఉండడంచేత ఏ. సి. బీ. ఎంక్వయిరీకి పంపించాము.

## SHIFTING OF UNITS FROM INDUSTRIAL TRAINING INSTITUTE. WARANGAL

136—

*701 (2166) Q.— Sarvasri C. Janga Reddy, T. S. Murthy and A Madhava Rao :— Will the hon. Minister for Labour be pleased to state :

(a) the names of the Units of the Industrial Training Institute which have been shifted to Bhongir, Nalgonda district, during the year 1967-68 or 1968-69 from Industrial Training Institute, Warangal; and

(b) the special reasons for such shifting ?

The Minister for Labour (Sri G. Sanjeeva Reddy) :—

(a) The following units were transferred from the Industrial Training Institute, Warangal to the Industrial Training Institute Bhongir from 1-3-1967 :

1. Fitter ... 2 Units
2. Wireman ... 1 Unit
3. Turner ... 1 Unit
4. Welder ... 2 Units
   (Gas & Elec.)

One more unit in Turner trade was transferred with effect from 1-8-1968.

(b) The Industrial Training Institute, at Warangal was expanded during the year 1966-67 by 216 additional seats. Consequent on the decision taken by the Government thereafter, not to take up any new building works as a measure of economy in Government expenditure, the Institute had to face acute dearth of accommodation for the additional seats introduced. Further during the year 1967-68 a decision was also taken by the State Government not to take up any new Plan schemes involving fresh expenditure in view of the financial stringency. However due to the demand for training facilities at different places, it was proposed as an alternative measure, to spread only the existing training facilities to remote areas. One of such places was Bhongir, which was at a considerable distance from the Nalgonda Town. Therefore, a decision was taken to shift some units of certain trades of the Industrial Training Institute, Warangal which was overcrowded, to Bhongir. This proposal was considered also with a view to relieve some of the then existing Institutes of the congestion and unwieldiness.

శ్రీ సి. జంగారెడ్డి:— అధ్యక్షా, నల్లగొండలో ఒక ఐ.టి.ఐ. ఉన్నప్పటికీ వరంగల్లు నుంచి ప్రత్యేకంగా భువనగిరికే యెందుకు ట్రాన్స్ఫరు చేశారు? నల్లగొండకు పోవడానికి దూరం అన్నారు. హైదరాబాదు దగ్గరే కదా. ఎందుకు ట్రాన్స్ఫర్ చేశారు? 1967వ ఎన్నికలలో మంత్రిగారు చేసిన వాగ్దానాలను నెరవేర్చడానికి చేశారా ?

శ్రీ జి. సంజీవరెడ్డి:— ఏమో నాకు తెలియదు.

మిస్టర్ చైర్మన్:— ఆ టైములో వారు మంత్రికాదు.

శ్రీ జి. సంజీవరెడ్డి:- కారణాలు యేమయినా రికార్డులో ఉన్నది మనవిచేస్తున్నాను. 1967-68లో 368 సీట్సు వుంటే దానికి ఫర్దరుగా 216 సీట్సు పెంచాలని మొత్తం 584 సీట్సు చేశాము. కాని అక్కడ చోటు లేకుండె........

శ్రీ పి. జంగారెడ్డి:—బిల్డింగ్సు కాళీగా పడివున్నాయి. అసలు కారణం చెప్పండి.

మిస్టర్ చైర్మన్:— అసలు కారణం యెట్లా చెబుతారు.

(నవ్వులు)

శ్రీ జి. సంజీవరెడ్డి:— బిల్డింగ్సు సరిపోలేదు. క్రొత్త బిల్డింగ్సు కన్‌స్ట్రక్షన్ చేయకూడదనే అభిప్రాయం ఒకటి. రెండవ అభిప్రాయం యేమిటంటే నల్గొండకు భువనగిరి చాలా దూరంగా ఉంది కాబట్టి అక్కడ ప్రజలు కోరినమీదట ట్రాన్స్‌ఫర్ చేశాము. ఇంకొక ముఖ్యమైన విషయం యేమిటంటే వున్నసీట్సులోనే అన్నిటికీ పిల్లలు రావడంలేదు. ఫిల్‌అప్ కావడంలేదు.

మిస్టర్ చైర్మన్:— దానికి కారణాలుచెప్పి త్వరగా ముగించండి.

శ్రీ పి. జంగారెడ్డి:— ఎలక్షను అయినవెంటనే ట్రాన్స్‌ఫర్ చేయడానికి అసలు కారణం మంత్రిగారు నియోజకవర్గంలో చేసిన యెన్నికల వాగ్దానాలను పురస్కరించుకొని ట్రాన్స్‌ఫర్ చేసినట్లు వదంతులున్నాయి. అవి యెంతవరకు నిజం ?

శ్రీ జి. సంజీవరెడ్డి:— ఏది యెట్లా వున్నప్పటికీ ఉన్నసీట్సే ఫిల్‌అప్ కావడం లేదు. చదువుకోడానికి పిల్లలు ముందుకు వస్తే అప్పుడు యివ్వకపోతే అప్పుడు అనవచ్చు. కాని యీరోజు మనకు 488 సీట్సు వుంటే 419 మంది పిల్లలే వచ్చారు. ఈ రోజువరకు కూడా కనీసం కొన్ని సీట్సు యింకా ఖాళీగా పడిఉన్నాయి. పిల్లలు రావడంలేదని మనవి చేస్తున్నాను.

డా. టి. యస్. మూర్తి:- మార్చడానికి కారణం అకామిడేషను సరిగా లేదన్నారు. అది మేము ఒప్పుకోవడం లేదు. 428లో 419 మందే వచ్చారు. తక్కిన 9 మంది తక్కువ వున్నారన్నారు. ఒకవేళ మార్చదలచుకుంటే వరంగల్లు జిల్లాలోనే మరొక స్థలానికి మార్చడానికి అభ్యంతరం ఉండెనా ?

శ్రీ జి. సంజీవరెడ్డి:— లేదు. అధ్యక్షా, 1968లో 419 సీట్సు అక్యుపై చేశారు 488 సీట్సు ఉంటే, అప్లయి చేసినవి 419 కి మాత్రమే. ఈ సంవత్సరంలో 453 ఔట్ ఆవ్ 488 మాత్రమే భర్తీ అయినవి. ఈ సంవత్సరం కూడా యిప్పుడున్న అన్ని సీట్సుకు అప్లయి చేయలేదని మనవి చేస్తున్నాను.

## SCHOLARSHIP TO THE STUDENTS OF MEDICAL COLLEGES IN WARANGAL & KAKINADA

137—

*924 (1454-S) Q.— Sarvasri C. Janga Reddy, D. Venkatesam, R. Mahananda and T. S. Murthy :— Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) whether it is a fact that neither the Central Government nor the State Government scholarships are being given to the students of Kakathiya Medical College, Warangal and Rangaraya Medical College, Kakinada on the plea that students are being admitted by donations ; and

(b) if so, whether the Government propose to extend the benefit of the Scholarships for these students also on a par with the students of other Institutions?

The Minister for Social Welfare (Sri D. Perumallu) :—

(a) No Sir.

(b) Does not arise.

శ్రీ టి. యస్. మూర్తి :— అధ్యక్షా, నో సర్ అంటే ఆలోచించము అనా? ఈ మెడికల్ కాలేజీలలో షెడ్యూల్ కేస్టువారు డొనేషన్సు యిచ్చి చేరుతున్నారు. కనుక వారు డబ్బు వున్నవారే అనే కారణముపైన వారికి స్కాలర్‌షిప్స్ యివ్వము అంటున్నారేమో. కాని కష్టపడి తీసుకువచ్చి చేరుతున్నారు. వరంగల్ మెడికల్ కాలేజీలో ట్యూషన్ ఫీజు తీసివేసి వారికి నెలకు 75 రూపాయలు స్కాలర్‌షిప్పు యిచ్చే యేర్పాటు చేశాము. షెడ్యూల్ కేస్టువారు అయినప్పటికీ డొనేషన్ యిచ్చారు అనే కారణముపైన స్కాలర్‌షిప్స్ యివ్వకపోవడము డిస్క్రిమినేషన్ కాదా ?

శ్రీ డి. పెరుమాళ్లు:— డొనేషన్ యిచ్చారని కాదు. ఈ స్కాలర్‌షిప్స్ ఆదాయపు పరిమితినిబట్టి యివ్వడము జరుగుతుంది.

శ్రీ డి. వెంకటేశం:— అధ్యక్షా, ఆదాయపు పరిమితిని బట్టి మంజూరు చేస్తున్నామన్నారు, డొనేషన్ యిచ్చి చేరినతరువాత ఆదాయము తక్కువగా వుందని అంటే వారి విషయము ఆలోచిస్తారా ?

శ్రీ డి. పెరుమాళ్ళు :— లేదు.

శ్రీ ఆర్. మహానంద:— అధ్యక్షా, ఈ మెడికల్ కాలేజీలలో స్కాలర్‌షిప్స్ వచ్చినవా ? వస్తే ఏ బేసిస్‌పైన యివ్వకుండా రెఫ్యూజ్ చేశారు ?

శ్రీ డి. పెరుమాళ్ళు :— కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్పు యివ్వడానికి 6 వేల రూపాయల ఆదాయము మించకూడదు. స్టేటు స్కాలర్‌షిప్పుకి రు. 3,600/- లు మించకూడదు. ఆర్థికముగా వెనుకబడిన తరగతులవారికి రు. 1500 లు మించకుండా వుండాలి. అలాంటి పరిస్థితులలో యివ్వడము జరుగుతోంది.

మిస్టర్ చైర్మన్ :— సభ్యులంతా ప్రశ్నలు వేస్తారు. వాటిని అన్నింటిని మంత్రిగారు నోటు చేసుకొని ఒకేసారి ఆన్సర్ చేస్తారు.

శ్రీ కె. మునిస్వామి :— అధ్యక్షా, ఆదాయముబట్టి స్కాలర్‌షిప్పు యిచ్చేటపుడు చాల మోసాలు జరుగుతున్నవి. 10, 20 ఎకరాల రైతులబిడ్డలు కూడ ఆ సంవత్సరము పంట పండలేదనే కారణముతో నిల్ అని వేయడము జరుగుతున్నది. ఏ వాచ్‌మన్‌గా పనిచేసే వానికి 3000 రూపాయల ఆదాయము దాటినది అనే కారణముచే వారి బిడ్డలకు

షాక్యలర్‌షిప్ రెఫ్యూజు చేస్తున్నారు. పేదవారు కష్టపడుతున్నారు. దానిని చెక్‌చేయాలి. ఈ మెడికల్ కాలేజిలలో సీట్స్ హరిజనులు సంపాదించుకొనే అవకాశము లేకుండా పోతున్నది. డొనేషన్స్ కట్టవలసిన కాలేజీలలో కూడ షాక్యలర్‌షిప్పు ఎటూ మంజూరు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో హరిజనుల పిల్లలకు ఈ డొనేషన్ ని లోన్ బేసిస్‌మీద గవర్నమెంటు శాంక్షన్‌చేసి సీట్సు యిప్పించి, షాక్యలర్‌షిప్పు యిప్పించేదానికి చూస్తారా?

శ్రీ సి. జంగారెడ్డి :— అధ్యక్షా, 1967-68, 68-69, 69-70 సం. లలో కాకతీయ మెడికల్ కాలేజీకి వెనుకపడిన తరగతులవారు రు. 1000 లలోపు ఆదాయము కలవారు అప్లికేషన్స్ పెట్టుకొంటే అది డొనేషన్ కాలేజి కాబట్టి వాటిని కన్సిడర్ చేయడానికి వీలులేదని అన్నారు. దానిమీద ఈ ప్రశ్నను వేశాము' ఆ అప్లికేషన్సు ఎందుకు కన్సిడర్ చేయలేదు ?

శ్రీ పి. సి. కేశవరావు (సంతనూతలపాడు):— అధ్యక్షా, ఈ రెండు కాలేజిలలో షెడ్యూల్ కేస్టు, షెడ్యూల్ తరగతులవారికి అడ్మిషన్సు యిచ్చామని చెబున్నారు. వారికి అడ్మిషను దొరకడములేదు. షెడ్యూల్ కేస్టు, షెడ్యూల్ తరగతులవారమని అప్లయి చేసినవారు నిజమైన షెడ్యూల్ కేస్టు' షెడ్యూల్ తరగతులవారేనా ?

శ్రీ పి. సుబ్బయ్య:— అధ్యక్షా, ఈ షాక్యలర్‌షిప్పు విధానము చాల లోపభూయిష్టముగావుంది. పేదవారికి తక్కువగా దొరుకుతున్నవి. దొంగతముగా ఆదాయము తక్కువ వేసినవారికి వస్తున్నవి. ఒక కమిటీని వేసి వాటిని పూర్తిగా మార్చడానికి ప్రయత్నము చేస్తారా ? చాల కాలేజీలలో ఈ అప్లికేషన్స్‌ని ప్రిన్సిపల్స్ పంపలేదు. అది పిల్లల తప్పు కాదు. పిల్లలు అప్లికేషన్స్ యిచ్చారు కాబట్టి ఏ కాలేజీలనుంచి అప్లికేషన్స్ రాలేధో చూసి వారికి టైము ఎక్స్‌టెండ్ చేసి వాటిని కూడ కన్సిడర్ చేయడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి):— అధ్యక్షా, వెనుకపడిన తరగతులవారు షెడ్యూల్ కేస్టు, షెడ్యూల్ తరగతుల పిల్లలు డబ్బు యిచ్చి సీట్సు తీసుకొనడము కష్టమని ప్రతిసారి చెబుతున్నాము. వరంగల్లు కాకతీయ మెడికల్ కాలేజీలో వెనుకబడిన కులాలవారు. షెడ్యూల్ కేస్టు, షెడ్యూల్ తరగతులవారు డబ్బు యిచ్చి చేరినట్లు రికార్డు వుందా ? వారికి షాక్యలర్‌షిప్పు యిచ్చారా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఇదివరకు వున్న ధరలనుబట్టి ఫిక్స్ చేశారు. మద్రాసు గవర్నమెంటు దీనిని కన్సిడర్ చేసి ఇదివరకు వున్న మొత్తమును పెంచారు. కనుక మన ప్రభుత్వము కూడ పెంచే ఆలోచన చేస్తారా ?

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, ఈ కేపిటేషన్ ఫీజు వసూలు చేసి విద్యార్థులకు విద్యను నేర్పడము చాల ఇమ్మోరల్, ఇల్లీగల్, అన్-కాన్‌స్టిట్యూషనల్, ఫండమెంటల్ ప్రిన్సిపుల్స్‌కి విరుద్ధము. కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో ఈ కేపిటేషన్ ఫీజు మొదట 6 వేలు వుండేది. దానిని 10 వేలు జేశారు. మరల 10 వేలు 12 వేలు చేశారు. ఈ పద్ధతులలో కేపిటేషన్ ఫీజు వసూలుచేసి, గవర్నమెంటు కలుగచేసే అవకాశమును ఉపయోగించుకొనే కొద్దిమంది మేనేజిమెంట్సు యొక్క దుష్ట విధానమును ప్రభుత్వము ఆపలేదా ? అక్కడ పేద విద్యార్థులకు స్థానము వున్నదా ? పేద

విద్యార్థులకు షా్కలర్‌షిప్పు యిచ్చి చదివించాలి కాని డబ్బు కట్టినవారికే సీట్లు అనడము ఎక్కడి న్యాయము ?

శ్రీ యస్. వేమయ్య :— అధ్యక్షా, ఈ కాలేజీలు డొనేషన్‌యిచ్చి చేరవలసిన పరిస్థితిగా వున్నపుడు డొనేషన్ లేకుండా చేరే విద్యార్థులు అందులో వున్నారా ? షెడ్యూలు కేస్టు, షెడ్యూల్ తరగతివారికి రిజర్వేషను యిస్తున్నారు కదా, ఆ రిజర్వేషన్ డొనేషను లేకుండా ఫాలో అయ్యే పరిస్థితి వుందా ? డొనేషన్ లేకుండా షెడ్యూలుకేస్టు షెడ్యూల్ తరగతులవారు ఈ కాలేజీలలో చదువుతున్నారా ? డబ్బు వున్నవారికే చదువు డబ్బులేనివారికి చదువులేని పరిస్థితి రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధము కాదా ?

డాక్టరు టి. యస్. మూర్తి :—అధ్యక్షా, కొన్ని విషయాలు చెబుతాను. షెడ్యూలు కేస్టుకు షెడ్యూలు ట్రైబ్స్‌కు యిన్నిరోజులు వీటిలో రిజర్వేషన్ లేనిమాట నిజమే అయినా యీ సంవత్సరం మా మెడికల్ కాలేజీలో షెడ్యూలు కేస్టువారికి రిజర్వేషన్ యేర్పాటు చేశాము. నెక్స్టు ఇయర్ నుండి తీసుకుంటాము. పైగా అడ్మిషన్ యిచ్చినవారిలో కొంతమందికి మా దగ్గఱవుండే ఫండు్సనుండి మన్‌త్లీ స్కాలర్‌షిప్స్ యిచ్చి చదివించ డానికి ప్రయత్నం చేస్తున్నాము. సి. వి. కె. రావుగారు చెప్పినట్లు మేము డొనేషన్ పెట్టినప్పటినుండి యిప్పటివరకు ఇన్‌క్రీస్ చేయలేదు - ఆదే పద్ధతిలో నడుస్తున్నది. జంగారెడ్డిగారు అడిగిన ప్రశ్న యేమంటే - రు. 1500 లు, రు. 3000 ల లోపు ఇన్‌కం చూపించిన దరఖాస్తులకు షా్కలర్‌షిప్స్ యెందుకు యివ్వలేదనేది. డొనేషన్సుకు సంబంధం లేకుండా షా్కలర్‌షిప్స్ యిస్తున్నామన్నారు గదా వారు. మరి ఆవిధంగా యిచ్చేటప్పుడు యీ అప్లికేషన్సును యెందుకు రిజెక్టు చేయవలసివచ్చింది. డిస్క్రిమినేషను యెందుకు చూపించారు? నేను మొదటే చెప్పినట్లు ఆరువేల రూపాయలు కట్టలేని వారు చాలమంది వస్తున్నారు. కష్టపడి చదువుకుంటున్నారు. కొంతమందికి మన్‌త్లీ షా్కలర్‌షిప్స్ యేర్పాటు చేశాము.

శ్రీ డి. పెరుమాళ్లు :— అసలు ప్రశ్న ఏమంటే, వరంగల్లులోని కాకతీయ వైద్య కళాశాల, కాకినాడలోని రంగరాయ వైద్యకళాశాలలోని విద్యార్థులు విరాళములిచ్చి చేరినారనే మిషతో కేంద్ర ప్రభుత్వపు విద్యార్థి వేతనములుగాని, రాష్ట్ర ప్రభుత్వపు విద్యార్థి వేతనములనుగాని వారికిచ్చుట లేదను విషయము వాస్తవమేనా అని అడిగారు. అది కాదు అన్నాము. ఆదాయం మించి ఉన్నందువలన అప్లికేషన్సును రిజెక్టు చేయడం జరిగింది. ఆదాయం యీ పరిమితిని మించి యెక్కువ ఉండకూడదన్నారు, ఆదాయం, ఆ పరిమితికి లోబడివుంటే వారికి స్కాలర్‌షిప్పు మంజూరుచేయడం జరిగింది,

శ్రీ సి. జంగారెడ్డి:— నేను స్వయంగా వెళ్ళి కలిసినాను, వారు క్లియర్‌గా రిజెక్టు చేశారు.

Sri D. Perumallu:— During 1968–69 one student of Kakatiya Medical College, Warangal was granted renewed scholarship and in 1969–70 6 students were granted renewed scholarships in the same College.

శ్రీ పి. సుబ్బయ్య:— మీరు డైరెక్షన్ యిచ్చారు, మేమంతా చెప్పాము, దానికి సమాధానం రాలేదు, మా అందరి రైట్సును మీరు ప్రొటెక్టు చేయాలి, అది మా హక్కు కాదు, ప్రజల హక్కు, అందువలన తప్పకుండా Two hours discussion......

టెంపరరీ చైర్మన్:— రూలు 60 క్రింద నోటీసు యివ్వండి, నేను స్పీకరు గారికి చెబుతాను,

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట):— Backward classes Commission Report యిచ్చింది. ప్రభుత్వము దానిపై సక్రమంగా ఆలోచించి జి. ఒ. యిచ్చింది. కాని అది అమలుజరుగకుండా పోతున్నది. స్కాలర్‌షిప్సు విషయములోగాని, స్కూల్సు, కాలేజెసు అడ్మిషన్ విషయములోగాని professional colleges కు అడ్మిషను విషయములోగాని రిక్రూట్‌మెంటు విషయములో గాని యివన్ని చూస్తే చాలా అవకతవకలుగా ఉన్నాయి. ఆ జి. ఒ. అన్ని డిపార్టుమెంటులకు యింతవరకు పంపించబడలేదు. Short-notice question ద్వారా అయినా పూర్తి ఇన్‌ఫర్మేషను రావడానికి అవకాశం లేదు. అందుకని తమరు అనుమతియిస్తే మేము నోటీసు ఇస్తాము. Two hours discussion చాలా అవసరమని మనవిచేస్తున్నాను.

## CONSTRUCTIONS OF GODOWNS FOR FOODGRAINS AT KARIMNAGAR

138—

*611 (1503) Q.— Sarvasri R. Mahananda and G. Subba Naidu:— Will the hon. Minister for Civil Supplies be pleased to state :

(a) whether it is a fact that Food grains construction Division No. 1, Hyderabad has constructed godowns at Karimnagar in 1965–66;

(b) what is the estimated cost of this ;

(c) when was the work completed and final bills paid to the contractor ;

(d) whether there are any dues, extra paid, pending recovery from the contractor till today ; and

(e) if so, the reasons for delay ?

The Minister for Civil Supplies (Sri A. Sanjeeva Reddy) :—

(a) Yes, Sir.

(b) Rs. 10,20,000/-.

(c) The work was completed on 25–6–1967. Final bill is not yet paid.

(d) and (e) As the final bill was a minus bill, the recoveries could not be effected. The recoveries have to be effected from the bills of the contractor on other works in the Department. Hence, delay in effecting recoveries.

శ్రీ ఆర్. మహానంద:— పదిలక్షల 20 వేల రూపాయలకు సంబంధించినటు

వంటిది 1967 లో పూర్తిఅయింది అన్నారు. ఇంతవరకు ఫైనల్ కాకుండా పోవడానికి కారణం ఏమిటి ?

శ్రీ ఎ. సంజీవరెడ్డి:— ఆయన దగ్గఱనుండి దాదాపు లక్ష ఆరువేల 38 రూపాయల 26 పైసలు రికవర్ కావాలి. దానిలో amount adjusted out of assets on other works Rs. 21454–62 nP. and amount recovered by the Executive Engineer, Karimnagar from Arts and Science College works at Karimnagar so far Rs. 35000/– amount recovered by the Executive Engineer, Sangareddi, from Arts and Science College works at Siddipet so far Rs. 32,049/–. ఇంకా రికవర్ కావలసింది రూ. 17,534-64 వుంది. ఆర్బిట్రేటర్ దగ్గఱ పెండింగులో వుంది.

## STATUTORY BOARD FOR LEATHER INDUSTRY

139—

*458 (2875) Q.—Sri R. Mahananda :— Will the hon. Minister for Small Scale Industries be pleased to state :

(a) whether there is any proposal before the Government to appoint a Statutory Board for Leather Industry at State Level ; and

(b) whether the State Government has made a representation to the Central Government in this regard ?

The Minister for Commerce deputized the minister for Small Scale Industries and answered the question (Sri P. Ankineedu Prasada Rao) :—

(a) There is no proposal before the Government to constitute a Statutory Leather Board at State Level at present.

(b) Yes, Sir.

శ్రీ ఆర్. మహానంద:— అధ్యక్షా ! ఇదివరకు లెదర్ బోర్డును constitute చేశారుగదా ! ఇటీవల చైర్మన్‌ను కూడా అపాయింట్ చేసినట్లు ప్రెస్‌లో చూశాము. లేదు అంటున్నారు. అది వివరిస్తారా ?

శ్రీ పి. అంకినీడు ప్రసాదరావు:— అడ్వైసరీ కమిటీ ఒకటి ఉంది. దానిని reconstitute చేయడం జరిగింది. Statutory Leather Board అనేది మాత్రం లేదు.

## WINDING UP OF DESIGNS & EXTENTION CENTRE IN PHIRANGIPURAM

140—

*231 (1406) Q.—Sri Vavilala Gopalakrishnayya :— Will the hon. Minister for Small Scale Industries be pleased to state :

(a) whether it was a fact that the Designs extension Centres in weaving & Dyeing at Phirangipuram and Sattenapalli were wound up ;

(b) if so, why; and

(c) whether they will be allowed to continue?

(Sri P. Ankineedu Prasada Rao) :—

(a), (b), (c) Consequent to the decision of the Government of India not to finance the the Rural Industrial Projects Production units from the year 1969-70 the State Government have decided to close down these units and to dispose of them to the Cooperative institutions Corporate Bodies etc.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా! సెంట్రల్ గవర్నమెంటు మానుకున్న దంటున్నారు. పెట్టినంతవరకు ఏమి చేశారు? అది యెవరికయినా ఊరకనే యిచ్చివేశారా? ఉన్నటువంటి ఉద్యోగులను ఏమి చేశారు? వేలకొలది మనుష్యులను తీసుకవచ్చారు. వారికేమో ఏజ్ బార్ అయిపోయింది. ఆ సమస్య ఏమి అయింది? గాలికి వదలిపెట్టినారా ?

శ్రీ పి. అంకినీడు ప్రసాదరావు:— ఆ యూనిట్స్ ఏవైనా కోఆపరేటివ్ సొసైటీస్‌కు గాని కార్పరేట్ బాడీసుకు గాని ట్రాన్స్ఫర్ చేయాలనే ఆలోచన జరుగుతున్నది. ఫిరంగుపురములో యున్న యూనిట్‌ను ఆంధ్ర హ్యాండ్‌లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీకి హ్యాండ్ఓవరు చేయాలనే ఆలోచన జరుగుతున్నది. ఉద్యోగుల seniority and juniority ని బట్టి రిట్రెంచ్ చేయడం జరిగింది. కొంతమంది ఉద్యోగులు writ కు వెళ్ళారు. అందరు ఉద్యోగులను కూడా ప్రస్తుతానికి supernumerary posts లో కంటిన్యూ చేయడం జరుగుతున్నది.

(Questions and Answers are over)

## BUSINESS OF THE HOUSE

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:-అధ్యక్షా, నైజాం గార్డులో కమ్యూనల్ క్లాషెస్ వున్నాయి దాంట్లో కొంతమందిని అరెస్టు కూడా చేసారు. మరి ఆ కారణము ఏమిటో హోం మంత్రిగారు తెల్పుతారా ?

మిస్టర్ చైర్మన్:— దానికి నోటీసు ఇస్తే తెలుపుతారో లేక...

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—నాట్ నెససరి. దానికి నోటీసు ఇవ్వనక్కరలేదు.

మిస్టర్ చైర్మన్:— దయచేసి వినండి. మీరు నోటీసు యివ్వండి.

श्री बदरी विशाल पित्ती :- सदर साहब, मैं ने ३० नवंबर को नियम १७३ के तरह एक प्रिविलेज मोशन, ट्रांसपोट मिनिस्टर और ए. पी. एस. आर. टी. सी. के बारे में दिया था। उसका कावया फैसला हुआ।

मिस्टर चेरमन :- मैं मालूम करके बोलता हूँ।

श्री बदरी विशाल पित्ती :- प्रिविलेज मोशन की अहमियत

होती है और जैसे ही वहआता है उस को वहाँ पेश किया जाता है। ४ रोज हो गए। इसलिए मैं जानना चाहता हूँ कि उस को कब ले रहे हैं।

मिस्टर चेरमन :- सोमवार को याद दिलाइए।

श्री बदरी विशाल पित्ती :- याद दिलाना मेरा काम नहीं हैं आप के पास स्टाक है, उन को तंखाह दी जाती है।

मिस्टर चेरमन :- स्पीकर साहब कल ही आए है वह इस को देखेंगे।

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, ఈ మునిసిపల్ ఏరియాలో ఉండే ఎలిమెంటరీ స్కూల్సు టీచర్సు జీతాలు గురించిన సమస్య యీమధ్య చాలా తీవ్రముగా పరిణమించింది. ముఖ్యమంత్రిగారిని మునిసిపల్ చైర్మన్ ఈ సందర్భముగా కలుసుకొని 50% ఇచ్చేది పోగా, మిగతా 50% భరించాలని మనవిచేస్తే అంత మాదగ్గర డబ్బులేదు, సాధ్యముకాదు. అవసరము అయితే మీరు స్కూల్సును మూసివేసుకోండి, కేంద్రమునకు కూడా చెప్పుకొందాము అని స్పష్టముగా చెప్పారు. మరి ఒకవైపు పంచాయితీరాజ్ ఇన్‌స్టిట్యూషన్సు భరిస్తూ ఉండగా, మునిసిపల్ ఏరియాస్‌లో డబ్బు తక్కువగా ఉన్నదా? ఈ 50% డబ్బును వారు డెవలప్‌మెంటు కార్యక్రమాలనుగాని, సానిటరీ కార్యక్రమాలను గాని తగ్గించి ఇవ్వవలసిన అవసర మున్నది. ఇవ్వకపోవడమువల్ల 4, 5 మాసాలుగా జీతాలు లేవు అని ఆందోళన పడుతున్నారు. వారు ఆంధ్రరాష్ట్రము మొత్తముగా 15 డిశంబరున ఈ మునిసిపల్ ఏరియా టీచర్సు దినము జరుపుకోబోతున్నారు. ఈ ఆందోళన పరిస్థితిని ప్రభుత్వము సౌమ్యముగా సర్దుబాటు చేసుకొని యితర టీచర్సుకు యిచ్చినట్లుగానే అక్కడ కూడా కంప్లీట్‌గా సెంట్ పరసెంట్ గ్రాంటు ఇచ్చినట్లయితే ఒక సాంఘిక న్యాయము జరుగుతుంది. సమస్యను యింకా అవిధముగా పెంచుకొనుటకు చూడక సమస్యా పరిష్కారమునకు ఆలోచించవలసి ఉంటుంది. స్కూల్సు మూసివేసుకొనడమువల్ల విద్యార్థులకు ఉపాధ్యాయులకు మొత్తము ఆ ప్రాంతములో అన్యాయము జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వము దీనిని ఒక పాలసీ సమస్యగా, అన్ని ప్రాంతములకు యిచ్చినట్లుగా, యితర రంగములలో ఉన్న ఉపాధ్యాయులకు ఇచ్చినట్లుగానే అక్కడ గ్రాంట్లు ఇచ్చినట్లయితే సమస్య పరిష్కారము అగుటకు ఆస్కారము ఏర్పడుతుంది.

విద్యావిషయములో డబ్బులేకపోతే కేంద్రప్రభుత్వమువారి నుంచిగానీ, లేక ఏ విధముగా పొదుపుచేస్తారో ఆలోచించుకోవలసినదేగానీ, ఒక్క మునిసిపల్ స్కూల్సును మూసివేయాలని చెప్పడము అనే పద్ధతి న్యాయముకాదు. చాలా అన్యాయము కూడా. కాబట్టి గవర్నమెంటు ఆ విషయము గురించి ఆలోచించి తగునిర్ణయము తీసుకోవలెనని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు:— ఇప్పుడు వారు చెప్పింది విన్నామండి. ఏదయినా నోటీసు ఉంటే సమాధానము తెప్పించి, ఏదయినా వారికి అందజేయగల్గుతాము.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— మినిస్టరుగారి నోటీసుకు తీసుకొనివచ్చాము

మునిసిపల్ చైర్మన్ గారు ముఖ్యమంత్రిగారితో రిప్రెజెంటు చేసారు. పబ్లిక్‌లో అందో ళనగా ఉన్నది. ఈ విషయమును ఒక జనరల్ ఇస్యూగా ప్రభుత్వము తీసుకొని, దయ చేసి నేను మనవిచేసినది మీరు 'నోటీసు' విషయముగా స్వీకరించి దానిపైన ఆలోచన చేసినట్లయితే సమస్య పరిష్కారమునకు ఉపయోగపడుతుంది.

Mr. Chairman:— I will let the House know tomorrow.

శ్రీ బి. నరసింహారెడ్డి:— అధ్యక్షా, మొన్న ఖమ్మం జిల్లాలో 'బాజాపురము' అనే గ్రామంలో మొన్న 30వ తేదీన కాల్పులు జరిగి దాదాపు 11 మంది చనిపోయారు' దానికి నేను అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు నోటీసు ఇచ్చాను. ఇప్పుడే నాకు అక్కడ నుంచి ఒక టెలిగ్రాం వచ్చింది. అందులో 12 మంది గాయపడ్డారు—నాలుగు హత్యలు జరిగినాయి. అందులో 12 ఏండ్ల బాలిక కూడా గాయపడినది.

మిస్టర్ చైర్మన్:— ఫైల్ యిప్పుడు స్పీకరుగారికి పోతున్నది. నేను మీకు రేపు చెబుతాను సమాధానము. I will give you the information tomorrow.

శ్రీ కె. ప్రభాకరరావు:—అధ్యక్షా, ఇప్పుడు మునిసిపాలిటీలు, పంచాయితీసమితులు పనిచేసేటటువంటి స్కూల్సులో 4, 5 నెలలనుండి టీచర్లకు జీతములు రావడములేదనే కంప్లయింటు ఉన్నది. ప్రైవేటు కాలేజీలు కూడా రన్ అవుతున్నాయి. వాటిల్లో అక్కడ వారికి జీతములు యిచ్చుటకు బాధపడరు. వారికి గ్రాంట్లు వస్తున్నాయి. వాళ్ళకు వారు కరెక్టుగా జీతములు యివ్వగలుగుతున్నారు. ప్రైవేట్ మేనేజిమెంటు స్కూల్సులో ఎందుకు యిలా ఏర్పడుతున్నది. ప్రైవేట్ మేనేజిమెంటు క్రింద పనిచేస్తు స్కూల్స్, కాలేజీలకు గవర్నమెంటు గ్రాంట్లు అందడానికి వీలువుండే మునిసిపల్, పంచాయితీ సమి తులలో పనిచేస్తు స్కూల్సులో సరిఅయినా టైములో గ్రాంట్లు ఎందుకు వాళ్ళకు అందక బాధపడవలసిన అవసరము ఏమిటి ? ఇది కూడా విచారించి వారు సమాధానము చెబితే బాగుంటుంది.

శ్రీ సి. వి. కె. రావు:— కాకినాడ జనరల్ హాస్పిటల్‌లో ఒక పేదస్త్రీ అడ్మిట్ అయి, ఒక బిడ్డను కన్నది. అక్కడ ఆవిడవద్ద అందుబాటులో డాక్టర్లు యితరులు సహ కారములేని కారణముచేత అక్కడకు ఒక కుక్కవెళ్ళి ఆ పిల్లను కరచివేసినది. అక్కడనే పిల్ల చచ్చిపోయినది. దీనిపైన advisory committee memberగాఉన్న నేను యీ subjectను discuss చేయుటకు హాస్పిటల్ అడ్వైసరీ కమిటీ మీటింగులో పెట్టిననూ దానికి సంబంధించిన ఇన్‌ఫర్‌మేషను వారు యివ్వలేదు. కాబట్టి దీనికి కారకులయినటువంటి వారిపై తగిన చర్యలు తీసుకొననలసినదిగా కోరాను.

మిస్టర్ స్పీకర్:— వారికి ఏమయినా ఇన్‌ఫర్‌మేషను ఉన్నదా? దయచేసి నోటీసు ఇచ్చారా ?

శ్రీ సి. వి. కె. రావు:— నేను అడ్జార్న్‌మెంటు మోషనుకు నోటీసు యిచ్చాను. It is an urgent matter of public importance.

Mr. Chairman:— I will get you the information. Call attention notice యివ్వండి. నేను స్పీకరుగారితో చెబుతాను.

## POINTS OF INFORMATION

### re : Extension of electricity schemes in Andhra.

శ్రీ బి. నిరంజనరావు:— అధ్యక్షా, 1970-71 సంవత్సరములలో ఎలక్ట్రిసిటీ బోర్డువారు కొన్ని స్కీమ్సు ఆంధ్రా జిల్లాలలో శాంక్షన్ చేసారు. కానీ ఈ మధ్యన రీజినల్‌గా స్కీమ్సు ఆ జిల్లాలలో ఎక్కువ ఉన్నాయనే కారణముచేత అక్కడ ఉండేటటువంటి మెటీరియల్‌ను అంతా కూడా ఇంకొకచోటుకు తరలించుతున్నారు. అందువల్ల అక్కడ ఆందోళన వచ్చినది. చాలా పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు కూడా అట్లా చేయరాదని తీర్మానములు పంపినాయి. ఈ విషయము మంత్రిగారి దృష్టికి వారము రోజుల క్రిందట తీసుకొనిరాబడినది, కనీసము 1970-71 సంవత్సరము ప్రోగ్రాంలలో నయినా ఆ స్కీమ్సు అన్ని కంటిన్యూ చేయవలెనని మంత్రిగారిని కోరుతున్నాను. నా constituency లో రెండు గ్రామాలలో స్కీము శాంక్షన్ చేసికూడా పని ఆపుచేసారు. కాబట్టి దీనిమీద మంత్రిగారి ఉద్దేశ్యము ఏమిటో చెపుతారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:— అధ్యక్షా, గత సంవత్సరం తీసుకొన్న విలేజెస్ ఆపడం లేదు. కంటిన్యూ చేస్తారు. కొత్తగా వచ్చినవి చెప్పలేము. పని జరుగుతున్నచోట మెటీరియల్స్ తక్కువ అయితే తెచ్చి అడ్జెస్టు చేసుకొంటున్నారు గాని ఆ పనులు ఆపడంలేదని మనవి చేస్తున్నాను.

### re : Admissions to Medical Colleges.

Sri G. Sivaiah:— I am thankful to you, Sir, for giving me an opportunity to raise a vital issue affecting the State just now. We are at the fag-end of the year and there are no admissions in the Medical Colleges. We are at the end of 1970. It is a very vital issue agitating the minds of students and parents. I do not know what has happened to the admission of medical students in the colleges. This is a most important issue.

Sri K. Brahmananda Reddy:— This matter is pending before the Supreme Court.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మేము యిదివరకు అడిగితే వచ్చేకోసం పెడతామన్నారు. స్టూడెంట్సు సంగతి జవాబు చెబితే సంతోషం. Two hours discussion వస్తే మంచిది.

Sri K. Brahmananda Reddy :— Two hours' discussion is not desirable for this reason. The matter is pending before the Supreme Court. It is likely to come up on the 7th December for a decision or an interim order, whatever they think fit, before the Supreme Court. Therefore, let us wait. After all, another 3 or 4 days, let us wait. I certainly see, much time has elapsed. But unfortunately the situation is like that. In the next few days we can get some interim order or decision by the Supreme Court.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— యూనివర్సిటీవారు ఆ లిస్టు తయారుచేయలేదు. ఎగ్జామినేషన్సు జరిపారు. దానిప్రకారం లిస్టు తయారుచేయలేదు. లిస్టు తయారు

చేస్తే సుప్రీంకోర్టువారి జడ్జిమెంటు ప్రకారం ఉపయోగించడానికి వీలవుతుంది. వెంటనే ఆ లిస్టు తయారుచేయిస్తారా ?

Sri K. Brahmananda Reddy :— Certainly, Sir. As soon as the decision of the Supreme Court is received, we will see that no further delay is caused in admissions on the basis of that decision.

శ్రీ ఎ. మాధవరావు:— అధ్యక్షా, ఈ స్టేటునుంచి మిగతా స్టేట్సుకు పర్మిట్సు మీద ప్యాడీ రైస్ యెగుమతి చేస్తున్నారా? అటువంటి సందర్భాలలో మిల్లర్సువద్ద కూడ డబ్బు వసూలుచేస్తున్నారట. అది ప్రభుత్వ నోటీసుకు వచ్చినదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— జనసంఘం వసూలు చేస్తున్నారా ?

శ్రీ ఎ. మాధవరావు: — ప్రభుత్వమే—కాంగ్రెసువార్టీవారు యితర స్టేట్సుకు పంపడానికి పర్మిట్సు ఉన్నవా లేదా? పర్మిట్సుమీద పోతున్నవా లేదా ?

Sri K. Brahmananda Reddy :— Statements made at public meetings of a political nature, with political motivations and political purposes cannot form subject matter of discussion here.

మిస్టర్ చైర్మెన్:— Short notice question పంపండి.

శ్రీ ఎ. మాధవరావు:— పర్మిట్సుమీద ట్రాన్స్‌పోర్టు అవుతున్నదనేది కొన్ని పేపర్సులో ఉన్నది. కొన్ని పేపర్సులో లేదని వచ్చింది. నిజం చెప్పాలి.

Mr. Chairman :— It is not a very important matter.

Sri A. Madhava Rao :— I want an answer.

Sri K. Brahmanda Reddy:— Let the question come—

శ్రీ పి. సుబ్బయ్య:— మెడికల్ కాలేజి స్టూడెంట్సు అడ్మిషన్ గురించి జరిగిన ప్రశ్నలపైన two hours discussion టైము యిస్తామన్నారు. ముఖ్యమంత్రిగారు చెప్పిన సమాధానం తృప్తికరంగా లేదు. హైకోర్టు డైరెక్షన్—క్వాలిఫైడ్ మార్కు్సు, ఎంట్రెన్సు మార్కు్సు తీసుకొని లిస్టు తయారుచేయమన్నారు. ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోవడం సమస్యకాదు. ఈ సంవత్సరం స్టూడెంట్సును చేర్చుకొనకపోతే ఒక సంవత్సరం అంతా పోతుందని ఆందోళన పడుతూంటే చీఫ్ మినిస్టరుగారు చెప్పే సమాధానం తృప్తికరంగా లేదు.

Mr. Chairman :— Let the Speaker decide, about 2 hours' discussion on this.

Sri Poola Subbaiah :— The Speaker's decision is altogether a different thing. That we will talk with the Speaker. But the answer given by the Chief Minister is very unsatisfactory.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— తమకు ఏది తృప్తికలిగిస్తుంది.

శ్రీ పి. సుబ్బయ్య:— క్వాలిఫైయింగ్ మార్కు్సు, ఎంట్రెన్సు మార్కు్సు తీసుకొని టాలీచేసి ప్రకటించమని హైకోర్టు డెసిషన్ యిచ్చిందా, లేదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— మీకు తృప్తిలేదన్నారు. ఏమైతే తృప్తిపడతారు ?

శ్రీ పి. సుబ్బయ్య:— మీ విధానంలో తృప్తిలేదు. హైకోర్టు డైరెక్షను అమలు జరుపమని అడుగుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అది సుప్రీంకోర్టుముందు ఉన్నది. వారు డెసిషన్ యిస్తే అమలుజరపడానికి వీలవుతుంది.

## BUSINESS OF THE HOUSE

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :— కరెంటు విషయంలో మంత్రిగారు చెబుతూ అక్కడ పని కంటిన్యూ అవుతుందన్నారు. కొన్ని సబ్‌స్టేషన్సు ఉన్నవి. జంగారెడ్డిగూడెం అక్కడ రైతులు కంట్రిబ్యూట్ కూడా యిచ్చారు. కాని అక్కడ డైవర్షన్ వచ్చింది. ఇది మంత్రిగారి దృష్టికి రాలేదా ? అక్కడ లేదని ఆఫీసర్సు చెప్పారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అట్లాంటి అనుమానాలు పడకూడదు. మనకు వచ్చిన కర్మ—యీ ఉద్యోగుల ద్వారానే వస్తోంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— అధ్యక్షా. నాగార్జునసాగర్ క్రెస్టుగేట్సు విషయంలో మహారాష్ట్ర గవర్నమెంటు సెంట్రల్ గవర్నమెంటుకు ప్రొటెస్టు చేసిందని పేపర్సులో వచ్చింది. దానిమీద ముఖ్యమంత్రిగారు హౌస్‌లో స్టేటుమెంట్ చేయాలి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— పేపర్సులో ఏమిటో వస్తుంటాయి. వాటికి మేము సమాధానం చెప్పే వీలులేదు. మీరు అటువంటి విషయాలు పేపర్సులో వస్తున్న వాటి విషయం చెప్పనక్కరలేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— అది అబద్ధమంటారా? మహారాష్ట్ర గవర్నమెంటు అబ్జెక్టు చేస్తోంది. అది సెంట్రల్ గవర్నమెంటు ఆలోచనలో ఉన్నది. అది లేకపోతే లేదని చెప్పండి. ముఖ్యమంత్రిగారు సరియయిన సమాధానం చెప్పాలి.

మిస్టర్ చైర్మన్:— అది ముఖ్యమంత్రిగారిని వారి చేంబర్‌లో విచారించండి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— Nothing doing—పైరవీ చేయవలసిన అవసరం లేదు. ఇక్కడ చీఫ్ మినిస్టరుగారు జవాబు చెప్పాలి. ప్రెస్ నుంచి యిది వస్తోంది. డిప్యూటీ స్పీకరుగారు చెప్పారు.

మిస్టర్ చైర్మన్:— నోటీసు యివ్వండి. కనుక్కొని చెబుతాను.

Sri T. V. Raghavulu (Gopalapuram) :— Sir, I feel that the significance of Question No. 134 has been lost because we allowed ourselves to be carried away by a sense of humour. I would like to bring to the notice of the House that there is a recommendation of the Law Commission that the Eunuchs Act should be abolished inasmuch as it is an anachronism in modern conditions and in the modern context of life. May I bring this aspect to the notice of the House and say that it is a reflection on the dignity of humanity as such? May I also ask that this should be abolished.

Sri K. Brahmananda Beddy :— Unfortunately, the Home Minister is not here. The hon. member may speak to me or to the Home Minister.

Sri C. V. K. Rao :— Sir, for sometime before we assembled here, the hon. Chief Minister was tom-toming that he was going to expand the Ministry and has created so many hopes in so many minds leading to enormous frustration in the State consisting of 4 crores of people......

Sri K. Brahmananda Reddy :— There is absolutely no scope for any hope or frustration so far as Sri C. V. K. Rao is concerned.

Sri C. V. Rao :— I never said anything about myself. Why does he throw the burden on me ?

శ్రీ సి. జంగారెడ్డి:— అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ బోర్డువారు యీ మధ్యనే ఓరల్‌గా ఒక ఆర్డరు ఇన్యూ చేసినట్లు తెలిసింది. నార్మల్ ఫండ్‌నుండి యేవైతే స్కీములు తీసు కొంటున్నారో అవి కంప్లీట్‌గా స్టాఫ్‌చేయమని, మైనర్ ఎక్స్టెన్షన్స్ కూడా కంప్లీట్‌గా స్టాపుచేయమని బడ్జెట్ లేదని చెబుతున్నారు. వెస్టు గోదావరిజిల్లాలో, చింతలపూడి, జంగా రెడ్డి గూడెంలలో—ఎల్. ఎం. బి. బ్యాంక్సు ద్వారా వాలంటరీ లోన్స్ 20 లక్షలు, 34 లక్షలు మొత్తం డబ్బుతీసుకొని యింతవరకు వర్కు టేకప్ చేయటంలేదు. ఆ మెటీరియల్ అంతా యిక్కడకు డైవర్టు చేశామని చెబుతున్నారు. యాన్యువల్ మినిమమ్ గ్యారంటీ గురించి వారు యేమి నిర్ణయం తీసుకొన్నారు? అది బర్నింగ్ ప్రాబ్లమ్. దానిని గురించి చెప్పాలి.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:— నోటీసు కావాలి.

శ్రీ కె. మునుస్వామి:— అధ్యక్షా, ఎన్.జి.ఓ. స్ట్రయిక్ జరిగినపుడు కొన్ని బిల్స్ లాప్ అయిన విషయం ఎన్. జి. ఓస్. స్ట్రయిక్ పీరియడ్‌లోనే నేను రెయిజ్ చేశాను సోషల్ వెల్‌ఫేర్, ట్రయిబల్ వెల్‌ఫేర్—అన్ని డిపార్టుమెంట్సుకు సంబంధించిన బిల్. లాప్స్ అయినవి. వాటిని వెంటనే రివేలడేషన్ ఆర్డరు యిచ్చి, ఒక నయాపైస కూడ లాప్స్‌కాకుండా ఇస్తామని, సోషల్ వెల్‌ఫేర్ మినిస్టర్, ఫైనాన్సు మినిస్టర్ కూడ హామీ యిచ్చారు. ఇది డిశంబరు మాసం. ఇంతవరకు రీ వేలడేషన్ ఆర్డరు పోలేదు. అక్కడ ఉన్నటువంటి హాస్టల్సుబిల్సు, స్టూడెంట్సు స్కాలర్‌షిప్సు బిల్లులు, ఎన్.జి.ఓ. ల బిల్లులు అట్లాగే ఉండిపోయినాయి. వారు సఫర్ అవుతున్నారు. నేను మంత్రిగారికి మెమోరాండం పంపించాను. ఇంతవరకు జవాబు రాలేదు. ఇప్పటికయినా రీ వేలడేషన్ ఆర్డరు ఇస్తారా?

శ్రీ డి. పెరుమాళ్లు:— పరిశీలన చేస్తాను.

శ్రీ ఎం. మాణిక్‌రావు (తాండూరు):— ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో ఎ-లిస్టు, బి-లిస్టు అని తయారయినది. ఎ-లిస్టు అంటే కృష్ణమూర్తిగారి లిస్టు. బి-లిస్టు అంటే చొక్కారావుగారి లిస్టు.........

మిస్టర్ చైర్మన్:— ఇపుడు కృష్ణమూర్తినాయుడుగారు నాదగ్గర పర్మిషన్ తీసు కొని బయటకు వెళ్ళారు. వారు ఉన్నప్పుడు చెప్పండి.

ఒక గౌ. సభ్యులు:— అధ్యక్షా, ఇదివరకు ప్రభుత్వం గ్రూపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సును నియమించారు. ఇపుడు హైకోర్టు తీర్పువలన వారిని రద్దుచేస్తూ, ఇపుడు వి. ఎల్. డబ్ల్యు. గాన్‌గానే వారిని వర్కు చేయమని ఆదేశాలు వచ్చినట్లు చెబుతున్నారు. ఇంతవరకు వారికి అపాయింట్‌మెంట్ జరగలేదు. ఇపుడు గ్రామ పంచాయితీలలో వర్కు స్థంభించిపోయి గ్రామాలలో ఎలక్ట్రిసిటీ బిల్సు కట్టకపోతే......

మిస్టర్ చైర్మన్:— పంచాయితీరాజ్ మంత్రిగారు లేరు.

శ్రీ జె. వి. నరసింగరావు:— ఏదయినా ఉంటే ప్రశ్న పంపమనండి. ప్రతిదీ సడన్‌గా అడిగితే చెప్పటం కష్టము.

ఒక గౌ. సభ్యులు:— జీరో అవర్‌లో ఏ సభ్యులు ఏ ప్రశ్న వేసినా దానికి యే మంత్రిఅయినా సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉంది,

మిస్టర్ చైర్మన్:— మీరు యేమి ప్రశ్న వేస్తారో, వారికి ఎడ్వాన్స్‌గా ఎట్లా తెలుస్తుంది?

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల):— అధ్యక్షా, ఆంధ్రదేశంలో యివ్వటికే పంట మార్కెట్‌లోకి వస్తున్నది. ఇది కొనేవారు యీఏడు ఉండరని, బంపరు క్రాప్ ఉన్నదని, రైతులంతా బాధపడుతున్నారు. గవర్నమెంటు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు యేదో చేస్తారని చెబుతున్నారు......

మిస్టర్ చైర్మన్:— దానిపైన కాల్ ఎటెన్షన్ ఉంది.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట):— అధ్యక్షా, నేను పంపిన షార్టు నోటీసు క్వశ్చన్ యివాళ పోస్టు చేస్తామన్నారు.

మిస్టర్ చైర్మన్:—దానిని షార్టునోటీసు క్వశ్చన్‌గా మినిస్టరుగారు ఒప్పుకోవటం లేదుట.

శ్రీ జి. లచ్చన్న:— నేను అడిగినదానికి భోగట్టా యిక్కడ సెక్రిటేరియట్‌లోనే దొరుకుతుంది. బాక్‌వర్డు క్లాసు సర్టిఫికేటుకు డేట్ యేదన్నా ఫిక్స్‌చేశారా, డేట్ ఫిక్స్ చేస్తే ఏడేట్? ఈ డేట్‌లోగా సర్టిఫికేటు తీసుకొననివారికి అవకాశం ఇస్తారా? బాక్‌వర్డు క్లాసెస్ జి. ఒ. ఇంప్లిమెంటేషన్ గురించి యిపుడు యెన్ని డిపార్టుమెంట్సుకు డైరెక్షన్ యిచ్చారు? ఏ ఏ డిపార్టుమెంట్లు యాక్షన్ తీసుకొన్నవి?—అని అడిగాను. దానికి ఇన్‌ఫర్మేషన్ సెక్రటేరియట్‌లోనే వుంటుంది. జిల్లాలనుండి రావలసినది లేదు. ఇవాలో, రేపో దానిని షార్టునోటీసు క్వశ్చన్‌గానే ఆన్సర్ చేయించండి.

శ్రీ డి. పెరుమాళ్లు:—కొంత టైం పడుతుంది. అది స్టార్‌డు క్వశ్చన్‌గా మార్చవలసిందని నాకు ఒక నోట్ వచ్చింది.

శ్రీ జి. లచ్చన్న:— ఈ సెషనే చాల షార్టు పీరియడ్. అది సెక్రటేరియట్ ఇన్‌ఫర్మేషనుతప్ప డిస్ట్రిక్ట్సునుండి వచ్చేదిలేదు. మంత్రిగారు ముందు ఒప్పుకున్నారు. తరువాత డిపార్టుమెంటువారు కన్నం పెడితే మంత్రిగారుకూడ ఆ కన్నాన్నే గట్టిపరిస్తే ఎలా? I want the information before this Assembly is concluded.

Mr. Chairman :— If it is possible...

Sri G. Latchanna :— I must have that information. Please don't say 'if it is possible' ఆ కండిషన్ తీసివేయాలి.

శ్రీ డి. పెరుమాళ్లు:— ప్రయత్నిస్తాను.

Sri G. Latchanna :— I must have it, Sir. It is only the business. of the Secretariat. It does not pertain to district authorities. If the Chair is not willing to do it, I am helpless.

మిస్టర్ చైర్మన్:— నేను తప్పక మీకు అవకాశం యిస్తాను. మీకు అవకాశం కలిగించాను. దయచేసి సెషన్ ముగించేముందు సమాధానం తెప్పించి యివ్వండి.

శ్రీ డి. పెరుమాళ్లు:— ఇతర డిపార్టుమెంట్సునుంచి కూడ ఆన్సర్ రావాలి అని చెప్పినారు.

శ్రీ జి. లచ్చన్న:— ఇతర డిపార్టుమెంట్సు అంటే సెక్రటేరియట్ లెవల్‌లో. That is my question. It is not a question of district authorities.

శ్రీ బి. రత్నసభాపతి:— రూలింగు యేమి యిచ్చారు.

మిస్టర్ చైర్మన్:— సెషన్ అయ్యేలోగా వారికి ఇన్‌ఫర్మేషన్ అందజేయవలెనని చెపుతున్నాను.

శ్రీ డి. పెరుమాళ్లు:— అలాగే.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— బాక్‌వర్డు క్లాసెస్‌ను డిసైడ్ చేస్తూ జి. ఒ. యిచ్చారట. అది మాకు యెవరికి అందలేదు. అది టేబిల్‌మీద పెట్టిస్తే అందరికి ఉపయోగంగా ఉంటుంది. అది చేయించుతారా ?

శ్రీ డి. పెరుమాళ్లు:— తప్పకుండా సభ్యులకు అందజేస్తాను.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం):— పిఠాపురం మునిసిపాలిటీలో నలుగురు ఉపాధ్యాయులను 19 మాసాలనుంచి సస్పెండు చేశారు. అదికూడా స్వల్ప కారణంగా. వాళ్ళకు ఉన్న ద్వేషభావాన్ని పురస్కరించుకొని నలుగురు ఉపాధ్యాయులు 19 మాసాలనుంచి సస్‌పెన్‌షన్‌లో ఉన్నారు. మునిసిపాలిటీలో ఉన్న ఉపాధ్యాయులు, తాలూకాలో ఉన్న ఉపాధ్యాయులు అందరు కూడ వారిని సైడ్ చేసేటటువంటి పొజిషన్‌లో ఉన్నారు కనుక వెంటనే తగిన యాక్షన్ తీసుకోవలసిందిగా నేను విద్యాశాఖామంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు:— నోటీసు యివ్వమనండి. నోటీసు యిస్తే ఆన్సర్ చేయడానికి వీలు ఉంటుంది.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి:— ఇప్పుడే నోటీసు పంపిస్తాను.

Calling attention to matters of Urgent Public Importance.

re : Need for extension of time limit for submitting backward class certificates by the candidates seeking admission to Medical Colleges.

శ్రీ ఎస్. జగన్నాధం (నరసన్నపేట):— అధ్యక్షా, పూర్వం జి. ఒ. అమలులో ఉండేటప్పుడు బాక్‌వర్డు క్లాసు సర్టిఫికేట్సు యీ అడ్మిషన్స్ గురించి అప్లయి చేసేటప్పుడు, అప్లికేషన్స్‌తో సహా బాక్‌వర్డు క్లాసు సర్టిఫికేటు పంపించడం జరుగుతూ ఉండేది. కాని ఆ జి.ఒ. రద్దుఅయిన తరువాత అది అమలులో లేదు. కాని బాక్‌వర్డు క్లాసు జి.ఒ. సెప్టెంబరు 23వ తారీఖున జారీచేశారు. సెప్టెంబరు 23న అమలులోకి వచ్చినదా లేదా అంటే చెప్పలేము. ఆ జి.ఒ. అన్ని ఆఫీసులకు కమ్యూనికేట్ చేసినట్లు కన్పించలేదు. మెడికల్ కాలేజెస్‌కు ఎన్‌ట్రెన్స్ ఎగ్జామినేషన్ పెట్టారు. ఎన్‌ట్రెన్స్ ఎగ్జామినేషన్ పెట్టిన తరువాత నవంబరు నెలాఖరులోగా కాలేజి అడ్మిషన్స్ ఫైనలైజు చేస్తాము అని అంటూ నవంబరు 16 లోగా బాక్‌వర్డు క్లాసు సర్టిఫికేట్ సబ్‌మిట్స్ చేయవలసిందని ఒక నోటిఫికేషన్ యిస్యూ చేశారు. ఈ జి.ఒ. హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్సుకు యెప్పుడు పంపించారో తెలియదుగాని డి.ఎమ్. ఎస్. ఆఫీసునుంచి ఒక నోటీఫికేషన్ మాత్రం ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో 12వ తారీఖున పడింది. ఆ నోటీఫికేషన్‌లో బాక్‌వర్డు క్లాసు సర్టిఫికేట్స్ నవంబరు 16 లోగా సబ్‌మిట్ చేయమని యున్నది. ఈ ఆర్డరు 4-11-70 న ఉన్నది. 12-11-70 న ప్రెస్‌లో వచ్చినది. 16-11-70 నాటికి యీ బాక్‌వర్డు క్లాసు సర్టిఫికేట్స్ సబ్‌మిట్ చేయమన్నారు. మొత్తం టైం చూసుకుంటే నాలుగు దినములు అయిదు దినములకంటె హెచ్చులేదు. చాలమంది ఆంధ్రప్రాంతంవారు హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ ఉద్యోగస్తులందరు శ్రీకాకుళం వెళ్ళి సర్టిఫికెట్ తీసుకు రావాలంటే కనీసం వారంరోజులు పడుతుంది. అటువంటివారికి తగిన సమయం ఇందులో యివ్వబడలేదు. నాలుగు దినాలలో బాక్‌వర్డు క్లాసు సర్టిఫికెట్ తెచ్చుకోవడం అంటే చాల కష్టం. నేను స్వయంగా డిస్ట్రిక్టు సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరు దగ్గరకు వెళ్ళాను. బాక్‌వర్డు క్లాసు సర్టిఫికెట్ కావాలని. ఆయన మాకు డైరెక్టరుగారు కమ్యూనికేషన్ పంపించారు. ఈ జి.ఒ. ప్రకారం బాక్‌వర్డు క్లాసు సర్టిఫికెట్ యివ్వడానికి వేలులేదన్నారు. ఏ కారణంచేత అటువంటి డైరెక్షన్స్ యిస్తున్నారో నాకు తెలియదు. ఆవిధంగా వారు సర్టిఫికెట్ యివ్వనప్పుడు బాక్‌వర్డు క్లాసు ఎట్లా తెచ్చుకుంటారు. నాలుగు దినాలలో యెట్లా సబ్‌మిట్ చేస్తారు? 16 ఆఖరురోజు అని పెట్టారు. 14, 15 సెకండు సాటర్ డే, సన్‌డే. శెలవులు వచ్చినాయి. దీనిని గురించి పేరెంట్స్‌దగ్గరనుంచి రిపర్‌కషన్స్ కూడా వచ్చినాయి. మరొక 10 రోజులు టైం ఎక్‌స్టెండు చేయాలని. నవంబరు నెలాఖరులోగా ఈ అడ్మిషన్స్ ఫైనలైజు చేస్తాము అన్నారు. దీనిపైన హైకోర్టు యిచ్చిన జడ్జిమెంటు పయిన సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసివున్నారు. అది యింకా 10 రోజులు పడుతుందో, 20 రోజులు పడుతుందో, 71 జులైకి వస్తుందో తెలియదు. ఈ నాలుగు రోజులు చాలదు. చాలమంది బాక్‌వర్డు క్లాసు సర్టిఫికెట్స్ పంపించలేకపోయారు. దీనిని గురించి గవర్నమెంటు ఆలోచించాలి. సుప్రీంకోర్టు జడ్జిమెంటు రావడం, మళ్ళీ ఫైనలైజు చేయడం

కనీసం నెలరోజులు పడుతుందనుకుంటాను. అందుచేత పరొాక 15 రోజులు యీ సర్టిఫికెట్స్ సబ్‌మిట్ చేయడానికి టైం యివ్వడానికి ప్రయత్నిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. రాములు (టెక్కలి):— అధ్యక్షా, ప్రభుత్వంవారు బాక్‌వర్డు క్లాసెస్‌కు 25 పర్సెంట్ సీట్సు రిజర్వుచేస్తూ సెప్టెంబరు 23వ తేదీన జి.ఓ. యిస్యూ చేసినది. జి.ఓ. యిస్యూ చేసినతరువాత బాక్‌వర్డు క్లాసు స్టూడెంట్సు మెడికల్ కాలేజీలలో ప్రవేశించేవారు వెంటనే కాస్టు సర్టిఫికెట్స్ దాఖలు చేయాలని కోరడం ప్రభుత్వధర్మం. ఆ విధంగా ప్రభుత్వంవారు సెప్టెంబరులో కోరలేదు. నవంబరు 12వ తేదీన ఒక ప్రకటన చేశారు. 16వ తేదీలోగా గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్‌గారికి అందజేయమన్నారు. 5 రోజుల టైం. సెకండు సాటర్ డే, సన్‌డే రెండురోజులు పోయినాయి. మూడు రోజులలో గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్‌కు యీ సర్టిఫికెట్స్ అందజేయడం అంటే ఎంత కష్టం ఉన్నది నా మిత్రుడు తెలియజేశారు. నవంబరు ఆఖరులోగా మెడికల్ కాలేజి సీట్సు ఫైనలైజు చేయలేదు. ఆ టైం దాటిపోయినా, లిస్టు ఫైనలైజు కాకపోయినా యిప్పటికి కూడ ఆ టైం ఎక్స్‌టెండ్ చేస్తున్నామని ప్రకటన చేయకపోవడంలో యీ జి.ఒ, ను యెటువంటి సదుద్దేశ్యంతో అమలుజరుపుతున్నది అనేది అర్థంకాకుండా ఉన్నది. అందుచేత ప్రభుత్వంవారు యిప్పటికయినా ఆ సర్టిఫికెట్స్ అందజేయడానికి కాలపరిమితిని పెంచుతూ ఉత్తరువులు జారీచేస్తారా అని అడుగుతున్నాను.

Sri A. Vasudeva Rao (on behalf of the Minister for Health) :—

G. O. relating to the facilities to be given to backward classes in matters of educational opportunities was issued vide G. O. Ms. No. 1793 Education dated 23-9-1970. In accordance with the provisions of the G. O. the students who have taken the Entrance Examination were requested to submit certificates indicating the social status vide notification in "Andhra Patrika" and "Deccan Chronicle" on 11th November, 70 and time was given till the 16th November, 70 for the submission of these certificates. Though the notification was sent for publication on the 4th by the Director of Medical and Health Services, actual publication took place only on 11-11-1970. By 16th November, 561 candidates submitted the required certificates. Between 17th and 26th of November, 1970, 57 students submitted the certificates which were accepted by the Medical Directorate. It will, therefore, be seen that even after the expiry of the date fixed for receipt of the certificate, the Medical Directorate continued to accept the Certificates sent by the students and therefore ample opportunity was given for all the concerned students to submit the required certificates.

గౌరవసభ్యులు యింకా కొంత టైం యిస్తే బాగుంటుందని అభిప్రాయం వెలిబుచ్చుతున్నారు కాబట్టి, పదవ డిశంబరుదాకా పొడిగించడం జరుగుతుంది.

శ్రీ జి. లచ్చన్న:— ఇవాళప్పుడే నాలుగో తారీకు. అందువలన సమయం ఎక్కువగా లేదు. ఎలాగూ పొడిగిస్తున్నారు కాబట్టి, పదిహేనవతేదీ వరకు పొడిగించవలసినదిగా

కోరుతున్నాను. పదిహేనవ తేదీవరకూ పొడిగించడం చాలా అవసరం. మీరు నిజంగా పొడిగించదలచుకుంటే.

శ్రీ ఎ. వాసుదేవరావు:— సరే. లాస్టు డేట్ 15 డిశంబరు.

శ్రీ జి. లచ్చన్న:— బాక్‌వర్డు క్లాసెస్ విషయంలో యిప్పుడు ఒక పాయింటు వచ్చింది; ఇంకా చాలా పాయింట్సు వున్నాయి. ఎజెండాలో చేరుస్తామన్నారు డెప్యూటీ స్పీకర్‌గారు. అది యెప్పుడు వస్తుందో తెలియదు. ఈ సబ్జెక్టుపై టు అవర్స్ డిస్కషన్‌కు అవకాశం యిప్పించండి, మంత్రిగారిని కూడా కనుక్కొని. వారిని ఒప్పుకోమనండి.

మిస్టర్ చైర్మన్:— తమరు నోటీసు యిస్తే, స్పీకర్‌గారు బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఆలోచిస్తారు.

re : Unsold paddy stocks with ryots and non-purchasing of the same by the Food Corporation of India.

శ్రీ వై. వెంకట్రావు:— అధ్యక్షా, నిన్న సివిల్ సప్లయ్సు మినిస్టర్‌గారు సమాధాన మిస్తూ, బోర్డు ఆఫ్ రెవిన్యూ ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చినదని, ఎఫ్.సి.ఐ. వారు పర్‌చేజింగ్ సెంటర్స్ వోపన్ చేశారని, ఇవన్నీ భారీయెత్తున కొనుగోలు చేయడానికి సంబంధించి యిన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగిందని, కొనుగోలుసంఘాలు స్థాపిస్తున్నామని మాకు ఒక నోట్ అందజేశారు. అదిగాక పేపర్సులో కూడా పబ్లిసిటీ విరివిగా చేస్తున్నారు. కాని, యీ ఎఫ్.సి.ఐ. నిర్వహిస్తున్న తీరుతెన్ను విషయంలో మాత్రం రైతాంగం చాలా ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. కారణ మేమంటే—యీ ఎఫ్.సి.ఐ. సెంటర్సు పెట్టారన్నారు. ఈ సందర్భంలో ఒక ముఖ్యమైన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తాను. గుంటూరు జిల్లాలో పదిహేడు సెంటర్సు ఓపన్ చేశారు. రైస్ రీత్యా ధాన్యాగారం అని అనబడే తెనాలిలో యెనిమిది సెంటర్సు వోపెన్ చేశారు. అందులో తెనాలిలో మూడు సెంటర్సు వున్నాయి. మీ దృష్టికి ఒక విషయం తీసుకురావాలి. 29వ తేదీన ఎఫ్.సి.ఐ. టాప్ ఆఫీసర్‌గారు పోతే తెనాలిలోని మూడు సెంటర్సులో ఒక్క ఏజెంటుకూడా వారికి దొరకలేదు. ఇంక, బీదరైతాంగానికి వారు ఏవిధంగా దొరుకుతారు? ఏవిధంగా బీదరైతాంగానికి వారు అందుబాటులో వుంటారు? వారు ఏమాత్రం కూడా రైతాంగానికి అందుబాటులో వుండడం లేదు. శాంపుల్స్ తీసికెళ్ళి చూపిస్తే వేర్‌హౌసింగ్‌కు తీసికెళ్ళి మా ఇన్‌స్పెక్టరుగారికి తోలుకెళ్ళమంటున్నారు. అక్కడ క్వాలిటీ ఇన్‌స్పెక్టరుగారు వుంటారు. వారు—యిందులో ఫారిన్ మాటర్ వున్నదని, మాయిశ్చర్ కంటెంట్ వున్నదని, సబ్ స్టాండర్డు ప్యాడీ అని రకారకాలయిన కారణాలు చెబుతూ, టోటల్‌గా రిజెక్టు చేయడం జరుగుతున్నది. కొనము అంటున్నారు, కాబట్టి రైతాంగం చాలా విపరీతంగా ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. ఇంకొకటి—వేమూరు గ్రామంలో మూడు రైస్‌మిల్స్ వున్నాయి. రైతాంగం ఏజంట్స్ కొరకు వెడితే వారు దొరకడంలేదు. నేను మనవిజేసేదేమంటే-ఎఫ్.సి.ఐ. వారి ఏజంట్స్ గ్రామాలకుపోయి రైతాంగంవద్ద ధాన్యం కొనాలిగాని, రయితాంగం వారి యేజెంట్సుకొరకు వెతుక్కుంటూ వెళ్ళవలసిన దౌర్భాగ్య పరిస్థితిలో వుండడం చాలా ఘోరమైన విషయం.

ఇంక వీరు రిజెక్టుచేసిన ధాన్యాన్ని మిల్లర్సు యెక్కువ ధరకు కొంటున్నారు. వారు 16వ తారీఖున ఎఫ్.సి.ఐ. వారు సెంటర్స్ ఓపన్ చేస్తే, గుంటూరు జిల్లాలో 17 సెంటర్సుకు, యీ పన్నెండు రోజులలో 1200 క్వింటాల్స్ కొంటే, మిల్లర్సు 48 వేల క్వింటాల్స్ కొన్నారు. ఇదీ పరిస్థితి. అలాగే వెస్టుగోదావరినుండి కూడా రిప్రజెంటేషన్స్ వచ్చాయి. కొవ్వూరు తాలూకానుండి రైతులు వుత్తరం వ్రాశారు. వారివద్ద ధాన్యం వున్నదని తెలియజేస్తున్నాను. కాని అయిదారుసార్లు పోయినా వారి ఏజంట్లు మాత్రం దొరకరు. ఒకసారివెడితే శాంపుల్స్ పనికివస్తాయి అంటారు. అదేవడ్లు తిరిగి తీసికెడితే రిజెక్టు చేస్తున్నారు. ఎఫ్.సి.ఐ. నిర్వహణ గూర్చి నేను ప్రత్యేకంగా చెప్పడమేకాదు. మొన్న ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు—ఇదొక వైట్ ఎలిఫెంటుగా వున్నదని నిర్వహణలో చాలా లోపాలున్నాయని, ఓవర్ హెడ్ చార్జెస్ చాలా యెక్కువగా వున్నాయని వారే చెప్పారు.

(Dr. T. S. Murty in the Chair)

1969 మేలో సైక్లోన్‌వచ్చి రైతాంగం దెబ్బతిన్నప్పుడు, ఆ పాడీని కొనడానికి వారు నిరాకరించారు. ఈ రోజువరకూ 69 నిలవలు వుండిపోయినాయి. రైతాంగం యెన్నో బాధలుపడి, బ్యాంక్సులో లోన్ తీసుకొచ్చి, యెన్నో యాతనలుపడి వేశారు. పంటలు యీవిధంగా అయిపోయినాయి. నిలబడడానికి యేవిధమయిన ఆస్కారములేక రయితాంగం యిబ్బందులు పడినది. మళ్ళీ లోన్ యివ్వమంటే—రికవరీ పర్‌ఫార్మెన్స్ పూర్‌గా వున్నదని యివ్వడానికి వీలులేదంటున్నారు. ఈ సంవత్సరం రయితాంగం పెళ్ళాం మెడలో పుస్తెలు తాకట్టుపెట్టుకొనే దౌర్భాగ్యస్థితిలో వున్నారు. కాస్తో కూస్తో పండిన ధాన్యాన్ని అమ్ముకోవాలంటే వీరు కొనడంలేదు. మసోరి వెరయిటీ, మా తాలూకాలో 64 వేల యెకరాలలో ధాన్యం వేశారు, ఆ పంగడం చాలా ఫయిన్ వెరయిటీ. నూర్చుకున్న తరువాత యింతవరకూ దానికి సంబంధించి క్లాసిఫికేషన్ చేయలేదు. మేము అనేక రిప్రెజెంటేషన్స్ యిచ్చాము. మంత్రిగారు కూడా సెంట్రల్ గవర్నమెంటుకు పంపించి ఫోన్‌చేసి అర్జంటుగా తెప్పిస్తాం అన్నారు. ఇంతవరకూ లేదు. దానిని ఫస్టు క్లాసు క్రింద క్లాసిఫై చేయవలసినదానిని మార్కెట్టులో 41, 42 రూపాయిలకు కూడా కొనడంలేదు. కనీసం 45 రూపాయిలయినా లేదు. ఇటువంటి పరిస్థితులలో రయితాంగం వున్నారు. దానికంటే తక్కువ వెరయిటీ అయిన, కోర్సు వెరయిటీ - దొంగ సన్నాలు అంటారు. అది మొదటిరకంగా క్లాసిఫై అయివున్నది. మసోరి ధాన్యం యింతవరకు క్లాసిఫై కాలేదు. కారణం తెలియదు. ఇది యెట్లా వున్నదంటే—దొంగలుపడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా వున్నది, వీరు క్లాసిఫై చేసేపద్ధతి. రయితాంగం విపరీతంగా బాధపడుతున్నారు దీనివలన. ఏ జిల్లాలో చూసినా—కృష్ణాజిల్లా, గుంటూరు జిల్లా, పశ్చిమగోదావరి జిల్లాలో కూడా యిదే పరిస్థితి వున్నది. ఈ జిల్లాలలో మాత్రం పర్‌చేజింగు సెంటర్సు ఓపన్ చేసినట్లుగా తెలుస్తున్నది. విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల సంగతి యేమిటి? అక్కడ యింతవరకూ ఓపన్ చేసినట్లుగా లేదు. అంతేగాకుండా, యీ పర్‌చేజింగు సెంటర్సువారు ఎఫ్.సి.ఐ. యీ ధాన్యాన్ని వేరేహౌసింగ్

కార్పొరేషన్‌కు తోలాలి. ఆ ట్రాన్స్‌పోర్టు చార్జెస్ రైతే భరించాలి అంటున్నారు. ఇది చాలా కష్టం కాబట్టి ఏజంట్సు రైతువద్దకుపోయి కొనేపరిస్థితి వుండాలి. లేకపోతే రైతులు చాలా క్లిష్ట పరిస్థితులలో పడతారు. ఎన్నోసార్లు యీ విషయాలను చెప్పాము. కొనుగోలు కేంద్రాలు పెడుతున్నామని, రైతులకు సౌకర్యంగా యేమేమిటో చేసేస్తున్నామని పేపర్ పబ్లిసిటీ మాత్రం విపరీతంగా యిస్తున్నారు. నేను ఒక్క మాటమాత్రం యీ సందర్భంలో చెప్పదలచుకున్నాను. Unless the whole peasantry is protected, the country's fate when once destroyed can never be bettered. ఈ దేశానికి గౌరవకారణమైన రైతాంగం ఒకసారి నశించిపోతే, మళ్ళీ సృష్టించుకోలేమని నేను మనవిజేస్తున్నాను. ఇంక, దేశపు మనుగడే లేదనికూడా మనవిజేస్తున్నాను. ప్రభుత్వం గనుక యీ పరిస్థితిని సరిజేసి, రైతాంగాన్ని ఆదుకొనకపోతే వారియెడల తీసుకొనవలసిన శ్రద్ధ తీసుకొనకపోతే మాత్రం చాలా ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీయడం జరుగుతుందని మనవిజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం):— అధ్యక్షా, మన రాష్ట్రంలోని రైతాంగానికి మూడు ఆపదలు వచ్చాయి. ఒకటి తుఫాను, రెండు, ఫుడ్ కార్పొరేషను—యిది ఒక వయిట్ ఎలిఫెంటు, మూడు, గవర్నమెంటు సివిలు సప్లయిస్ డిపార్టుమెంటు—యిది యెలుగుబంటి వంటిది. తుఫానువచ్చి పోయింది కానీ యీ రెండు ఆపదలూ ఇంకా అట్లాగే వున్నాయి. 1969లో తుఫాను వచ్చినప్పుడు అప్పుడు రెవిన్యూమంత్రిగా వున్న వి. బి. రాజుగారు, యితర మంత్రులు విజయవాడకు దండయాత్ర చేశారు. అక్కడకు వచ్చి పెద్దపెద్ద ఉపన్యాసాలు చేశారు. ఫుడ్ కార్పొరేషనుతో ఆ ధాన్యమంతా కొనిపిస్తామని. అవి పత్రికలలో పెద్ద హెడింగ్సుతో పడ్డాయి. పెట్టుబడి పెట్టలేక పోయినపంట పోతేపోయిందని ఊరుకున్న రైతులు మంత్రుల యీ వాగ్దానాలుచూచి ఫుడ్ కార్పొరేషన్ నిజంగా వారి ధాన్యం కొంటుందని యెంతో ఖర్చుచేసి ఆ ధాన్యాన్ని నిలవచేసుకుంటే ఫుడ్ కార్పొరేషను అంతగా కొనలేదు. 1969 మే నుంచి 1970 మే వరకు ఫుడ్ కార్పొరేషను కొన్న ధాన్యమెంతో, దాని సిబ్బందిమీద యెంత ఖర్చుపెట్టింతో చూస్తే ధాన్యం కొనడానికి చాలా తక్కువ పర్సంటేజి కొన్నారని తెలుస్తుంది. ఫుడ్ కార్పొరేషను అంటే మొత్తం దేశాని కంతటికి సంబంధించింది. అసలు యీ రాష్ట్రప్రభుత్వానికి కొంచెమయిన జ్ఞానం ఉన్నదా? రైతుల శ్రేయస్సుకోసమే మేము యిక్కడ వున్నామని చెబుతారు. కృష్ణా, గోదావరి జిల్లాలను ఒక సబ్‌జోనుగా చేసి తతిమ్మా రాష్ట్రమునంతనూ ఒక జోన్ చేశారు. గోదావరి జిల్లాలలో యెకరానికి 20 రూపాయల డ్రెయినేజి సెస్సు యిస్తున్నాము. గుంటూరు జిల్లాలో—ముఖ్యమంత్రిగారి జిల్లాలో యెకరానికి 15 రూపాయలు, చీఫ్ సెక్రటరీగారి జిల్లా, తూర్పుగోదావరి జిల్లాలో యెకరానికి 10 రూపాయలు అని నిర్ణయించారు. రైతులు పండించుకున్న ధాన్యాన్ని సరియయిన ధరకు అమ్మకుండా మంటే కృష్ణా గోదావరి జిల్లాలను ఒక సబ్‌జోన్ చేసి ధాన్యం లెవీకావాలంటారు. ముఖ్యమంత్రిగారూ, మిగత మంత్రులూ ఢిల్లీ వెళ్ళి, దేశమంతటికీ ఒకే ఆహారమండలం వుండాలని వాదనలు చేస్తున్నారు. మన రాష్ట్రానికి వచ్చేటప్పటికి మాత్రం యీ రెండు జిల్లాలను

సబ్ జోన్‌చేసి కృష్ణా, గోదావరి జిల్లాలలోని ధాన్యం బయటకు పోకుండా—పర్మిట్స్ దగ్గర మిల్లర్స్ దగ్గరనుంచి డబ్బు వసూలు చేస్తున్నారు. గుంటూరు జిల్లాలో బస్తాకు 5 రూపాయల ధర యెక్కువ వున్నది. కృష్ణా గోదావరి జిల్లాలలో 5 రూపాయలు తక్కువ వున్నది. రాష్ట్రమంతా ఒకే జోనుచేస్తే తప్పకుండా మిల్లర్స్ కొనడానికి వీలుంటుంది. ధాన్యాలకు ధరలు నిర్ణయించడంలో సెంట్రలు గవర్నమెంటువారు కొన్ని స్పెసిఫికేషన్స్ పెట్టారు. వాటికి మదరాసు గవర్నమెంటువారు ఒప్పుకోలేదు, ఒరిస్సావారు ఒప్పుకో లేదు, మన రాష్ట్రప్రభుత్వం మాత్రం ఒప్పుకుంది. ఎందుచేత, వారికివున్న స్వేచ్ఛ వీరికి లేదా? వీరుకూడా కాదంటే అడిగేదెవరు? కోర్సు వెరైటీ ధాన్యానికి 51 రూపాయల ధర యిస్తున్నామని చెప్పారు. కానీ ఈనాడు 49 రూపాయలకే కొంటున్నారు. ఇది ఒక పెద్ద ఎనామలి. ఎంత ధాన్యమైతే యెంత బియ్యం దిగుబడి అవుతుందనేది కూడా—యీ ప్రభుత్వానికి అభిప్రాయం లేదు. ఈ అవకతవకలవలన ధాన్యం అమ్ముడుపోకుండా యెన్నో బస్తాలవరకూ—పాతధాన్యం కూడా కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాలలో నిలవ వున్నది. ప్రభుత్వంవారు యీ సబ్ జోనును యెత్తేస్తారా లేదా? సబ్ జోను తీసేసి రాష్ట్రమంతా ఒకే జోనుచేసి యీ దిగుబడి విషయంలోనూ, కోర్సు వెరైటీలలోనూ వున్న తేడాలను సరిచేస్తే యీ ధాన్యం వెంటనే అమ్ముడవుతుంది. దీనిమీద ప్రభుత్వ విధానం ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల):— అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలన్నీ నేను రిపీట్ చేయకుండా వెంకటరావుగారు ఏజెంట్సుగా ఫిక్స్ చేసినవారిపైన కొన్ని నేపాలు చెప్పారు—నేను ఆఫీసర్సుమీద వున్న కొన్ని ఎలిగేషన్స్ గురించి చెబుతాను. చిలుకూరి కామేశ్వరశాస్త్రిగారనే రైతు ధాన్యం అమ్మడాన్ని గురించి పడిన యిక్కట్లు మీకు చదివి వినిపిస్తే తెలుస్తుందనుకుంటున్నాను. వారు 125 క్వింటాల్సు ధాన్యాన్ని అమ్మడానికి 13-11-70 వ తేదీనుంచి ప్రయత్నం చేస్తున్నారు. 13వ తేదీన వారు డిపోకు వెడితే యిప్పుడు క్వాలిటీ ఇన్స్పెక్టరు లేరు, సాయంత్రం వరకూ కూర్చోమంటే కూర్చున్నారు. అయినా వారు ఆవేళ రాలేదు. మరునాడు రమ్మంటే వెళ్ళారు. అప్పుడు ఆ ఆఫీసరు దొరికారు. The Inspector informed him that they would not purchase his IR 8 paddy and he had to consult some officials at Tadepalligudem. నేను తాడేపల్లిగూడెం వెళ్ళి వారితో మాట్లాడి, వారిని తీసుకువచ్చి రేపో యెల్లుండో తీసుకుంటామన్నారు. కాని వారు రాలేదు. మళ్ళా 19వ తేదీన వెడితే ఆ ధాన్యం కొనడానికి వీలులేదని చెప్పారు. "I went to one depot personally on 20-11-70. But the concerned officers......in two different samples from the stock of paddy. The Inspector advised my clerk that the one paddy stock of samples can be purchased at the rate of of Rs. 51.50 per quintal while the rates fixed by the Government was Rs. 60 per quintal, and the other sample will not be purchased at all. When my clerk demanded the Inspector to give it in writing, he refused to do so. The government agent informs me that as per the instructions issued by the Government my paddy or its kind cannot be purchased by them."

This is the kind of assistance they are getting. From 13-11-1970 he has been trying to sell 165 quintals of paddy and he has been going round the Government depots—FCI depots. That is the kind of assistance he is getting.

Secondly, as my friend has raised, the masuri type of crop that is being raised in our district extensively has given a bumper crop. Unfortunately the classification is not yet fixed by the Government whether it is fine variety or coarse variety. That has got to be fixed immediately. It is a fine variety, but the classification is not yet fixed. What is happening is unless it is fixed, even the millers are not prepared to say we will purchase it at the rate it deserves. So, that must be fixed up immediately. Last year or sometime back a variety which was in some places known as 'mooga sannam' was there. This is also known as 'donga sannam'. Mooga sannam is classified and donga sannam is not classified. It is called by two names in different parts. Because of the wrong classification, lot of trouble was met by the ryots. In this case also lot of masuri variety is available which has got to be sold but not classified. That must be rectified immediately.

Thirdly, the collection for the party funds. The Chief Minister has denied it. Of course, we cannot expect him to admit the same on the floor of the House. But it is a fact that they are collecting not only for party funds but something towards Government also. Government thing, it is all-right. We cannot deny it. We cannot say, it cannot be done because FCI purchases and sends to other states and for that they give certain amount of money for each quintal to the Government. That amount they are collecting from the millers. But, they are not justified in collecting for their party funds.

These three charges may be looked into and proper answer be given.

శ్రీ ఎం. వెంకటనారాయణ (ఏలూరు):— అధ్యక్షా, వరిపంటకు సంబంధించి నంతవరకూ యీ సంవత్సరం మొత్తంమీద బాగానే పండినప్పటికినీ గత సంవత్సరంలో వచ్చిన అతివృష్టి, అనావృష్టివలన రైతులు చాలా దెబ్బతినిపోవడం జరిగింది. తుఫాను రావడంవలన ధాన్యం తడిసిపోయి రైతులకు చాలా నష్టం కలిగింది. క్రిందటి సంవత్సరం ధాన్యం యీనాటివరకూ అమ్ముడుకాకుండా వుండడంవలన—ముక్కిపోయిన ధాన్యం యీనాడు ఆంధ్రప్రదేశ్‌లో రైతులదగ్గర టన్నులకొలదీ వున్నది. ఈ సంవత్సరం దానితోపాటు క్రొత్తపంట కూడా వచ్చింది. నేను గతనెల 25వ తేదీన యిక్కడకు బయలుదేరేవరకూ అక్కడవున్న పరిస్థితి దర్యాప్తు చేశాను. అక్కడ జిల్లా మొత్తం మీద పది డిపోలు మాత్రమే యీ ధాన్యం కొనడానికి తెరిచారనీ, తరువాత జిల్లాలో ప్రతి పంచాయతీ సమితికి కూడా ధాన్యం కొనడానికి ఒక ఆఫీసు పెట్టాలని వున్నట్లుగా కలెక్టరు గారు చెప్పడం జరిగింది. డిపోలు తెరచి ధాన్యం కొంటామన్నప్పటికీ కూడా, దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వడన్నట్లుగా, అక్కడున్న ఉద్యోగస్తులు యీ ధాన్యం తడిసి

పోయిందనీ, ముక్కిపోయిందనీ, బాగోలేదనీ, రాళ్లూ, పప్పు వుందనీ పకరకాల కోతలు కోస్తూ ధరలు తగ్గించుకొంటున్నట్లుగా వస్తున్నాయి.

ఇదే నిజమైతే అసలే అంతంతమాత్రంగా ఉన్న రైతాంగం పరిస్థితి మరింత దైన్యమయిన పరిస్థితి అవుతుందని మనవిచేస్తున్నాను. క్రిందటి సంవత్సరం తిన్న దెబ్బ వలన యీ సంవత్సరం రైతాంగం వందల యెకరాలలో సాగుచేయలేదు. సాగుచేస్తే గిట్టుబాటు అవుతుందో లేదో, ధరలు ఉంటాయో లేదో, కాలమానపరిస్థితులు యేవిధంగా ఉంటాయో అనే భయంలో కొన్నివందల యెకరాలు సాగుచేయకుండా వదలిపెట్టారు. భగవంతుని దయవలన కాలం బాగా ఉండడంవలన, యీ సంవత్సరం అక్కడక్కడ పోయినప్పటికి పంటలు బాగానే ఉన్నాయని సంతృప్తి చెందుతుంటే పంటను కొనే నాధుడు లేకుండా ఉన్నాడు. ఎఫ్.సి.ఐ. మన రాష్ట్రానికి ఒక వయిట్ ఎలిఫెంట్ అని చెప్పడానికి యేమాత్రం సందేహం లేదు. వారు బస్తాకు ఎక్కువ లాభాలు వేసుకుంటున్నారని రైతునుంచి సరిగా కొనడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. ఆంధ్రరాష్ట్రం అధికంగా పంట పండించేటప్పుడు రెండు జిల్లాలను కలిపి జోన్‌గా యేర్పాటుచేయడం అవాంఛనీయం. ఇది రైతుల శ్రేయస్సుకు విరుద్ధమైన చర్య. రాష్ట్రం అంతటిని ఒకేమండలం చేయాలని నా ఉద్దేశం. ప్రభుత్వానికి లోగడనే విజ్ఞప్తి చేసాను. ఇప్పుడు మరల చేస్తున్నాను. కన్నీటి తుడుపుగా కాకుండా సంపూర్ణమయిన బాధ్యత తీసుకొని రైతుల పట్ల సానుభూతి చూపించి ప్రభుత్వం చర్య తీసుకోవాలి. ఎఫ్.సి.ఐ. పెట్టిన డిపోలలో తరాజులేదని యేదీ సరిగా లేదని వార్తలు వస్తున్నాయి. అన్ని డిపోలను క్రమబద్ధమైన పద్ధతిలో వుంచితేనేతప్ప లేకపోతే రైతాంగానికి న్యాయం చేకూరదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పాత ధాన్యం, క్రొత్త ధాన్యం వేలాదిటన్నులు రయితాంగం వద్ద ఉంది. ముతక ధాన్యాలను యితర రాష్ట్రాలకు యెగుమతి చేసుకోడానికి అనుమతించినట్లు నిన్ననే పత్రికలలో వచ్చింది. సంతోషం. పండించిన ధాన్యాన్ని డిఫిసిట్ రాష్ట్రాలకు సప్లయిచేస్తే మా రాష్ట్ర రయితాంగానికి గిట్టుబాటు ధర దొరకడానికి అవకాశం ఉంటుంది. ఏవిధమయిన చర్యలు రయితాంగానికి లాభదాయకమనేది దృష్టిలో పెట్టుకొని చేయాలి. ఎఫ్.సి.ఒ. మీదనే ఆధారపడిఉంటే అసంతృప్తికి లోనుఅవుతామని మనవిచేస్తూ దీనిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న:- అధ్యక్షా, ఇది చాల పెద్ద సబ్జక్టు. దీనిపై ఒక కాల్ ఎటెన్షన్ మోషనుకాక మేము చెప్పవలసిన విషయాలన్నీ చెప్పాలన్నా, మంత్రిగారు సంతృప్తికరమయిన సమాధానం ఇవ్వాలన్నా, ప్రత్యేకమయిన చర్చకు అవకాశం కల్పించవలసి ఉంటుంది. మొన్న ఎడ్వైజరీ కమిటీలో డిప్యూటీ స్పీకరుగారికి డిబేట్ కావలసిన సబ్జక్టును కొన్ని ఇచ్చాను. ముఖ్యమంత్రిగారితో కన్‌సల్టుచేసి వాటిని ఎజెండాలో చేర్చడానికి వీలుంటుందేమో ప్రయత్నం చేస్తామని అన్నారు.

శ్రీ ఏ. సంజీవరెడ్డి:— ముఖ్యమంత్రిగారు పార్టీ లీడర్సు అందరిని సమావేశపరచి డిస్కస్ చేయాలనే అభిప్రాయం ఉంది. ఆ విషయం త్వరలోనే చేస్తారు.

శ్రీ జి. లచ్చన్న:— పిలిస్తే చెబుతాము.

మిస్టర్ ఛేర్మెన్: — పార్టీ లీడర్సు సమావేశం కాదు, సభలోనే చర్చించాలని వారి అభిప్రాయం.

శ్రీ ఎ. సంజీవరెడ్డి:— తరువాత అది కూడా అవసరమయితే చేస్తారు.

శ్రీ జి. లచ్చన్న:— ఇద్దరు ముగ్గురిని పిలిచినా పార్టీలీడర్సు సమావేశం అవుతుంది. అది స్పీకర్ ఎలక్షన్ సాంప్రదాయం. ఎఫ్.సి.ఐ. కొనడానికి సిద్ధంగా ఉందని ప్రభుత్వం చెబుతోంది. కాని ఎఫ్.సి.ఐ. పెట్టే కండీషన్సు చూస్తే ఏ రైతుకూడా ఆ కండీషన్సు తట్టుకోలేని పరిస్థితులు వస్తున్నాయి. తడిగా ఉన్న ధాన్యం కొనము అని ఒక కండిషన్ పెట్టినారని తెలుస్తున్నది. అంటే ఎండబెట్టి తడిఆర్పించే పద్ధతి అంటే అది ఏ మెజెర్మెంటు అవుతుందో తెలియదు. అక్కడ ఉండే లోకల్ ఆఫీసరుయొక్క విమ్సు అండ్ ఫాన్సీస్‌బట్టి తడి ఉండా లేదా అనేది ఆధారపడి ఉంటుంది, వేరే కొలబద్ద ఏమీ లేదు. రైతులు కావాలని తడిచేసి బరువు యెక్కువ చేస్తారనే అనుమానం ఉంటే ఉండవచ్చు. ప్రభుత్వం సాంప్రదాయంబట్టి వ్యాపారరంగంలో యెవరయినా చేస్తే చేయవచ్చును కాని సాధారణ రైతుల విషయంలో అట్లా జరుగదు. నాకు తెలిసినంతవరకు పాతధాన్యం నిలువలు అలాగే ఉన్నాయి. ఈ యేడాదిపంటకు వచ్చిన ధాన్యమేకాక గతసంవత్సరం, అంతకుముందు సంవత్సరం ఁండిన ధాన్యాలు నిలువ ఉన్నాయి. వాటిని గురించి ఎఫ్.సి.ఐ. కొంటామనికాని కొనము అనికాని చెప్పడంలేదు. పాతధాన్యం సంగతి తెలియదు. ఈ యేడాది ధాన్యం కొంటామంటున్నారట. ఫుడ్ జోన్స్ అనేవాటిని తొలగించి వేస్తే నిలవలు చాలావరకు డిస్ట్రిబ్యూటై తగ్గడానికి అవకాశం వుంటుంది. దేశం మొత్తం మీద ఫుడ్‌జోన్స్ తొలగించాలంటే ఇండియా గవర్నమెంటు కంసెంట్ కావాలని అనుకోవచ్చు. రాష్ట్రంలోనే వున్న జోన్స్‌ను తొలగించడానికి ఈ ప్రభుత్వానికే ఫ్రీడం ఉంది.

శ్రీ ఎ. సంజీవరెడ్డి:— రాష్ట్రంలోపలనే అయినప్పటికి సెంటర్ కంకరెన్సు కావాలి.

శ్రీ జి. లచ్చన్న:— అది ఫార్మల్ అప్రువల్. మనరాష్ట్రంలో మనం చేసుకుంటామంటే వారి అభ్యంతరం యేమిటి? ఒకవేళ వారుకాదన్నా మేము వెళ్ళి మొరపెట్టుకుంటాము. అమ్మపెడతానని అంటే నాన్న పర్మిషన్‌కోసం అడుగవచ్చును. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోపల జిల్లాలమధ్య రిస్ట్రిక్షన్సు రిమూవ్ చేయడానికి నిర్ణయం తీసుకోవలసి వుంది. తమకు జ్ఞాపకం ఉండవచ్చును. స్వర్గీయ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు సివిల్ సప్లయిస్ మంత్రిగా ఉంటూ ఒక లెక్క యిచ్చారు. ఎఫ్.సి.ఐ. వారు ఏఏ ఐటమ్సు క్రింద ఓవర్‌హెడ్ ఛార్జిలు కలుపుతారో చెప్పి క్వింటాలుకు రు. 18.78 లు కలుపుతారని చెప్పారు. ఎఫ్.సి.ఐ. ఈ రకంగా చేస్తున్నప్పుడు యీ ప్రయోజనం రైతుకు కలగడం లేదు. కన్‌స్యూమరుకు కలగడం లేదు. ఇప్పటి పరిస్థితి యేమిటి? పండిన ధాన్యానికి ధర లేదు. కాని మార్కెటులో బియ్యంధర మాత్రం తగ్గలేదు. కొనేవాడు యెక్కువ

ధరయిచ్చే కొనవలసివస్తున్నది. ఈ మాయ, మర్మం యెక్కడవుందో ప్రభుత్వం చెప్పాలి. పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలలో పొలిటికల్ ఫండ్ కలెక్టుచేస్తున్నారని విచ్చలవిడిగా చెప్పుకుంటున్నారు. కృష్ణా జిల్లా రైస్ మిల్లర్ల ఎసోసియేషను సెక్రటరీ, పుచ్చకాయలదొంగ మాదిరిగా, మేము ఇవ్వలేదని స్టేటుమెంటు ఇచ్చాడు. దేశంలో మాత్రం గోలగా వుంది. వేగను బియ్యం కేరళకు పంపాలంటే రు. 800 లు పొలిటికల్ ఫండ్ క్రింద ఇవ్వాలట. ప్రభుత్వానికి రావలసిన సర్‌చార్జి తగ్గించారట. పార్టీకి రావలసిన సూపర్‌చార్జి పెంచారన్నమాట. ఈ విధంగా చేస్తే ఫుడ్ యెక్కడ, న్యాయం యెక్కడ, సివిల్ యెక్కడ, సప్లయి యెక్కడ? అంతా క్రిమినల్ సప్లయితప్ప సివిల్ సప్లయి కన పడదు. అధికారంలో వున్నవారు పొలిటికల్‌ఫండ్ వసూలుచేయగలరు. ఇచ్చానని యే వర్తకుడయినా సాక్ష్యం చెబితే అతని బ్రతుకు ఉంటుందా? కాకిచేత కబురుపంపితే చాలు, వర్తకులందరిచేత స్టేటుమెంటు ఇప్పించగలరు ఇవ్వలేదని. ఒక్కొక్కరు రెండు స్టేటు మెంట్సు యిస్తారు. మేము యివ్వలేదు, మేము మంత్రిగారికి యివ్వలేదు అని సత్య హరిశ్చంద్రుని కొడుకులమని చెబుతారు. ఇటువంటి అరాచకం సివిల్ సప్లయిస్‌లో జరుగు తున్నది. ఫుడ్ కార్పొరేషన్ అనవసరం. ఇది అత్తగారి పెత్తనంకూడా కాదు. మేనత్త పెత్తనం. సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు దేశానికి దండుగ. నిరంజనరావు దీనిని వయిట్ ఎలిఫెంట్ అన్నారు. అది వయిటు యాంట్. చెడపురుగు బియ్యం, ధాన్యం తినడం తప్ప సప్లయిచేయడం దానివలన జరగదు. సివిల్ సప్లయి డిపార్టుమెంటును రద్దు చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

Sri G. Sivayya :— There seems to be an understanding between the Leaders and the Ministers to settle the matter about these things. I would like to have discussion on the floor of the House.

Mr. Chairman :— The latest development of which we are not aware—whether it will be taken into consideration.

Sri G. Sivaiah :— A matter of such importance should be discussed on the floor of the House.

శ్రీ జి. లచ్చన్న:— ఒక పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్. అండర్ స్టాండింగ్ ఎక్కడా లేదు. అప్పర్ స్టాండింగే. నతింగ్ యిన్ అండర్‌స్టాండింగ్.

శ్రీ నిచ్చెర్ల రాములు (టెక్కలి):- అధ్యక్షా, ఈ ప్యాడీ పర్చేజ్ గురించి చెప్పా లంటే నిజంగా అన్ని జిల్లాలలో కూడా ప్యాడీని పర్చేజ్ చేయడానికి ఎఫ్.సి.ఐ. వారు ముందుకు వస్తున్నారుగాని శ్రీకాకుళం జిల్లాలో మాత్రం యింతవరకు యెవరూ రావడం లేదు. గత రెండుమూడు పంటలలో కూడా అనావృష్టితోను, అతివృష్టితోను బాధపడి యేదో కాస్త పంట పండిందంటే దానిని అమ్ముకొనడానికి రైతుకు యెటువంటి అవకాశం లేకుండా వుంది. ఇటువంటి పరిస్థితులలో గోరుచుట్టుపయిన రోకలిపోటు అన్నట్లు రివిన్యూ డిపార్టుమెంటువారు ల్యాండ్ రివిన్యూ కావాలని యిబ్బంది పెడుతున్నారు. ఏదో కాస్తపండింది కాస్త పైసలు సంపాదించి గృహకృత్యాలు తీర్చుకోడానికి ధాన్యం అమ్ముకోలేని స్థితిలో వుండగా ఫుడ్‌కార్పొరేషన్‌వారు అక్కడక్కడ వేరే ప్రాంతాలలో

కొనడం జరుగుతున్నది కాని శ్రీకాకుళం జిల్లాలో ఫుడ్‌కార్పొరేషన్ అనే పేరుకూడా వినబడడం లేదు. అందుచేత కనీసం గవర్నమెంటు లాండ్ రివిన్యూ వసూలు చేసు కొనడానికయినా ఫుడ్‌కార్పొరేషను ఏజంట్సును గ్రామగ్రామాలకు పంపించి ధాన్యాన్ని కొనుగోలుచేసే యేర్పాటు చేయాలి. ఆ విధముగా చేయడంవలన లాండ్ రివిన్యూ కలెక్షన్ అవుతుంది. అనవసరంగా లాండ్ రివిన్యూ కలెక్షన్స్ సందర్భంలో రైతులను యిబ్బందులను పెట్టకుండా ఫుడ్‌కార్పొరేషన్ ద్వారా శ్రీకాకుళం జిల్లాలో ధాన్యకొనుగోలు చేయడానికి యేర్పాటు చేయాలి. అందుకు తగినచర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి (ఖమ్మం):— ధాన్యం కొనుగోలు విషయంలో అక్కడనుంచి మిత్రులు ఆపతల ప్రాంతాల గురించి చెప్పారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో కొద్దోగొప్పో మిగులు ధాన్యంవున్న పరిస్థితిలో దానిని అమ్ముకోవాలంటే అనేక మయిన బాధలు కలుగుతున్నాయి. ముఖ్యంగా నిలవవున్న ఆసాములందరూ కూడా చౌకధరలకు అమ్మదామంటే సాహుకారులు కొనుక్కొనే స్థితిలేదు. కనీసం కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీవారుగాని ఫుడ్‌కార్పొరేషన్ వారుగాని కొనడానికి ముందుకు వచ్చారా అంటే ముందుకు రావడంలేదు అని నిస్సందేహంగా చెప్పగలను. డిస్ట్రిక్టు కలెక్టరు నామకః యేదో కరపత్రాలువేసి హంగామా చేయడంతప్ప గ్రామీణ ప్రాంతాలలో ధాన్యం నిలవవున్నవారు తమ అవసరాలకోసం మార్కెట్టులోకి తీసుకువస్తే సాహుకారులు చెప్పేమాటలు చూస్తే ఉత్పత్తిదారులను నిరుత్సాహపరిచే విధముగా వుంది. ధాన్యం తీసు కొనివెళ్ళి అమ్మడానికి చూపిస్తే మునేట్లో పారేసుకోండి అంటారు. అమ్మిన పదిరోజుల కయినా డబ్బువచ్చే స్థితి కనిపించదు. ఫుడ్ కార్పొరేషన్‌వారికి డిస్ట్రిక్టు కలెక్టరుకు కొన్ని సూచనలు యిచ్చారు. ఖమ్మం జిల్లాలో నాలుగయిదు ప్రాజెక్టు లున్నాయి. ఈ ప్రాజెక్టుల క్రింద పండించినవారు అవసరాలకోసం ధరలకోసం చూశారు. నిజంగా ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు పడుతున్న యిక్కట్లను పరిష్కారం చేయడానికి ప్రభుత్వం యెందుకు వెనుకాడుతున్నదో అర్థం కావడంలేదు. ఒకమాటలో చెప్పాలంటే వ్యాపారస్థులను బాగుచేసి వ్యాపారస్థులను యింకా ధనవంతులనుజేసి ఉత్పత్తిదారులను రైతాంగాన్ని కొల్లగొట్టడానికి కాకులను కొట్టి గద్దలకువేసే వైఖరిని యీ ప్రభుత్వం తీసుకుంటున్నది తప్ప యిందులో యేమాత్రమూ పసలేదు. క్రిందటి సంవత్సరం రెండు మాట్లు మాదగ్గర రెండు తుఫానులకు మా ప్రాంతం గురిఅయినది. సర్కారు జిల్లాలు ఏరకంగా గురిఅయినవో ఖమ్మం జిల్లాలో కూడా తుఫాను వచ్చినది. పైరులు పూర్తిగా నాశనం అయినవి. పశువులు మేయడానికి వీలులేని పరిస్థితి నాకు తెలుసును. ఈ సంవ త్సరం ఏదో కాస్త పండితే దానిని అవసరములకోసం అమ్ముకోడానికి సిద్ధపడితే ఒక బస్తా వడ్లు తీసుకుని మార్కెట్టుకిపోతే మందుకూడా రావడంలేదు. ఈ రకంగా ధరలు ఉంటే ఉత్పత్తి పెరగాలంటే ఎట్లా పెరుగుతుంది? ఈ రకంగా రైతాంగాన్ని నిరుత్సాహపరచి వ్యాపారస్తుల గుత్తాధిపత్యాన్ని చెలాయించనిస్తున్నది ప్రభుత్వం. ఖమ్మం జిల్లాలో నాలుగయిదు ప్రాజెక్టులు మేజరుటాంకులు క్రింద హిస్టారికల్‌గా పంటలు పండించే రయితులు ధరలకోసం సతమతం అవుతున్నారు. గ్రౌండ్‌నట్‌కు ధర పడిపోయింది.

వాణిజ్య పంటలకు ధరపడిపోయింది. అందుచేత రయితులు ఆందోళన చెందుతున్నారు. అందుకని మాదగ్గర కనీసం ఖమ్మంజిల్లాలో నయినా కొన్ని సెంటర్స్ పెట్టి ప్రతి సెంటరు లోనూ అధికారులను పెట్టి ఫుడ్‌కార్పొరేషన్ ధరలు పడపోయేరోజున గుత్తాధిపతులతో వ్యాపారస్థులతో పోటీపడవలసిన అవసరం ఉంది. సబ్సిడీ చేసిఅయినా ధరను నిలబెట్టి రైతాంగాన్ని ఆదుకుని ఆ ధర అందేటట్లు చేయాలి. మా జిల్లాకు సంబంధించినంతవరకు నాది ఒకసూచన ఉంది. రైతులనుండి ఫుడ్‌కార్పొరేషను కొనుగోలు చేసేదానికోసం 1, పాలేరు, 2. నేలకొండపల్లి, 3. ఖమ్మం, 4 వైరా, 5. ఎల్లందు, 6. కొత్తగూడెం, 7. సత్తుపల్లి, 8 భద్రాచలంలలో యిమిడియేట్‌గా సెంటర్లను యేర్పాటు చేయాలి. ఆ విధముగా ఏర్పాటు చేయకపోతే వ్యాపారస్తులను ప్రోత్సాహం చేసినట్లవుతుందనడంలో సందేహం లేదు. ఆ విధముగా ఏర్పాటుచేయకపోతే రైతాంగమునకు ప్రభుత్వ పట్ల విశ్వాసం పోతుంది. రైతులు తమ అవసరములను తీర్చుకోలేని స్థితిలోపడి నానా బాధలకు గురిఅవుతారని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, నేషనలైజేషన్, ప్లానింగు అనే దృష్టితో ప్రభుత్వము కొనుగోలుచేయడము మంచిదని, యితర దేశాలకు యెగుమతి చేయాలి అని చెప్పాము. సిద్ధాంతము అంగీకరించారు. కాని ఫుడ్ కార్పొరేషన్ పెద్ద బూరోక్రసీగా తయారయినది. వైట్ ఎలిఫెంట్‌గా తయారయినది. వారిఖర్చులు వారికి తప్ప ప్రజల సమస్యలు వారికి అక్కరలేదు. ఫుడ్ కార్పొరేషన్ యేర్పడితే ధాన్యమును వారు కొంటారుకదా అనుకొన్నాము. అడ్వర్‌టైజు చేస్తున్నాము. వ్యాపారస్థులు రండి. ఈ ధరలప్రకారము కొంటే డబ్బుయిచ్చి కొంటాము అంటున్నారు. ఎన్నో నియమాలు తడి వుండకూడదు. అట్లా వుండాలి, ఇట్లా వుండాలి అని పెట్టారు. మా ఏరియాలోని ఐ.యల్.టి.డి. వ్యాపారము గుర్తుకు వస్తున్నది. మేనేజరుకు యిష్టములేకపోతే మంచి పొగాకు అయినా సరే పనికిరాదు, తీసివేయండి అంటారు. వారికి అనుకూలురు వస్తే పనికిరాని పొగాకుఅయినా సరే బంగారములా వుంది అని యాక్సెప్టు చేస్తారు. అట్లా వుంది యీ కొనుగోలుపద్ధతి అంతా. రంగూన్‌లో టేకు కొనవలసివచ్చినపుడు ఇంగ్లీషు వారు యల్.ఎ., యల్.ఆర్. అని వ్రాసేవారట. యల్.ఎ. అంటే లండన్ యాక్సెప్టెడ్ అని, యల్.ఆర్. అంటే లండన్ రిజెక్టుడు అని వ్రాసేవారట. ఇది చెరుకువాడ నరసింహం పంతులుగారు తమ ఉపన్యాసాలలో చెప్పేవారు. అట్లాగ ఫుడ్ కార్పొరేషన్ వారు యెవరినో అప్పాయింటు చేస్తారట. బిజినెస్ పీపుల్ పెట్టుకొంటే ఏమి అవుతుంది? కార్పొరేషను ఏమి చేస్తుంది? బిజినెస్ ఏమిటి? వేలముపాట ఏమిటి? ఫుడ్ కార్పొరేషను ఆఫీసర్స్ దొరలక్రింద వుండి టి.ఏ. లు డ్రాచేయడానికేనా? వారు ప్రజలకోసమా, ఎవరి కోసము? ప్రజలు బాధ పడవలసినదేనా? ఫుడ్‌కార్పొరేషను తప్పుచేస్తే అడిగేదానికి లేదు. ఫుడ్ కార్పొరేషను అన్నారు. సస్య విప్లవము వచ్చినది అన్నారు. పంటలు పండించండి అన్నారు. ఇప్పుడు పంటలు పండించినవారు ఏడ్వవలసిన పరిస్థితి వచ్చింది. ధాన్యమును దాచడానికి గోడౌన్స్ లేవు. సంగం జాగర్లమూడి ఏరియానుంచి ధాన్యము యిస్తే గడ్డకట్టిన ధాన్యమును సప్లయి చేయడము జరిగింది. కొనుగోలు పద్ధతి చాల అధ్వాన్నముగా వుంది.

గోడౌన్స్ విషయములో శ్రద్ధలేదు. పనికిరాని ధాన్యమును అమ్మతారు. బజారులో కె.జి. 86 పైసలు అమ్ముతూవుంటే ఫుడ్‌కార్పొరేషన్ ద్వారా కొనుక్కొనేది 120 పైసలు కె.జి. అవుతుంది. ఈ పరిస్థితులు యెందుకు యేర్పడుతున్నవి? ఫుడ్ కార్పొరేషన్‌లో ప్రజలతో సంబంధములేనివారిని, అనుభవము లేనివారిని వేస్తున్నారు. ఫుడ్ కార్పొరేషను వారు యీ ప్రభుత్వ పాలసీఅయిన నేషనలైజేషన్, స్టేటు ట్రేడింగ్‌ని అవమానపరచడానికి చేస్తున్నట్లు వుంది. సత్తెనపల్లి ఏరియా అంతా నాగార్జునప్రాజెక్టు క్రింద వుంది. అక్కడ పండిన పంటను కొనేవారు లేరు. వరంగల్లు సంఘటన మనవిచేస్తాను. పర్చేజర్సుకి కొన్ని గ్రామాలను యిచ్చారు. ఆ పర్చేజర్స్ ఆ గ్రామాలకు పోయి ధాన్యమును తీసుకొనరు. తీసుకొనాలంటే తీసుకొని వెళ్ళరు. ధాన్యమును కొని తీసుకువెళ్ళకపోతే వారిగతి ఏమిటి? ఏజంటు ఒకరు, మేనేజరు ఒకరు, డబ్బు యిచ్చేవారు యింకొకరు. ధాన్యమును యెవరయితే యిస్తారో వారికి ఫుడ్‌కార్పొరేషన్ ద్వారా ఫెర్టిలైజర్సుని సప్లయిచేస్తే బాగుంటుందనే పాలసీని తీసుకొన్నారు. కాని దానిని అమలుచేయలేదు. తడిసిపోయిన ధాన్యమును యెగుమతిచేస్తే హైదరాబాదు, సికింద్రాబాదు ఏరియాలో పట్టుకొన్నట్లు పేపర్సులో వచ్చినది. ఎక్కడికక్కడ దుకాణాలు పెడతారు అని డిక్లేర్ చేశారు. పెట్టారా? వాటికి మార్కెట్స్ వున్నవా? కోఆపరేటివ్స్ ద్వారా అమ్ముకొనండి అంటున్నారు. ఎవరు కొనుక్కోవాలి, ఎవరికి అమ్మాలి తెలియని పరిస్థితులలో వుంది. సస్య విప్లవము వచ్చిందని ఉపన్యాసాలు యిస్తున్నారు. ధాన్యము తక్కువగా వుంది. ప్రాజెక్టులు కావాలని అన్నాము. కాని యివాళ వ్యాపారపంటలు వేసుకొనాలని ఉపన్యాసాలు యివ్వవలసి వస్తున్నది. ప్రభుత్వానికి మంచిచేయాలనే ఉద్దేశ్యము వుంటే ఫుడ్‌కార్పొరేషన్ వారినే సెలక్టుచేసి ధాన్యమును కొనమనండి. డబ్బు ఇవ్వమనండి. అప్పుడుగాని ప్రజలకు సౌకర్యము కలుగదు అని మనవిచేస్తున్నాను.

(Some members rose—)

Mr. Chairman :— I might point out that number of members have sent their names. I know this is a very important subject. Before I call upon the Minister to make a statement, I want to mention that there is lot of dissatisfaction about the working of the Food Corporation throughout the State. The vagaries of the Food Corporation have been giving lot of trouble to the ryots. I think it will be better to have a separate discussion on this subject on the floor of the House. I want to make this observation from the Chair before I ask the Civil Supplies Minister to make his statement. Till he makes his statement, I would ask you to bear with me. I am sure, the Government will only be too willing to have a discussion on this subject. That is my request. The Food Corporation business has become a menace to this State. I would like the Government to have a discussion on this matter on the floor of the House. I am sure, they will like a discussion. Till then, you will please allow the Civil Supplies Minister to make a statement.

Sri C.V.K. Rao rose—

Mr. Chairman :— I have already said what I wanted to say from the Chair and I think what I said from here will have some value.

Sri C. V. K. Rao :— I want to say one thing to clarify the matter.

Mr. Chairman :— I have not allowed anybody to say any thing. There is no question of clarification. Any further statement is unnecessary.

Sri A. Sanjeeva Reddy :— Last year, there were two cyclones in Coastal Districts and lakhs of acres were submerged in water. This resulted in heavy damage to paddy crops. The producers and millers could offer only damaged paddy and rice to the F.C.I. but the rejected F.C.I. it being of sub-standard quality.

To solve the problem, the State Government have allowed the millers to export damaged and discoloured rice outside the State on traders' account on the express assurance of the millers that they would purchase all paddy available with the producers. So far, 1,44,022.9 tons of damaged and discoloured rice have been exported outside the State from 7 cyclone affected Districts of West Godavari, East Godavari, Krishna, Guntur, Khammam, Nalgonda and Warangal. For the remaining stock of about 50,000 tons lying with the millers of 7 Districts, extension of time upto end of December 1970 has been granted for completing the exports.

During a recent conference with the Union Minister for Agriculture on 8-11-1970, it was agreed that all accumulated cyclone-affected damaged paddy stocks with the co-operatives and millers should be milled and offered to the Food Corporation of India for purchase. FCI should purchase such stocks acceptable to them without imposing cuts and for the remaining stocks the millers be allowed to export it outside the State under the supervision of the Food Corporation of India.

During the current crop year commencing from 1-11-1970, the position is quite different. The State Government has made special arrangements in advance and directed the FCI and the A.P. State Cooperative Marketing Federation to enter the market throughout the State and to purchase any amount of paddy stocks offered by the producers at the Government notified prices. They have also been instructed to open as many purchase centres as possible in the Districts even in interior areas to facilitate producers to bring the paddy to the nearest centres and sell it to the FCI or cooperatives, as the case may be.

So far the F.C.I. has opened 190 purchase centres and the A.P. State Cooperative Marketing Federation 71 purchase centres totalling to 261 centres required at present. In Khammam district, the Food Corporation of India has already opened 11 centres and so far 60 tonnes of paddy has been purchased from the producers. I will give the names of centres in Khammam District : Vyra, Khammam, Pothupalli, Yellandu, Kothagudem, Madhira, Neelakonda, Dommagudem, Dharmapeta and Nerlipaka.

ఇట్లా 11 సెంటర్సు ఓపన్ చేశారు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (ఖమ్మం):— What about Bhadrachalam and Sattupalli. రాష్ట్రవ్యాపితంగా ఏర్పాటుచేసిన సెంటర్సు లిస్టును సర్క్యులేట్ చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎ. సంజీవరెడ్డి:— ఇంకా యెక్కడ అవసరం వుంటే అక్కడ పెడుతారు. Harvest season commence అయిన తరువాత ప్రారంభిస్తారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ప్రారంభిస్తా మన్నవి, ప్రారంభించినవి చెబితే బాగుంటుంది.

మిస్టర్ చైర్మన్:— ఒక లిస్టును తయారుచేసి టేబిల్‌మీద పెడితే బాగుంటుంది.

శ్రీ ఎ. సంజీవరెడ్డి:— ఇప్పటివరకు ప్రారంభంచేసిన సెంటర్స్ లిస్టును రేపు అయినా, ఎల్లుండి అయినా టేబిల్‌మీద పెడుతాము.

Mr. Chairman : By day after tomorrow it will be placed on the Table of the House.

Sri A. Sanjiva Reddy :— In Rayalaseema and Circar districts harvesting of paddy has not yet been completed and as and when the paddy stocks will be coming into markets, more centres will be opened by the F.C.I. and the Cooperative Federation. So far a quantity of 17437 tonnes of paddy has been purchased in 10 districts where paddy crop has been harvested after 1-11-1970.

It is reiterated that it is the policy of the State Government to purchase paddy in the open markets at the Government notified price from the producers without any quantitative limit irrespective of whether it is ordinary paddy or hybrid or high yielding paddy varieties. Therefore, there is no cause of worry or distress for the ryots during the current crop season.

The Government notified prices are paid to the producer when the paddy sold is of fair average quality but when the paddy contains excess moisture content and other impurities there will be some cuts in the prices according to the various refractions. To minimise the difficulties in deciding about the various refraction and the extent of cuts to be imposed at the centres, the Government

have decided in consultation with the Government of India that a flat rate of cuts should be imposed so that discretion is not left at the lower levels.

The fair average quality of paddy purchased at any of the centres will automatically get the notified price. They refractions applicable to the paddy have been reduced into two : (a) moisture and (b) other refractions. For paddy with moisture between the tolerance limit and rejection limit a flat rate of Re. 1/- per quintal is prescribed and for other defects as at (b) the rate of cut is again one more rupee. Thus, the maximum cut in the price will be Rs. 2/- per quintal in cace of coarse paddy, the price of which is notified at Rs. 49/- per quintal. In this way pro rate cuts will be made for other varieties.

శ్రీ బి. నిరంజనరావు:— అసలు యీ ప్రమాదానికి కారణమయిన సబ్‌జోన్ కృష్ణా, గోదావరి జిల్లాలు—అవిలేకుండానే చెప్పారు ఏమిటీ ?

శ్రీ ఎ. సంజీవరెడ్డి:— ఆ జోన్‌కు సంబంధించి రామనాథంగారు, పాపిరెడ్డిగారు, నిరంజనరావుగారు కాల్ అటెంషన్ యిచ్చారు. రేపు వస్తుందేమో—

శ్రీ కె. బుచ్చిరాయుడు:— షాప్స్ మా జిల్లాలో పెట్టారు—కాని అక్కడ సరిగా కొనుగోలు కావడంలేదు. ఇవి తడిసిపోయినవి, యివి యెండిపోయినవి, యివి పనికిరావు అని. దీనికి రు. 10 లు తగ్గిస్తామని, యీ విధంగా రైతులను బాధపెడుతున్నారు. ఇట్లా జరుగితే ఎట్లా ?

శ్రీ ఎ. సంజీవరెడ్డి:— నాకు క్లియర్‌గా వినబడలేదు.

మిస్టర్ చైర్మన్:— మళ్ళీ డిస్‌కష్యన్‌కు వచ్చినప్పుడు చెప్పగలరు. ఎప్పుడు అనేది మీరు కూర్చుని బిసినెస్ అడ్వైజరీ కమిటీలో పెట్టి యేదో ఒకతేది నిర్ణయం చేయండి. That can be done only in consultation with the Speaker.

శ్రీ వై. వెంకటరావు :— 224 సెంటర్స్ ఓపెన్ చేశావన్నారు—అందులో కొన్న ధాన్యం యెంత? మా తృప్తికొరకు సమాధానము యిస్తే లాభము ఏమిటీ !

శ్రీ ఎ. సంజీవరెడ్డి:— డిస్ట్రిక్టు వైస్ లిస్టు ఉంది.

శ్రీ వై. వెంకటరావు:— గుంటూరు డిస్ట్రిక్టు సంగతి చెప్పండి.

శ్రీ ఎ. సంజీవరెడ్డి:— గుంటూరు డిస్ట్రిక్టులో 122 టన్నులు కొన్నారు.

శ్రీ వై. వెంకటరావు:— 17 సెంటర్సు ఓపెన్ చేసి 122 టన్నులు కొంటే యెట్లా? 17 సెంటర్సు యేమి చేస్తున్నాయి ? ఉపయోగము ఏమిటీ ?

శ్రీ సి. వి. కె. రావు:— తమరు చెప్పినట్లు, యీ F.C.I. menace అయి పోయిందన్నది వాస్తవము.

మిస్టర్ చైర్మన్:— దానిగురించి మళ్ళీ ఏమి డిస్‌కషన్ ?

శ్రీ సి. వి. కె. రావు:— 224 సెంటర్సు యెందుకు వోపన్ చేశారు? కొన డానికా? సెంటర్సు వోపన్ చేశామని చెప్పుకోడానికా?

Mr. Chairman :— You are repeating what all the other members have said. I request you specially to wait till the time of discussion on this mater, when you can put all your cards on the table.

Sri C. V. K. Rao :— What is the object of the Minister's statement. Is it a mere eye-wash? He has not answered the points raised. How much paddy was purchased?—that was the question put. He said 122 tonnes. A series of criticisms were levelled, but the Minister gave only bald figures. That is exactly the reason why we are asking for a discussion. We are not satisfied with the Minister's statement. Are you satisfied with that Sir?

Mr. Chairman :— I am not committing myself.

Sri C. V. K. Rao :— Because the Minister's statement......

Chairman :— Mr. Rao, please sit down.

Sri C. V. K. Rao :— Why should I sit down, Sir. I want to know. Several members raised certain points.

Mr. Chairman :— The Minister has already answered the questions that members have raised. Unless you want to gain point, what is the purpose of your speaking when he has already answered. We are putting this matter for discussion, and what is the necessity now to go further into it. Any amount of questioning is not going to get any reply from him. I agree, this matter has to be thoroughly thrashed out. You please sit down.

(Sri C. V. K. Rao took his seat)

Sri C. V. K. Rao:— Kindly ask him to reply to this. I said that he has not answered the points raised in the discussion.

శ్రీ వై. వెంకటరావు:— మూసూరు వెరయిటీ క్రింద క్లాసిఫికేషన్ అడిగితే మంత్రిగారు సమాధానము చెప్పలేదు. 'Musuru' variety grown on a large-scale in Guntur District.

Sri C. Janga Reddy:— Not only in Guntur District but in Warangal District also.

శ్రీ ఎ. భగవంతరావు:— 'మూసూరు' వెరైటీ సాంపిల్స్ గుంటూరు కలెక్టరుకు పంపించారు. అది ఢిల్లీకి కూడా పంపించారు. త్వరగా వచ్చేందుకు ప్రయత్నము చేస్తాను.

శ్రీ సి. వి. కె. రావు:— కొన్ని సందర్భములలో వాటిని తీసుకొనివెడితే, వాళ్ళు త్రోసి పుచ్చుతున్నారు. మరి దానికి మీరు యేమి చెపుతారు?

మిస్టర్ చైర్మన్:— ఆ కంప్లయిట్స్ అన్నీ వచ్చాయండి.

## PAPER LAID ON THE TABLE

Annual Accounts of the Andhra Pradesh State Electricity Board together with Audit Report for 1969-70.

Minister for Hand-looms, Co-operative Textile Mills and Co-operative Sugar Factories (Sri A. Bhagwantha Rao) (deputising for the Minister for Power):— I beg to lay on the Table under sub-section 5 (a) of Secsion 69 of the Electricity (Supply) Act, 1947 (Central Act No. 54 of 1948), a copy of the Annual Accounts of the Andhra Pradesh State Electricity Board together with the Audit Report thereon for the year 1969-70.

Mr. Chiarman :— The paper is laid on the Table.

## NON-OFFICIAL BILLS.

The Hindu Marriages (Andhra Pradesh Amendment) Bill, 1970.

Mr. Chairman :— We shall now take up the Hindu Marriages (Andhra Pradesh Amendment) Bill, 1970.

Sri M. Manik Rao :— It is the practice in this House, Sir, that whichever Minister is concerned with the subject, he is present in the House. In the present instance, I do not know how the Chairman is allowing a different Minister to do it......

Sri A. Bhagavantha Rao :— The Minister concerned has taken the permission of the Speaker. He had to attend a meeting. It is only a matter of laying the paper on the Table of the House.

Sri M. Manik Rao :— Is the meeting of the Minister more important or the business of the House. The Minister is giving more importance to his own meeting. How long is it going to be like this ? They are not giving much importance to this House.

Mr. Chairman :— I shall bring this to the notice of the Speaker.

Sri M. Manik Rao :— It is better to bring it to the notice of the Minister.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం):— అధ్యక్షా, వారు మంత్రులు. వీటికి బాధ్యతగా సమాధానము చెప్పాలిగాని తమకు పట్టనట్లు చేస్తే యెట్లా చెప్పండి.

Sri A. Bhagvantha Rao :— It is simply laying the paper on the Table of the House.

Sri B. Niranjana Rao :— The dignity of the House requires that the Minister should be present.

Mr. Cnairman :— Any way, the Minister concerned should be present.

Sri A. Bhagavantha Rao :— I do not think so. Where there is important business I can understand, but this is only laying the paper on the Table of the House.

Sri Vavilala Gopalakrishnayya :— I take serious objection to what the Minister has said.

Sri A. Bhagwantha Rao :— Where there is important business I can understand...

Sri B. Niranjana Rao :— The explanation of the Minister is worse than the reason.

Sri C. V. K. Rao :— 1 would request you to order that the Minister should be present during the meetings...

Sri A. Bhagwantha Rao :— He has taken the permission of the Speaker.

Sri C. V. K. Rao :— When the House is sitting is it not the duty of the Ministers to be present in the House instead of loitering? Why have they become Ministers ?

Mr. Chairman :— I am very sorry to say Mr. Rao that you are transgresssng your limits. I have been asking you repeatedly to sit down. When I ask you to sit down you do not sit down.

Sri C.V.K. Rao :— I have put it very clearly...

Mr. Chairman :— Will you please sit down ?

Sri C.V.K. Rao :— Why ?

Mr. Chairman :— Please sit down.

Sri C.V.K. Rao :— I am going to defy you...

Mr. Chairman :— You seem to be more anxious to defy the Chair.

Sri A. Madhava Rao :— Sir, I rise a point of order. I have already said that this Bill is not within the purview of this Legislature. The matter has been completely thrashed out and the Minister made a statement on the floor of the House in the first instance that he was opposing the Bill and secondly that he has got to get the permission of the Central Government. Once it has been disposed off in that manner can it once again come up here ? The point involved is, apart from, we have no legislative competance to consider this Bill. This is an amending Bill which only the Ceniral Government can do.

Mr. Chairman :— What has Mr. Vavilala Gopalakrishnaiah to say ?

Sri C. V. K. Rao :— He has raised a point of order. Please refer to the Rules. On a point of order the ruling has to be given.

Mr. Chairman :— Please quote the rules.

Sri C.V.K. Rao :— I am quoting the Rule. I think the Secretary also will help you. 'On a point of Order' a ruling has to be given outright. There can be no debate.

Sri Vavilala Gopalakrishnaiah :— This was deferred last time to the next non-official day.

Sri C. V. K. Rao :— Please see Rule 241. "A point of order may be raised in relation to the business before the Assembly." Sub rule (4) says : "No debate shall be allowed on a point of order, but the Speaker may, if he thinks fit hear a member......"

Mr. Chairman :—I want to hear Mr. Vavilala Gopalkrishnaiah and I am asking him to speak.

Sri C.V.K. Rao —: The member that raised the point of order, not any member...

Mr. Chairman :— On that point I am asking Sri Vavilala Gopalakrishnaiah to speak.

Sri C.V.K. Rao :— Please also give me an opportunity.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- అధ్యక్షా, ఆ రోజున యీ పాయింటు వచ్చింది. అది నెక్స్టు నాన్ఆఫిషియల్ డేకి రెఫర్ చేయండన్నారు. ఆనాడు యీ బిల్లు చర్చచేయ వచ్చుననుకొని నిర్ణయించుకొని ముందుకు వెళ్ళాము.

మిస్టర్ చైర్మన్:— ఆరోజు సెంట్రల్ గవర్న మెంటు ఆక్టుకు అమెండ్మెంట్ పెట్టవచ్చునా లేదా, సెపరేట్ గా బిల్లుపెట్టాలా అనె డిఫికల్టీ వచ్చింది. కన్సల్ట్ చేసి చెబుతామన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఇండస్ట్రియల్ రిలేషన్సు కమిషన్ బిల్లులో భాగాలు తెచ్చిచెప్పాను. మనం చేయవచ్చును. అప్పుడు యెందుకు అబ్జెక్టు చేయలేదు?

Sri A, Madhava Rao :— When it falls within the concurrent llst, the question of amendment will not arise for the Act itself. My hon. friend says that the Bill that has now beeni ntroduced is a wholesale Bill as such. Even for that also the permission has been sought.

Mr. Chairman :— We will find out from the hon. Minister.

Sri C.V.K. Rao :— This subject was disposed of on last Friday.

Mr. Chairman :— It was not. It was deferred.

Sri C.V.K. Rao :— At that time the hon. Minister said that he could not make up his mind whether the House is competent to amend the Hindu Marriages Act. He could also not make up his mind whether the particular polnt that the hon. member wants to push through this Bill is covered in the Special Maariages Act. He wanted time. When that is the position, how could it come up now ?

Mr. Chairman :— We have deferred it to this Friday. Now we are asking the hon. Minister what legal opinion he has obtained about it.

Sri A. Madhava Rao :— Because tt involves the question of law and also certain legal aspects, let us see that the Bill is postponed to some other day.

Mr. Chairman :— Why, why ? If the legal opinion says that it can be taken up here, why should it not be taken up ?

Sri A. Madhava Rao :— Members also should be definite on the legal opinion.

శ్రీ కె. ప్రభాకరరావు:— కాన్‌కరెంట్ లిస్టులో ఉన్నప్పుడు మెయిన్ ఆక్టుకు అమెండ్‌మెంట్ తేవచ్చు. అసెంబ్లీకి అధికారం ఉన్నది. It is within the purview.

మిస్టర్ చైర్మన్:— ప్రభుత్వ అభిప్రాయం మంత్రిగారు చెబుతారు.

Srl A. Bhagawantha Rao .— The proposed legislation to amend the Hindu Marriages Act of 1955 is intra vires the State Legislature as it falls within the scope of Entry 5 of the Concurrent List in the 7th Schedule to the Constitution, namely :— 'marriage'.

శ్రీ ఎ. మాధవరావు:— ఇప్పుడు నేను అనేది "intra vires" because it is in the concurrent list అన్నారు. నేను అనేది సెంట్రల్ గవర్నమెంటు ఆక్టుకు మనం అమెండ్‌మెంట్ కోరుతున్నాము. బిల్లు పెట్టేదానికి ఇన్‌ట్రావైర్స్ అనేదికాదు. నేను అడిగింది మంత్రిగారు సాటిన్‌ఫై చేయలేకుండా ఉన్నారు.

Mr. Chairman :— I am agreeing with him as to what the Minister said.

శ్రీ ఎ. మాధవరావు:— కాన్‌కరెంట్ లిస్టులో ఉన్నదానికి బిల్లుపెట్టుటకు ఆక్షేపణ ఉన్నట్లు నేను చెప్పలేదు. మంత్రిగారు చెప్పేది intravires because it is in the concurrent list అన్నారు. గోపాలకృష్ణయ్యగారి బిల్లు—సెంట్రల్ గవర్నమెంటు ఆక్టుకు అమెండ్‌మెంట్ పెడతామని చెప్పినందువలన, సెంట్రల్ గవర్నమెంటు మ్యేరేజ్ ఆక్టుకు మనం అమెండ్‌మెంట్ చేసే అధికారం లేదని నా పాయింట్ ఆఫ్ ఆర్డరు.

Mr. Chairman :— I am quite satisfied that the Bill is absolutely valid, it is intra vires. Mr. Vavilala Gopalakrishnayya can now start the discussion.

శ్రీ బి. నిరంజనరావు:— ముఖ్యమంత్రిగారు దీనిని ప్రజాభిప్రాయానికి పంపాలని చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మొన్న చర్చజరిగి ఫస్టు రీడింగు క్లోస్ చేస్తుండగా అడ్‌జర్న్ అయ్యాము. ఇప్పుడు ఫస్టు రీడింగు వోటింగుకు పెట్టి నెక్‌స్టు స్టేజ్‌కి వెళ్ళితే బాగుంటుంది.

శ్రీ ఎ. మాధవరావు:— అధ్యక్షా, పోయినసారి నేను మాట్లాడేటప్పుడు కేవలం యీ బిల్లు చట్టప్రకారం చలామణీ అవుతుందా లేదా అనేది మాట్లాడాను. ఇప్పుడు కొన్ని అంశాలు కూడా యీ సభముందు ఉంచవలసిన బాధ్యత ఉన్నది. ఈరోజు ఒక వివాహం జరిగేటప్పుడు స్త్రీపురుషుల సంయోగం కోసమే వివాహాన్ని రూపొందించడం భావ్యం కాదు. ఇది contractual relationship మేరేజ్‌కోసం కాదు. ఇటువంటి వివాహము

ఏర్పాటుచేసే సందర్భములో తప్పకుండ సమాజంలో అరాచకం వస్తుంది. వివాహం చేసే టప్పుడు ఏ సమాజంలోనైనా కొన్ని కట్టుబాట్లు ఉన్నవి. ఇప్పుడు హిందూమేరేజి ఆక్టు గురించి చెబుతున్నాము. ఎవరయితే హిందూధర్మ సంప్రదాయం ప్రకారం నడపదలచు కున్నారో హిందూధర్మసూత్రాలకు కట్టుబడి వివాహం చేసుకోదలచుకున్నారో హిందూ సంప్రదాయాన్ననుసరించి కొన్ని కట్టుబాట్లు ఉన్నాయి. అవి మారుస్తామంటే సమాజంలో అరాచక పరిస్థితులు ఏర్పడతాయి, హిందూధర్మాన్ని జాతీయ జీవితాన్ని భ్రష్టపరిచేవిధంగా మనం చేయడం మంచిదికాదు. పూలదండలు మార్చుకున్నంత మాత్రాన అది వివాహం అవుతుందా? హిందూధర్మ సిద్ధాంతం ప్రకారం వివాహంగా భావింపవచ్చునా? అటువంటి వివాహం హిందూజాతీయ జీవితంలో భాగంకాదు. ముస్లింలలో నిక్కా లేకపోతే, క్రైస్తవులలో చర్చికివెళ్ళి వాళ్ళ మతవిధానం పాటించడం ఉంగరము మార్చడం రిజి ష్టరులో చేవ్రాలు చేయడం—చేయకపోతే అది వివాహం అవుతుందా? ఆ మతసంప్ర దాయాలు పాటించ నవసరంలేకుండా దానిని అరికట్టగలరా? ముస్లిముల వివాహంలో నిక్కా కట్టకపోయినా, క్రిస్టియన్ల వివాహంలో ఉంగరాలు మార్చకపోయినా, ఒప్పుకొని అవి వివాహాలక్రింద చెలామణి చేయగలరా? వారి సంప్రదాయాలు మనం మార్చు తున్నామా? అది చేయలేనప్పుడు మన హిందూసమాజంలో మార్పులు చేయవలసి వచ్చిందా? ఆనాడు హిందూమేరేజి యాక్టుమీద డిస్కషన్ జరిగినప్పుడు హిందూజీవిత విధానం హిందూధర్మం — అవన్నీ చర్చించబడ్డాయి. ఇందులో కొత్తది ఏమీలేదు. హిందూమేరేజి యాక్టులో డెఫినిషన్స్ జాగ్రత్తగా, స్పష్టంగా వ్రాశారు. ఎవరయితే హిందూమతానికి సంబంధించినటువంటి జీవితవిధానాన్ని నడపదలచుకున్నారో అటువంటి వారికి సంబంధించినంతవరకే ఇది ఉంది; మిగతావారికి లేదు అని స్పష్టంగా వ్రాసిఉంది. ఇపుడు యీ అమెండ్‌మెంట్ పెట్టినందువలన—హిందూ జీవన విధానానికి, హిందూ రెలిజియస్ సెంటిమెంట్స్‌కు భంగము కలిగించే పద్ధతులలో ఇది ఉంటుంది. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి అభిప్రాయంలో హిందువులంటే యెవరు అని అడుగుతున్నాను. హిందువు అంటే హిందూమతాన్ని నమ్మకుండా, హిందూమతానికి సంబంధం లేకుండా హిందూవిధానానికి సంబంధం లేనటువంటి హిందువులనా? పుట్టుకతో యెవడయితే పుట్టా నని అంటాడో వారికొరకా యీ యాక్టు పెట్టింది? వారికొరకు కాదు యీ యాక్టుపెట్టింది. హిందూమతానికి లోబడి, హిందూవిధానానికి, హిందూవివాహ సంస్కారానికి యెవరయితే ఉన్నారో వారికోసము యీ హిందూమేరేజ్ యాక్టు పెట్టారు. మిగతావారికోసం పెట్ట లేదు. వారికి వేరే ఫోరమ్ ఉంది. ఈ రోజు స్పెషల్ మేరేజి యాక్టులో అవకాశం ఉంది కదా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— నేను నిన్న జవాబుచెప్పినతరువాత మళ్ళీ వారు యెట్లా మాట్లాడుతారు?

మిస్టర్ చైర్మన్:— రిప్లయి మధ్యలో ఒక లీగల్ పాయింటు వచ్చినపుడు— హౌవున్‌కు కాంపిటెంన్సీ ఉన్నదా అన్న సమస్య వచ్చినపుడు దానిని ఆలోచించి ఇవాళ చెబుతాము అన్నారు. ఇపుడు వీరు మాట్లాడినతర్వాత మళ్ళీ వారికి జవాబుచెప్పడానికి అవకాశం యిస్తాను.

శ్రీ ఎ. మాధవరావు:— ఆనాడు సంఘసంస్కారంలో ఉన్నటువంటి పరిస్థితుల వలన, కందుకూరి వీరేశలింగంపంతులుగారి హయాములో పెళ్ళిళ్లు చేసుకొన్నందువలన వారికి పిల్లలు పుట్టినందువలన వారి పిల్లలకు ఆస్థిహక్కులు సంక్రమించే అధికారం లేనందువలన యీ బిల్లు పెడుతున్నామని నిన్న గోపాలకృష్ణయ్యగారు అన్నారు. రెట్రాస్పెక్టివ్ ఆపరేషన్‌లో ఈ బిల్లుపెట్టే అధికారం ఈ ప్రభుత్వానికి ఉన్నదా? ప్రాస్పెక్టివ్‌గా అంటే— నీకు స్పెషల్ మేరేజి యాక్టు ఉన్నదికదా. నాకు ఒకటే భయము, ఆందోళన ఉన్నది. ఇప్పటికే హిందూసమాజాన్ని మనము చౌకబారుక్రింద ట్రీట్‌చేసి దాన్ని తుత్తునియలుచేసే పద్ధతిలో నడుస్తున్నది. అదే పద్ధతిలో దెబ్బతీసేపక్షంలో అసలు హిందూజీవన విధానమే దెబ్బతింటుంది కాబట్టి నేను దీనిని తప్పకుండా వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ కె. మునుస్వామి:— అధ్యక్షా, వావిలాల గోపాలకృష్ణయ్యగారు పెట్టిన బిల్లు మీద మాధవరావుగారు ఇచ్చిన స్టేట్‌మెంటుమీద మాకు పెద్ద అనుమానం వస్తున్నది. హిందూవివాహ చట్టం హిందువులుగాపుట్టి హిందువులుగా అనబడేటటువంటివారికి కాదు, హిందూమతాన్ని ఆచరించేవారికి ఇది అని వారు అంటున్నారు. ఈనాడు 50 లక్షలమంది హరిజనులు గిరిజనులుగా ఉన్నవారు హిందువులు కాదా? వారికి యీ చట్టం వర్తించదా? వీరికి స్పెషల్ మేరేజెస్ యాక్టు ఉన్నది అన్నప్పుడు—యీ 50 లక్షలమంది హరిజనులు, గిరిజనులు హిందువులు అంటారా? ఏమి అంటారు? హిందువులుగా ఉన్నవారికే వర్తించే చట్టం వీరికి వర్తించదా? ఈ చట్టంలో ఆ డిఫరెన్సు యెందుకు వచ్చింది? ఆ క్లారిఫికేషన్ యివ్వాలి.

శ్రీ ఎ. మాధవరావు:— నేనుచెప్పింది వారు అర్థం చేసుకోలేదనుకొంటాను. నేను చెప్పింది అదికాదు. హిందువుగా పుట్టిననాడు హిందూమతానికి సంబంధించినటువంటి జీవితాన్ని నడపాలి. ఆ నడిచేవారికి హిందూమేరేజి యాక్టుక్రింద యీ పద్ధతి ఉంది అని వారు చెప్పారు. ఎవరైనా నాకు హిందూజీవిత విధానంతో నాకు పనిలేదంటే వారు హిందువు కావచ్చును; కాకపోవచ్చును—వారికి స్పెషల్ మేరేజియాక్టు పెట్టారు కదా.

శ్రీ కె. మునుస్వామి:— హిందూమేరేజి యాక్టుప్రకారం యే హరిజనుడయినా వివాహం చేసుకొందామంటే—ఆ చట్టం అనుసరించి బ్రాహ్మన్ వచ్చి సప్తపది జరిపించాలి. కాని వారు వస్తున్నారా? ఏ హరిజనుని మేరేజికయినా బ్రాహ్మన్ రానపుడు—దానికి యేమీ ఆలోచించకుండా - ఇపుడు యీ చట్టంలోనే స్పెషల్‌యాక్టు ఉన్నదికదా అని డైవర్షన్ చేస్తున్నారు.

శ్రీ ఎ. మాధవరావు:— హిందూమేరేజి యాక్టులోనే ఒక క్లారిఫికేషను ఉంది. బై కస్టమ్ ఆర్ అదర్‌వైజ్, ఆర్ బై ఎనీ సెర్మినీస్—అని మూడు ఆల్‌టర్‌నేటివ్స్ ఉన్నవి. హిందూమేరేజి యాక్టులోనే కస్టమ్ అనికూడ వ్రాసిఉంది. పూలమాలల బిజినెస్ అందులో యెందుకు రాలేదంటే—అది పెడితే చాల నిపరీతమయిన దైన్యావస్థకు వస్తుందనే భయంతో ఆరోజు దానిని రిస్ట్రిక్టు చేశారు. అటువంటిదానికి కూడ ఇబ్బంది లేకుండా ఉండటానికి స్పెషల్ మేరేజియాక్టు పెట్టారు. కస్టమ్స్ మొదలయినవా టన్నింటికి పునాదులు ఉన్నవి.

శ్రీ జి. సూర్యనారాయణ (పాయకరావుపేట):— హిందూ సంప్రదాయం ప్రకారంగా హరిజనులు గిరిజనులు పెళ్ళి చేసుకొందామంటే బ్రాహ్మణులు వస్తున్నారా—అని మునుస్వామిగారు అంటున్నారు. దానికి ప్రత్యేకంగా ప్రభుత్వం తరవునుండి ఒక బిల్లు పెట్టమనండి.

శ్రీ ఎస్. ప్రతాపరుద్రరాజు (నాగూరు):— అధ్యక్షా, మన హిందూమతాచారంలోనే యీ వివాహములలో వేదోక్తమని, గాంధర్వమని, రాక్షసమని, పైశాచికమని కూడా ఉన్నది. వర్ణాంతర వివాహాలను కూడ అనుసరిస్తున్నారు. రాజాకి రాణికి రాజీఅయితే ఖాజీ యెవరు కాదనటానికి అన్నట్లు—పైవారు వద్దన్నంతమాత్రమున వారు మానేస్తారా? వారువారు కలిసి వర్ణాంతరవివాహం చేసుకొన్నప్పుడు దానిని కాదని అంటున్నారా? ప్రస్తుతం ఆధునిక ప్రపంచ ధర్మానుసారంగా వారు ఇష్టంబట్టివారు చేసుకొన్నప్పుడు వారికి యెట్లా హక్కులు యిప్పించాలో ఇది కూడ పూర్వాచారంలో ఉన్నవి. గాంధర్వం గాంధర్వంగా జరుగుతూంది. విదోక్తంగా జరగేవి విదోక్తంగా జరుగుతాయి. పైశాచికం పైశాచికంగా, రాక్షసవివాహం రాక్షసంగా నడుస్తుంది. ప్రస్తుత ఆధునిక ప్రపంచం కూడ అవిధంగా నడుస్తున్నది. అందులో తప్పు ఏమి ఉన్నది?

శ్రీ బి. నిరంజనరావు:— అధ్యక్షా, మాధవరావుగారు కొంత అర్థం చేసుకోవటంలో పొరపాటు పడుతున్నారేమోనని నేను అనుకొంటున్నాను. పూలదండల పెళ్ళిళ్ళ అశాస్త్రీయం అనే అభిప్రాయము వారికి ఉంది. అది సరైనది కాదు. మన పురాణాలలో గాంధర్వవివాహ ప్రశక్తి ఉంది. గాంధర్వవివాహమంటే దండలు వేసుకోవడమే కదా.

శ్రీ ఎ. మాధవరావు:— గాంధర్వవివాహంలో కూడా సప్తపది ఉంది.

శ్రీ బి. నిరంజనరావు:— మాధవరావుగారు సప్తపది-సప్తపది అని అంటున్నారు. పెళ్ళిచేసుకొన్నతర్వాత 7 అడుగులు కాదు, ఎన్నో మైళ్ల నడుస్తారు. సప్తపది అంటే మంత్రాలు చదివినపుడు అక్కడ ఉండి 7 అడుగులు నడిస్తేనేనా అయ్యేది. మామూలుగా 7 అడుగులు నడిస్తే కాదా? అందువలన లేనిపోని అపోహలతో యీ బిల్లుకు యాట్టు చేయకుండా చేసేపద్ధతి కాకుండా, సరియయిన దృక్పధంతో ఆలోచించాలి. ఈ సమాజంలో యెన్నో పెళ్ళిళ్ల జరుగుతున్నవి. దండలు వేసుకొన్న పెళ్లిళ్ళు, రాజకీయపార్టీలు చేసే పెళ్లిళ్ళు యెన్నో జరుగుతున్నవి. వాటన్నింటిని క్రమబద్ధం చేయాలనే సదుద్దేశ్యంతో యీ బిల్లు పెట్టిందేగాని—ఇది హిందూ ధర్మశాస్త్రప్రకారంగా పెళ్ళిళ్ల జరగకూడదు అని—దానిని రిప్లేస్ చేయటానికి యిది పెట్టిందికాదు. దాంతోబాటు యివికూడ జరిగితే వీటికి కూడ రికగ్నిషవ్ యివ్వాలనే ఉద్దేశ్యంతో యీ బిల్లు తేబడింది.

శ్రీ పి. వి. కె. రావు:—అధ్యక్షా, మాధవరావుగారు మాట్లాడడం చూచేటట్లయితే హిందూమతాన్ని అంతటిని తనే గుత్తకు పుచ్చుకొన్నట్లు, ఆ మతం తరవున తనకు ప్రత్యేక వకాల్తా ఉన్నట్లు. ఈ పెండ్లిండ్ల విషయంలో మాధవరావుగారి సలహా తీసుకుంటేనే హిందూమతస్థుడు ఎవరైనా పెండ్లి చేసుకొనే హక్కు ఉన్నట్లు మాట్లాడుతున్నాడు. అది సవ్యంగా లేదు. మాధవరావుగారు ఎన్ని పెండ్లిండ్లు చేసినారో తెలియదు గాని ఆయన పెండ్లిచేసుకొన్నప్పుడు యిన్ని శాస్త్రాలు మంత్రాలు అబ్జర్వ్ చేశారా అని అడుగుతున్నాను. ఆ మంత్రాలు అర్థం అయినాయా?

శ్రీ ఎ. మాధవరావు :— అర్ధం అయినాయి.

శ్రీ సి.వి.కె. రావు :— ఈ సందర్భంలో మాధవరావుగారు మొండిపట్టుదల పట్టడం భావ్యంకాదు అని నేను అనుకుంటున్నాను. పెండ్లి అంటే ఎవరికి? ఎవడు పెండ్లి చేసుకుంటున్నాడో, ఎవతె పెండ్లి చేసుకుంటున్నదో వారిద్దరిది. ఈయనకు ఏమి వచ్చినది. ఈయనకు పట్టిన బాధ ఏమిటి అని అడుగుతున్నాను. దండతో చేసుకుంటారో, మంగళ సూత్రంతో చేసుకుంటారో, 10 స్టెప్స్ వేసుకుంటారో, 100 స్టెప్స్ వేసుకుంటారో ఈయనకు పట్టింది ఏమిటి? వావిలాల గోపాలకృష్ణయ్యగారు సంపూర్ణంగా మారేజ్ సిష్టమ్ ఆంధ్రప్రదేశ్‌లో స్టడి చేసి ఈగందరగోళం అంతా లేకుండా, వీళ్ళు దండ వేసుకుంటారు, వాళ్లు దండ వేసుకుంటారు అనే లైన్‌లో పెళ్లి అయిపోయిందని ఆయన తీసుకువస్తే ఈయన అభ్యంతరం చాల వింతగా యున్నది. విడ్డూరంగా యున్నది. కనుక తమరు రూల్ అవుట్ చేసేయండి. దీనిమీద డిస్కషన్స్ ఏమి ఉండనక్కరలేదు. వావిలాల గోపాలకృష్ణయ్యగారు కోరినట్లు దండలు వేసుకుంటే సరిపోతుంది. ఇది పాస్ అయినట్లు తమరు డిక్లేర్ చేయమని కోరుతున్నాను. డిస్క్రిషన్ కూడ అవసరంలేదని నా మనవి.

శ్రీ మాలే వెంకటనారాయణ : అధ్యక్షా, మాధవరావుగారి ఉపన్యాసం విన్నప్పుడు హిందూమతం పెళ్లి అంటే ఏమిటో వారు చెపితేనేతప్ప మాకు అర్ధంగాలేదు. మొత్తం యావత్తు వారే గుత్తకు తీసుకొన్నట్లు ఉన్నది. హిందువు అంటే ఏమిటి ? హిందూవివాహం అంటే నిర్వచనం ఏమిటో యిప్పటివరకు మాధవరావుగారి ఉపన్యాసంలో రాలేదు, మునుస్వామిగారు యింకో పాయింట్ లేవదీశారు. ఈరోజువరకు హరిజనులను హిందువులు కారనే ప్రబుద్ధులు కూడ ఈదేశంలో ఉన్నారు. వారు హిందువులలోకి వస్తారా లేదా?

శ్రీ కె. మునుస్వామి :— హిందూమతాన్ని తు. చ. తప్పకుండా అనుసరించగలిగిన వారికి హిందూ వివాహచట్టం అనువర్తిస్తుందని, అలా కానటువంటివారికి స్పెషల్ యాక్ట్ ఉన్నదని, ఆ స్పెషల్ యాక్టను అనువర్తింప చేసుకోవచ్చునని ఆయన రిమార్క్ చేశారు. 50 లక్షలమంది ఉన్న హరిజనుల వివాహాలకు హిందూ చట్టరీత్యా రావడానికి సప్తపది యిలాంటివి జరుపడానికి బ్రాహ్మలు వస్తున్నారా? మీరు అలౌ చేస్తున్నారా? రాని పక్షంలో వీరి గతి ఏమిటి? అసలు హిందువులా కాదా అనే అనుమానం వస్తున్నది వారి స్పీచ్‌లో క్లారిఫై చేయమన్నాను.

శ్రీ మాలే వెంకటనారాయణ :— హిందూ వివాహం యొక్క నిర్వచనం ఏమిటో, హిందువు అంటే నిర్వచనం ఏమిటో కుతూహలం నాకు ఉన్నది. ఇప్పటికైనా దారు చెపితే తరువాత నేను మాట్లాడుతాను.

श्री बदरी बिशाल पित्ती :- श्री वावीलाल गोपाला कृष्णैया ने जो बिल पेश किया है मैं उस का समर्थन करता हूँ और इस के बारे में एक ही चीज अर्ज़ करना चाहता हूँ। हिन्दु धर्म अब तक बहुत संकुचित

रहा है। इस में सुधार करना जरूरी है, विवाह, किरियाकरम और अैसे ही तरीकों को सुधारना चाहिए। अगर माधव राव साहब के विचारों को मान कर हिन्दु धर्म को संकुचित ही रखा जाए तो हिन्दु धर्म खत्म हो जाएगा। इसलिए अैसे प्रगतिशील कदम उठाना जरूरी है। इन विचारों के साथ मैं इस बिल की ताईद करता हूँ ॥

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు పెట్టిన బిల్లును నేను సపోర్టు చేస్తున్నాను. పూలదండలు మార్చుకున్నా మారేజ్ అయిపోయింది. నేను నిన్ను పెళ్ళి చేసుకున్నానని యిద్దరు అనుకొన్నా అయిపోయింది. ఈశాస్త్రాలు ఇవన్ని ఆ రోజులలో ఉండినది. మాధవరావుగారు ఏదో పెట్టుకొని అంటున్నారు. అవన్నీకాకుండా సింపుల్ మారేజస్ గురించి అందరు ఒప్పుకున్నట్లయితే బాగాఉంటుంది.

శ్రీ టి వి. రాఘవులు :— అధ్యక్షా, వివాహ ధర్మాన్ని గురించి మనం సాకల్యంగానే ఆలోచించాలి. క్రిందటిసారికూడ నేను తమకు మనవి చేశాను. వివాహ ధర్మం మనదేశంలో ఎలా యున్నదో మనకు తెలుసు. ఇతర దేశాలలో కూడా చాల వైపరీత్యమైనటువంటి పరిస్థితులకు గురైదానికి ఉండవలసినటువంటి పవిత్రతగాని ప్రాముఖ్యత గాని లేకుండా పోయింది. తమరు చదివే ఉంటారు. 'THE WAY OF ALL FLESH' అని శ్యామ్యూల్ బట్లర్ అనే ఆయన కొంచెం యించుమించుగా వివాహ పద్ధతిని గురించి సాంఘిక పరిస్థితులను గురించి, యూరప్‌లో జరుగుతూ ఉండే పరిస్థితులన్నీ ఒక నవల రూపకంగా వ్రాశారు. లేమిజరబుల్స్ తరువాత ఆ పుస్తకం ప్రపంచం అంతా ఒక ఊపు ఊపి వదలిపెట్టింది. ఈడు వచ్చిన బిడ్డకు పెండ్లి చేయాలంటె ఆ యింటిలో ఉండే తల్లి తండ్రులే కాదు, వృద్ధులేకాదు. వయసు వచ్చిన వారందరు ఆ బిడ్డను ఎగ్జిబిట్ చేయడానికిగాని, సోషల్ ఎంగేజ్‌మెంట్‌లో ఎక్కడైనా ప్రదర్శన చేయడానికి గాని, బస్‌స్టాండ్‌లో చూపెట్టడానికిగాని, సినిమాలలో చూపెట్టడానికిగాని - ఈ పిల్లకు పెండ్లి చేయడం ఎట్లాగా అని రొమ్ముల మీద కుంపటిగా భావించి నిద్రాహారాలు లేకుండా కుమిలిపోతూ ఉన్నారు. ఎందుచే తనంటె - ఇతర దేశాలలో వివాహం చేసుకోవాలంటె - మగవాడు, ఇది ఒక గుదిబండ, ఒక లయబిలిటి అని భావిస్తున్నాడు. స్త్రీకి సంతోషంగానే యున్నది. ఇది నాకు ఎస్సెట్, గౌరవం, స్టేటస్ వస్తుంది, పరిపూర్ణత్వం సిద్ధింస్తుందనే భావంతో ఆవిడ అనుకుంటుంది. ఇతను మాత్రం నాకు ఉద్యోగం కావాలి ఏదైనా ఎర్నింగ్ కెపాసిటి ఉంటే తప్ప పెండ్లి చేసుకుంటే ప్రమాదం ఏమోననె భయంతో వీడు దూరంగా పోతున్నాడు. ఐడిల్‌గా కూర్చొబెడితే, చదువుకొనేకొద్దీ మారేజ్ ఎలిజిబిలిటి సన్నబడిపోవడం, ఈ విధంగా పెండ్లి అవదేమోననే పరిస్థితివచ్చి చివరకి హార్మోనియంపెట్టో లేకపోతే టైప్‌మిషన్ మిగిలితే దానితోనే కాలక్షేపంచేస్తూ అట్లాగేఉండవలసిన పరిస్థితి అంతా--యూరప్ కంట్రీలలో మారేజ్ గురించి పడుతూయున్నారు. నేను మార్పుకు విముఖుడనని భావించరాదని మనవిచేస్తున్నాను. అపార్థం చేసుకోవద్దని చెపుతున్నాను. గోపాలకృష్ణయ్యగారికి ఉండే ఎన్‌తూజియాజమ్ చాలమంచిది. సంతోషించవలసిందే. ఇప్పటి రోజులలో అంతాక్షణికంగా ఆలోచిస్తున్నాము. ఇన్‌స్టెంట్ కాఫీ అని ఎట్లావచ్చినదో అలాగే

మారేజ్ కూడా యిన్‌స్టెంట్ మారేజ్ కావాలి కాబోలు. ఈమధ్య స్వారకి అనే మహర్షి లాంటి ఆయన రష్యాలో పుట్టి, యూరప్‌కు వెళ్ళి ఆయన మన హిందూధర్మాన్ని క్రైస్తవ మతాన్ని, చైనాలో ఉండే కన్‌ఫ్యూజన్ గురించి అన్నీ చదివిన తరువాత ఒక పుస్తకం వ్రాశాడు. "Reconstruction of Humanity" అనే పుస్తకంలో ఫామిలి సిష్టమ్ ఏమి అయింది, అసలు ఫామిలి అనేది ఉన్నదా, పిల్లలు ఎలా చెడిపోతున్నారు. Juvenile offenders సంఖ్య ఎలా పెరుగుతున్నది. ప్రపంచ క్రిమినాలజీ ఎలా పెరుగుతుందనే విషయం చూస్తే అసలు మానవ జాతికి పునాది అయిన గృహస్తాశ్రమాన్ని గురించి ఆలోచించేటప్పుడు క్షణికమైన వివాహాలకు మన సమాజం ముద్రవేయాలి అని గాని. లేక న్యాయశాస్త్రం యొక్క ముద్రవేయాలి అనిగాని భావించడంలో దూరదృష్టి ఎంత అవసరం అనేది ఆలోచించమని చెపుతున్నాను. సప్తపది బదులు పూలదండ ఒకరొకరు వేసుకొన్నారు. దానిని ఎందుకుఎవిడెన్స్‌గా అంగీకరించకూడదు, లేకపోయినట్లయితే ఉంగరాలు మార్చుకొన్నారు. దానిని ఎవిడెన్స్ యాక్టులో వివాహంగా ఎందుకు అంగీకరించకూడదు. ఆవేళ సప్తపది వేశారని ఎవరు చెపితే అంగీకరించినది, ఈవేళ పూలదండలు మార్చుకొన్నారనే మాటను కూడ అంగీకరించండి. అదే హిందూధర్మం అనండి, అదే హిందూ మారేజ్ అనండి. యిష్టమైనటువంటి వారు అలాచేసుకుంటే దానిని సాక్ష్యంగా ఎందుకు భావించకూడదు, అది వాలిడ్ మారేజ్ అని అనడానికి మీకు ఏమి అభ్యంతరం? ఈ మాత్రం చెప్పలేరా అనేమాట గోపాలకృష్ణయ్యగారు కోరుతున్నారనుకుంటున్నాను. అదే కాకుండా ఆయన యిదివరకు అయిన వివాహాలు కూడ వాలిడ్ అని డిక్లేర్ చేయండి అనే మాటకూడ చెపుతున్నారు. అయితే, మారేజ్ గూర్చి ఆలోచించేటప్పుడు వారికి పుట్టే పిల్లల స్టేటస్ గురించి కూడా ఆలోచించాలి. వారికి ఉండే హక్కు బేహక్కులు ఏమిటి? అనే విషయం కూడా మనం ఆలోచించాలని మనవిజేస్తున్నాను. సాధారణంగా, ఒక పిల్లవాడు పుట్టాడూ అంటే, మునసబ్‌గారి దగ్గరకు వెళ్ళి చెప్పాలంటే, వైటలు స్టాటిస్టిక్స్ సంతకం యివ్వాలంటే - ఇతను నా పిల్లవాడు అని చెప్పేవాడు ఎవరయినా వుండాలి. లేకపోతే, ఆ మునసబు, కరణానికో నమ్మకం కలగాలి - వారి బంధువే, రిలయబుల్ ఇన్‌ఫర్మేషన్ యిస్తున్నాడు అందుచేత వ్రాయవచ్చును అని వారికి నమ్మకం కలగాలి, లేకపోతే ఏడు రకాల వివాహాలు, ఎనిమిది రకాల సంతానాలు అంటారే అట్లాగే - యీ వైటల్ స్టాటిస్టిక్స్‌లో యిరికిస్తే, హక్కులు బేహక్కులు ... ఆడిక్లరేషన్...మునసబు కరణాలు వ్రాసినది తప్పు అని నోటీసులు ఇచ్చిన వ్యవహారాలు కూడా వున్నాయి. అందుచేత, దీనిని గురించి కొంచెం జాగ్రత్తగా ఆలోచించాలి తప్ప - పూలదండలు వేసుకుంటే మనం ఎందుకు అంగీకరించకూడదు? అని అంటే అంగీకరించడానికి నాకేమీ అభ్యంతరం లేదు: లేక ఉంగరాల గురించి కూడా నాకు ద్వేషమేమిలేదు: మనం యిటువంటివి తీసుకువచ్చినప్పుడు, సమాజంలో యిది ఎంతవరకూ ఆచారంగా వున్నది? అనేది ఆలోచించాలి, సమాజంలో, మంగళసూత్రం ముట్టుకున్నాను అనే ఒకపేరంటాలుగాని. లేకపోతే యింకొక పేరంటాలుగాని బ్రతికి వుంటుంది సాక్షం ఇవ్వడానికి, అలాగాక, పూలదండలు ఎవరికి వాళ్ళు వేసుకున్నాం అని అంటే ఎట్లానయినా వేసుకోవచ్చు; ఆఖరికి మూడవవారు కూడా లేకుండా చేస్తూవుంటారు. ఇటువంటి పనులవలన, సాక్ష్యమనేది కోర్టులో ఒప్పుకోవాలంటె చాలా తటపటాయింపులు వస్తాయి కాబట్టి, ఆ భావాన్ని గూర్చి

ఆలోచించండి అని మాత్రమే మనవి జేస్తున్నాను, అంతేగాని, నేను దీనికి విముఖుణ్ణి కాదు అని మరొకసారి వావిలాల గోపాలకృష్ణయ్యగారికి మనవిజేస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి:— అధ్యక్షా, ఈ సందర్భములో ఒక విషయము మనవి జేస్తాను. (ఇంటరప్షన్ బై శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య) క్షమించండి. మినిస్టరుగారు చెప్పినంతమాత్రంచేత నేను మాట్లాడడం లేదు. ఆవిధంగా మాట్లాడేవారం కాదు. మేము యెప్పుడుకూడా ప్రభుత్వాన్ని సపోర్టుచేయలేదు వారిలాగా. ప్రభుత్వం సపోర్టుచేస్తే గెలిచి యిక్కడకు రాలేదు. అది మాత్రం గుర్తుపెట్టుకోవాలి. నేను ముందే మాట్లాడడానికి పాయింట్స్ నోట్‌చేసుకున్నాను. మినిస్టరుగారు చెప్పినంతమాత్రంచేత యిప్పుడు మాట్లాడడానికి నిలబడలేదు. బ్రహ్మదేవుడు మాకు కూడా జ్ఞానం యిచ్చాడు. మేము ప్రభుత్వం తొత్తులము కాదు. ప్రభుత్వం సపోర్టు చేస్తే గెలవలేదు. క్షమించాలి.

అధ్యక్షా, యిది ఆస్తిహక్కులకు సంబంధించి వచ్చిన బిల్లు. భారతదేశంలో యెన్నో మతాలకు చెందినవారున్నారు. హిందువు లున్నారు, ముస్లిము లున్నారు, క్రిస్టియన్స్ వున్నారు. వారివారి మతానుసారంగా యివాళ చట్టాలు వస్తున్నవి. కాని, భారతదేశంలో వున్న వాతావరణమంతా ఒకటే; అందరికీ చలిపెడుతుంది. అందరం పెళ్లిళ్లు చేసుకుంటున్నాం, అందరికీ ఒకేరకమయిన తిండి, వాతావరణం వున్నప్పుడు వివిధరకారయిన చట్టాలు మన భారతదేశంలో వుండడం చాలా దురదృష్టకరం. ముస్లిమ్స్ నలుగురిని పెళ్ళిచేసుకోవచ్చు; హిందువులు యిద్దర్ని చేసుకోకూడదు; ఒకసారి మా ఆలిండియా ప్రెసిడెంటుగారు చెప్పారు—ఆయన లక్నోకు వెళ్ళినప్పుడు అనేకమంది ముస్లింస్త్రీలు వచ్చి ఒక పెద్ద మెమొరాండం యిచ్చారు. 'ఏమిటి మేమంతా హిందువులముగా మారిపోవాలా. మా భర్తలు యిష్టంవచ్చినట్లుగా పెళ్లిళ్లు చేసుకుని, మమ్ములను వదలిపెట్టిపోతున్నారు' అని వారు ఒక పెద్ద మెమొరాండం యిచ్చారట. ఈ విషయాన్ని ఆయన ఒక ఉపన్యాసంలో చెప్పారు. అందరూ భారతదేశంలో వుంటున్నప్పుడు దేశమంతటా ఒకేతిండి, ఒకే వాతావరణం వున్నప్పుడు, అందరికి ఒకేరకంగా చలిపెడుతుంది, అందరికి భార్యలు అవసరమే. అందరూ పెళ్ళిళ్ళు చేసుకుంటారు. ఎవరయినా చేసుకోకపోతే అందుకు నా కభ్యంతరమేమీలేదు. చాలామంది బ్రహ్మచారులుగా వుంటారు. దానికి అభ్యంతర మేమీలేదు. మారేజెస్ చేసుకునేటప్పుడు యెవరికి యిష్టంవచ్చినట్లుగా వారు చేసుకుంటున్నారు. ఇప్పుడు హిందూ మతసాంప్రదాయాల ప్రకారం జరిగే వివాహ చట్టానికి సంబంధించి వారు అమెండ్‌మెంట్ తీసుకువచ్చారు. మరి ముస్లిమ్సు వివాహ చట్టానికి సంబంధించి యెందుకు తీసుకురావడంలేదు? ముస్లిమ్సులో నిఖా పెట్టాలి. అక్ట్ వుంటుంది. అందులో వ్రాయించాలి. విడాకులు పుచ్చుకొనేటప్పుడు కూడా వ్రాయించాలి. వారిలో కూడా కాలేజీలో మారేజ్ చేసుకుంటే ముస్లిం మారేజిక్రింద ట్రీట్ చేయబడదు. వారికి ఆస్తి రాకపోవచ్చు. వక్ఫ్‌బోర్డు వుంటుంది. అక్కడకు వెళ్ళి 'మేమిద్దరం పెళ్ళి చేసుకున్నాం' అని చెప్పాలి. ఆక్కడ వారు పెళ్ళి చేయాలి. అక్కడ చీటీ తీసుకువచ్చిన తరువాత, అక్కడ ఫీజుకట్టినతరువాత వారి పురోహితుడు వచ్చి వారికి పెళ్ళిచేస్తాడు. వారుకూడా భారతదేశంలో వుంటున్నారు. మనం కూడా భారతదేశంలో వున్నాం. అదే విధంగా క్రిస్టియన్సు వున్నారు. ఆదివారంనాడు వారు చర్చికి వెళ్ళి పెళ్ళిచేసుకోవాలి. పోప్‌పాలో యెవరో వచ్చి, వారి మతానికి సంబంధించినవారు వచ్చి పెళ్ళిచేస్తారు. వారు

కూడా భారతదేశంలో వున్నారు. కాబట్టి యీ మతాలకు సంబంధించి వున్నటువంటి మారేజి అక్టును రద్దుచేసి, భారతదేశంలో నివసిస్తున్న వారందరికి సంబంధించి ఒకేరకమయిన మారేజెస్ అక్టు తీసుకురండి. అందుకు యెవరికి అభ్యంతరంలేదు. కాని హిందూ మారేజెస్ అక్టుకు మాత్రమే యెందుకని అమెండ్‌మెంద్ తీసుకురావలసివస్తున్నదని నేను అడుగుతున్నాను. ముస్లిమ్సు మారేజెస్ అక్టుకు యెందుకని అమెండ్‌మెంద్ తీసుకురాలేదు? క్రిస్టియన్ మారేజెస్ యాక్టుకు యెందుకని యమెండ్‌మెంట్ తీసుకొనిరాలేదు? ఇవాళ బంతిపూల హారాలు వేసుకున్నటువంటి ఉంగరాలు మార్చుకున్నటువంటి వాటికి సంబంధించి హిందూ మారేజెస్ అక్టుకు యెందుకు అమెండుమెంట్ తీసుకువస్తున్నారు? సమాజంలో దీనివలన యేదో పెద్ద అభ్యుదయం, ఘనకార్యం చేస్తున్నామంటున్నారు. అధ్యక్షా, గిరిజనులలో పెళ్ళిళ్ళు యెట్లా చేసుకుంటారో మీకు తెలియదనుకుంటారు. నాకు తెలుసు, మునస్వామిగారికి తెలుసు, నేను నా కళ్ళారా చూశాను. లంబాడీ ఇళ్లలో పెళ్లిళ్లు చేయాలంటే—అల్లుడుపోయి అత్తమామల ఇంట్లో నెలరోజులు సేవచేయాలి. మామూలుగా అక్కడ వుండడం కాదు; ఉడుకు నీళ్లు, సలసల మసలేటివి పోస్తే బొక్కలు వస్తాయి. అలాంటి నీళ్లలో అల్లుడికి స్నానం చేయిస్తారు. వాడి ఓపికకు పరీక్ష పెడతారు. వాడు యీ పిల్లను సరిగా సాకుతాడా, లేడా అనేది చూస్తారు. నెల రోజులపాటు అతను కల్లు పుట్టి తీసుకుపోయి అత్తమామలను సమర్ధించాలి. ఇవన్నీ వున్నాయి. మనం అసెంబ్లీలో కూర్చుని చట్టాలుచేయడం కాదు. అక్కడ సమాజంలో యెట్లా జరుగుతున్నదో చూడాలి. గిరిజనుల పెళ్లిళ్లలో ఒక పెద్ద రౌండ్ చేస్తారు. ఆ రౌండ్‌వేసిన తరువాత, వయసు పిల్లలూ, వయసు పిల్లగాళ్ళూ ఒకటిరెండు గంటలు డాన్సు చేస్తారు. ఆ తరువాత యెవరికి యిష్టమొచ్చినవారిని వారు తీసుకుపోతారు. పెళ్ళి అయిపోయింది. బంతిపూలదండలు వేయాలి, హారాలు వేయాలి, రిజిస్టరులో సంతకము చెయ్యాలి అనేటటువంటివన్నీ ఆస్థులదగ్గర వచ్చినవి తప్ప—సమాజంలో యీనాడు అంతకంటే గొప్పవారు వున్నారు. ఆ మారేజెస్‌ను మారేజెస్‌కాదు అని యెవరూ అనలేరు. అయితే మనం యిక్కడ ఒక చట్టం చేస్తున్నాం. కాబట్టి ఆ చట్టం ఒక్క హిందూ మతస్థులకు సంబంధించినదే యెందుకు అయివుండాలి? అమెండుమెంట్ తీసుకువస్తున్నప్పుడు హిందూమారేజ్ అక్టుకు మాత్రమే సంబంధించి యెందుకు వుండాలి?

(Mr. Deputy Speaker in the Chair)

మీకు తెలుసు. వరంగల్లు జిల్లాలో కోక, రవిక కడితే పెళ్ళి అవుతుంది. కోక, రవిక కట్టడమే కాదు, అయిదు పుడకలు పెడితే అవుతుంది. అది సమాజంలో వున్న నీతి, ఎగ్రిమెంటుకు సంబంధించినటువంటిది. అందువలన భారతదేశంలో వున్నటువంటి అన్ని మతాలవారికీ సంబంధించి, వారివారి చట్టాలకు సంబంధించి అమెండ్‌మెంటు వావిలాల గోపాలకృష్ణయ్యగారు తీసుకువస్తే బాగుండేది. ఎవరికీ అందుకు అభ్యంతరం వుండేదికాదు. ఇంక మనము ఏ చట్టంచేసినా, ఏ అమెండ్‌మెంటు తీసుకువచ్చినా అది యెంతవరకు ఆచరణ సాధ్యం? అనే విషయం ఆలోచించాలి. ఇవాళ తమపిల్లలపై యెన్నో ఆశలు పెట్టుకొని కాలేజీలకు పంపి, చదువుసంధ్యలు చెప్పించుకుంటూ వారిపై యెన్నోఆశలు పెట్టుకున్న తలితండ్రులు వున్నారు. బలవంతంగా వారిని తీసికెళ్ళి పూల హారాలువేసి, ఒక ఫోటోగ్రాఫర్‌ని తీసికెళ్ళి ఫోటోతీసి అది విట్‌నెస్ అంటే యెట్లా?

ఆ అమ్మాయికి ఆపెళ్ళి యిష్టంవుండకపోవచ్చును. కాని దండలు వేసుకొని ఫోటోదిగాము కాబట్టి మనకు పెళ్ళిఅయిపోయింది. నువ్వు నాతోనే వుండాలి అని అంటే ఏమిచెయ్యాలి? ఇటువంటి బలవంతపు పెళ్ళిళ్లు జరగవని చెప్పడానికి అవకాశం లేదు. అందువలన దీనిని కేవలం హిందూ మారేజెస్ ఆక్టుకు సంబంధించిమాత్రమే—యీ అమెండ్మెంటును తీసుకురావడం బాగుండలేదు. అందువలన దీనిని వారు విరమించుకోవాలని నేను మనవి జేస్తున్నారు. రెండవది—యెవరి ప్రోద్బలంవలన యింకొకరు మాట్లాడతారని వారు అనుకోకూడదు. అటువంటి అభిప్రాయంగనుక వారికిగనుక వుంటే వారు దానిని మార్చు కోవాలని మనవిజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, ముందుగా ఒక విషయము మనవి జేయాలి. ఇప్పుడు నేను యెవరుచెప్పిన అభిప్రాయాలను ఖండించడానికి తయారుగా లేను; ఆ అవసరం కూడా లేదు. ఎందుకంటే—వివాహము అనేది సమాజంలో చాలా ప్రధానమైన సమస్య. అయితే యీ అమెండ్మెంటు యీ వివాహవ్యవస్థను తలక్రిందులు చేయడానికి వచ్చిందా? లేక ప్రత్యామ్నాయంగా తీసుకురాబడిందా? అనేది ఆలోచించాలి. రెండవది—ఎవరో దారినబోతూ దండలు వేసుకొని, సినిమాలో దండలు వేసుకొన్నవానికి కూడా మారేజ్ అయినదనే రికగ్నిషన్ యివ్వాలని వావిలాల చెబుతున్నాడు అని కొందరు అనుకుంటున్నట్లుగా వున్నది. నేను వివాహ వ్యవస్థను గూర్చి అంత తేలికగా ఆలో చించడం లేదు. ఈ బిల్లుయొక్క ఉద్దేశ మేమంటే—సమాజం మారుతున్నప్పుడు అనేక మయిన కొత్త అలవాట్లు సమాజంలోకి వస్తున్నప్పుడు, ఆ కొత్త అలవాట్లలో వుండే ప్రయోజనంయొక్క ప్రభావం సమాజంపై వుంటుంది. ఆ ప్రభావం మాత్రం వారియొక్క సంతతికి నష్టంకలిగించేదిగా పరిగణించకూడదు.

ఇప్పుడు కొంతమంది గౌరవసభ్యులు ఒక్క హిందూసమాజానికి సంబంధించి యీ బిల్లు యెందుకు అంటున్నారు. కాని భారతదేశంలో మనం వద్దన్నా కద్దన్నా యీనాడు కొన్ని మతాలనేవి ఉన్నాయి. వారికి కొన్ని శాసనాలున్నాయి. వాటి నిప్పుడు మనము కాదనలేము. ఈనా డేయువకుడయినా యీ మతాలకూ, కులాలకూ, శాసనాలకు విపరీతంగా అతీతంగా వుంటానంటే కూడా సమాజం ఉండనీయదు. నీవు ఫలాన కులంలో పుట్టావు, నీది ఫలాన కులం అనిచెప్పడం, నాకు ఏ కులమూ కాదు, మానవకులం అంటేకూడా నీవు కాకపోయినా నీ నాయన పుట్టాడు కాబట్టి నీది ఫలానకులం అని నిర్ధారించడం జరుగు తున్నది. ఆంధ్రదేశములో కొందరు మహానుభావులు ఉన్నతమైన ఆశయాలతో వివాహాలు ప్రారంభించారు. మనం యీ శాసనాలను చేతిలో పెట్టుకొని, యిదిగో దీనిప్రకారం నీ గొంతుక కోస్తానంటే కూడా నేను అంగీకరించడానికి సిద్ధంగాలేను. హిందూమతంలో వుండి దేవునిమీద నమ్మకంలేని నాస్తికునికి జరిగే వివాహంకూడా హిందూమతం క్రిందకే వస్తుంది. అతనికి హిందూమారేజెస్ యాక్టు వర్తిస్తుంది.

శ్రీ ఎ. మాధవరావు:— నాస్తికులు ఒక్క హిందూమతంలోనేకాదు—ఎక్కువ మంది హిందూమతంలోనే వున్నారనుకోండి. కానీ ఆ నాస్తికుల పిల్లలను...

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మాధవరావుగారికి యింత బాధ యెందుకో అర్థం కావడంలేదు. క్రైస్తవమతంలో క్రీస్తుగా వున్నవారు అనేమాట వినకుండా బ్రతికితే—పాతకాలంలో లూధర్ వ్యతిరేకించాడు...

శ్రీ ఎ. మాధవరావు:— విశాఖపట్టణంలో ఒక వకీలుకు హిందూ మారేజెస్ యాక్టు ప్రకారం రెండవ వివాహం చేసుకోడానికి వీలులేకపోతే అతను ముస్లింగా మారి వివాహం చేసుకున్నాడు. ఇతర మతాలవారి సంగతి యేమిటి ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఆ మతములో నాస్తికులు వుంటే వారి వ్యవహారం వారు చూచుకుంటారు. ఈమధ్య మన ఎదురుగుండా జరిగిన పెళ్ళి చూశాము. నాగిరెడ్డిగారు కూతురు వివాహం చేశారు. మనమంతా వెళ్ళాము. బ్రహ్మానందరెడ్డిగారూ, సంజీవరెడ్డిగారూ సంతకం చేసివచ్చారు. ఆ వివాహం ద్వారా వారికి పిల్లలుపుట్టితే యీ ఆస్థి వారిదికాదు, వారికి చెల్లదు అంటే కోర్టులో తగాదా వస్తుంది. సమాజంలో గౌరవంగా బ్రతకదలచుకున్నవారికే దానివలన యిబ్బంది వస్తుంది. కోర్టులలో మేమేమీ చేయలేము. చట్టానికి వ్యతిరేకమని వ్యతిరేకంగా డిక్రీ యిచ్చామంటారు. అటువంటివాటి విషయంలో వదలుకొనవలసినదేనా ? మదరాసులోగాని, యిక్కడగాని, కొన్ని ఎసోసియేషన్సుకాని కొన్ని మారేజస్ చేయడం జరిగింది. కాంట్రాక్టు లేకుండానే యిద్దరూ లేచిపోయి యెక్కడయినా వుంటే యెవ్వరూ యేమీ చేయలేరు. కాని, నిజాయితీగా వుండి సమాజంలోనే వుంటూ ఒక మాటపట్టింపుకోసం వున్నవారికే చిక్కువస్తున్నది. పదిమందికి పదిరూపాయ లిచ్చి అందరిచేతా ఫలానా పెళ్ళికి మేము హాజరయ్యామంటే కోర్టులో అది చెల్లిపోతుంది. పెళ్ళిచేసుకున్న భార్యాభర్తలకు వ్యతిరేకంగా హైకోర్టులో తీర్మానం వచ్చినప్పుడు వారి బిడ్డలకు కాకపోయినా, ఆ తరువాత వారి బిడ్డలకు యిబ్బంది వచ్చింది. రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు యివ్వడానికి హక్కువున్నదా అంటున్నారు. రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో చేస్తే చెల్లదని హైకోర్టు చెబితే, చెల్లుతుందని సుప్రీంకోర్టు చెప్పినవి కూడా ఉన్నాయి.

శ్రీ ఎ. మాధవరావు:— ఈ బిల్లుకు రిట్రాస్పెక్టివ్ యిచ్చేటట్లు చేయమనండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మాధవరావుగారు అస్తమానం జోక్యంచేసుకొని మాట్లాడుతున్నారు. దీనిమీద ఎక్స్ట్రా ఆర్డినరీగా డిస్కషన్ జరగడం నాకు సంతోషమే. దీనిని అందరూ ఒప్పుకొంటే వారందరికీ గౌరవం యిచ్చినట్లు వుంటుందని చెబుతున్నాను. రాఘవులుగారు సంతకాలన్నారు. సంతకాలు బ్రహ్మానందరెడ్డిగారు చేయవచ్చు. నేను చేయవచ్చు. కానీ యీ మారేజస్‌లో సంతకాలుచేసే పెద్ద మనుషులను కూడా తీసితెచ్చుకుంటారు. ప్రిన్సిపుల్స్ ప్రకారం మర్యాదగా బ్రతకాలనుకొంటున్న వాళ్ళకు యిబ్బంది కలుగుతోంది. నీవు హిందూమతంలో పుట్టినావు, బయటకు పోతే యిబ్బంది వస్తుంది అంటున్నారు. ఇదివరకు చేసుకున్న వివాహాలకు అభ్యంతరంలేదు. వాటికి యాబ్సల్యూట్ అధికారాలున్నాయి. వీటిని కూడా అంగీకరించమని చెబుతున్నాను కాని మరేమీలేదు. ఇది ఎడిషనేకాని ఆల్టర్నేటివు కాదని మనవిచేస్తూ యీ బిల్లు మొదటి రీడింగుకు సభవారు అంగీకరించాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker :— The question is :

"That the Hindu Marriages (Andhra Pradesh Amendment) Bill, 1970 be read a first time."

The motion was adopted.

Sri Vavilala Gopalakrishnaiah :— Sir, I beg to move "That the Hindu Marriages (Andhra Pradesh Amendment) Bill, 1970 be read a second time."

Mr. Deputy Speaker :— Motion moved.

శ్రీ ఎ. భగవంతరావు:- అధ్యక్షా, ఈ బిల్లుమీద చాలామంది సభ్యులు మాట్లాడగా విన్నాం. ఈ అభిప్రాయాలన్నీ రియల్‌గా ఎసెస్ చేసుకుంటే యీ సంఘంలో రెలిజియన్ మీద, సెంటిమెంట్సుమీద, సోషియోలాజికల్‌గా వుండే రిలేషన్సుమీద యీ బిల్లుప్రభావం ఏదో ఒకవిధంగా పడకపోదనేది అర్థమవుతోంది. రాఘవులుగారివంటి పెద్దలు, మాధవ రావుగారివంటి లీగల్ ఎక్స్‌పర్ట్సు వారివారి అభిప్రాయాలు తెలిపినతరువాత గ్రహించు కుంటున్న దేమంటే—దీనిని పబ్లిక్ ఒపినియన్‌కు పంపించి, వారి అభిప్రాయాలనూ, యిక్కడ వచ్చిన అభిప్రాయాలను సమన్వయం చేసుకొని ఒక మంచి పెరస్పెక్టివ్‌లో అర్థంచేసుకొని సరైన ధోరణిలో చేయడానికి బాగుంటుందనేది ప్రభుత్వ అభిప్రాయం. తరువాత, రాజ్యాంగరీత్యా యిది కంకరెంటు లిస్టులోకి వచ్చింది కాబట్టి దీనిమీద సెంట్రల్ గవర్నమెంటు అభిప్రాయం కూడా సేకరించవలసిన అవసరం రాష్ట్రప్రభుత్వానికి వున్నది. ఈ రెండు విషయాల దృష్ట్యా సమయంకోసం ఈ బిల్లును పబ్లిక్ ఒపినియన్‌కు పెట్టడం మంచిదని ప్రభుత్వం భావిస్తోంది.

Sri A. Bhagawantha Rao:–Sir, I beg to move "That The Hindu Marriages (Andhra Pradesh Amendment) Bill, 1970, be circulated for purposes of eliciting public opinion".

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మంత్రిగారు చెప్పినదానిమీద ఆరునెలల లోగా ప్రజాభిప్రాయం తెలుకోడానికి నేను ఒప్పుకొంటున్నాను. ఫలాన తేదీ లోపల అని ఒక తారీకు కూడా ఫిక్స్‌చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker :— Amendment moved 'The question is :

"That the Hindu Marriages (Andhra Pradesh Amendment) Bill, 1970 be circulated for purposes of eliciting public opinion thereon within six months from to-day (4–12–70)."

The motion was adopted.

## THE ANDHRA UNIVERSITY CAMPUS TOWNSHIP BILL, 1970

Sri Vavilala Gopalakrishnaiah :— Sir, I beg leave of the House to introduce the Andhra University Campus Township Bill, 1970.

Mr. Deputy Speaker :— Motion moved.

The question is : "That leave be granted to introduce the Andhra University Campus Township Bill, 1970."

The motion was adopted and leave granted.

## THE ANDHRA PRADESH REPRESENTATION OF EMPLOYEES IN THE MANAGEMENT BILL, 1970

Sri Badri Vishal Pitti:— Sir, I beg leave of the House to introduce the Andhra Pradesh Representation of Employees in the Management Bill, 1970.

Mr. Deputy Speaker :— Motion moved.

The que stion is :

"That leave be granted to introdude the Andhra Pradesh Reeprsentation of Employees in the Management Bill, 1970."

The motion was adopted and leave granted.

## FURTHER CONSIDERATION OF THE NON-OFFICIAL RESOLUTION MOVED BY SRI VAVILALA GOPALA-KRISHNAYYA ON 27TH NOVEMBER, 1970.

Mr. Deputy Speaker :— Mr. Vavilala Gopalakrishnayya may continue his speech.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, ఈ తీర్మానం తమముందు క్రిందటి తడవ వచ్చింది. కొన్ని విషయాలు చెప్పాను. ఇప్పుడు కొద్ది విషయాలుచెప్పి మిత్రులు మాట్లాడడానికి అవకాశం యిస్తాను. ఇండియాకు కేబినెట్ మిషన్ వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వానికి ఏపి అధికారాలుండాలని అన్నారో వాటిని అప్పుడు ఒప్పుకున్నారు. ఆచరణలో మరొక విధంగా త్రిప్పుకున్నారు. దేశంలో జరుగుతున్న పరిణామాలు గురించి గజేంద్ర గడ్కర్‌గారు ఒకమాట అన్నారు. It is now that real democracy starts working in the country after 1967 elections. Now is the time to see that the real federal system of Government is in action. అని చెప్పారు. ఫెడరల్ గవర్నమెంటు గురించి రాజేంద్రప్రసాదుగారు కూడా ఇసెన్‌హోవరుగారు వచ్చినప్పుడు డిన్నర్ ఇచ్చి అందులో ఈ మాట చెప్పారు. We have Mr. President much in common in our aims and ideals. Like yours, ours is a democratic country, a Federation and a Republic. అన్నాడు. అప్పటినుండి మన వ్యవస్థ ఫెడరల్ రిపబ్లిక్‌గానే నడుస్తోంది. ఆగస్టు 1వ తారీఖు అరవింద ఘోషుగారి జన్మదినం. ఆయన ఆంధ్ర యూనివర్శిటీకి కాన్వకేషను ఎడ్రస్ పంపుతూ భారతదేశంలో ఉపజాతు లున్నాయి. ఇదివరకు అవన్నీ సప్రెస్ అయినాయి. ఇంగ్లీషువారిని త్రోసివేసిన తరువాత వారిలో ఐకమత్యం కలిగింది. స్వతంత్రం వచ్చిన తరువాత వారికి స్వయం పరిపాలన యిచ్చి దేశంమొత్తం ఒక యునైటెడ్ స్టేట్సుగా ఉంటుందని వారు సెలవిచ్చారు. అదే మనము యీనాడు అడుగుతున్నాము. ప్లానింగ్‌వచ్చిన తరువాత వచ్చిన ఇబ్బందులు మనకు తెలుసు. సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజ్యాంగంలో మార్పువచ్చి కేంద్రానికి నాలుగయిదు సబ్జక్టులలో—ఫారిన్ ఎఫైర్స్, డిఫెన్సు, కమ్యూనికేషన్సు వంటివి—తప్ప మిగిలినవాటిలో రాష్ట్రాలకు యెక్కువ అవకాశాలు యివ్వడం అవసరమని చెప్పారు. కాంగ్రెసు ప్రెసిడెంటుయైన తరువాత కూడా అదే అభిప్రాయాన్ని ప్రకటించారు. పన్నులవిధానము అంతా యిప్పుడు సెంట్రలైజ్ ఉంది. ఎడ్మినిస్ట్రేషను అంతా వారిచేతులలో ఉంది. రాజ్యాంగం పరిస్థితులలో యెన్నో మార్పులు వస్తున్నాయి. ఇన్ని సంవత్సరాలు ఫెడరల్ రాజ్యాంగం అయినప్పటికి ఒకేపార్టీ కాంగ్రెసుపార్టీ అన్ని చోట్ల అధికారంలో ఉండడంవలన ఆర్గనైజేషను సెంట్రల్‌గా ఉండడంవలన ఫెడరలు రాజ్యాంగం అమలులోనికి రాలేదు. ఇప్పుడు పరిస్థితి అదికాదు. కాంగ్రెసులో వచ్చిన

భేదాభిప్రాయాలు గురించి చెప్పడము నా ఉద్దేశము కాదు. కాని కాంగ్రెసులో వచ్చిన మార్పులవలన దేశములో యెన్నోమార్పులు కనిపిస్తున్నాయి. ఎంతవరకు పోతుందో చెప్పలేము కాని ఒక ఫినామినన్ చెబుతాను. ఆర్గనైజేషన్ కాంగ్రెసులో గుజరాత్ శాఖ రాష్ట్రానికి సంబంధించిన పార్టీగానే ఉండిపోతామని అంటున్నారు. ఇదివరకు కాంగ్రెసు ఆర్గనైజేషనుకు ఇండియా మొత్తముమీద కేంద్రప్రభుత్వము నడపగలిగే స్థితి ఉండేది. రెండుగా కాగానే ఏ ఒక్కరికి ఆస్థితి లేకుండాపోయింది. ఈ పరిస్థితులలో కేంద్రానికి కొన్ని పవర్సు ఖచ్చితంగా ఉండి మిగతా అధికారాలు రాష్ట్రాలకు యిస్తే రాష్ట్రాలు నిర్వహించుకుంటాయి. ఎన్ని అభిప్రాయభేదాలు ఉన్నప్పటికి చైనాకాని, పాకిస్థానుకాని దండెత్తినప్పుడు దేశంఅంతా ఒక్క మనిషిగా నిలబడిన సంగతి మనకు తెలుసు. అందువలన నాలుగయిదు అంశాలలో కేంద్రం అధికారం పరిమితం కావడము అన్నివిధాలా మంచిదని మనవిచేస్తున్నాను. అమెరికా మొట్టమొదట వివిధ రాష్ట్రాలకు సంబంధించినది. సెంట్రల్ గవర్నమెంటు లేదు. వారు ప్రియాంబుల్‌లో ఏమని వ్రాసుకున్నారంటే We the people of United States in order to form a more pcrfect Union establish justice, ensure democracy, tranquility, provide for the common defence, promote the general welfare and secure the blessings of liberty to ourselves and our prosperity do ordain and establish this Constitution for the U. S. A. అన్నారు. మనం కూడా భారత దేశప్రజలు నిర్ణయించుకొన్న రాజ్యాంగం అన్నాము. సోవియట్ యూనియన్ రాజ్యాంగంలో రాష్ట్రాలకు విడిపోవడానికి హక్కు ఉంది. క్యూబావంటి చిన్నదేశంలో ఫెడరల్ గవర్నమెంటు ఉంది. మలేషియాలో ఫెడరల్ వ్యవస్థ ఉంది. ఫిజీలోకూడ ఫెడరల్ పద్ధతి ఉండాలని ఆలోచిస్తున్నారు. కెనడా, ఆస్ట్రేలియా ఫెడరల్ రాజ్యాంగాలే. దక్షిణ ఆఫ్రికాలో అయిదారు రాజ్యాలకు ఫెడరల్ రాజ్యాంగమే. మనము ఇప్పుడు డెవలప్‌మెంట్ ఎకానమీలో ఉన్నాం. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రానికి ఆర్థికవిలువ లున్నాయి. వాటిని సరిచేయడం యిదివరకుమాదిరి యిప్పుడు చేయలేరు. ఎన్నో అవకాశాలు, పద్ధతులు మారుతున్నాయి. కేంద్రప్రభుత్వం ఒకేపద్ధతిగా ఉండడానికి లేదు. ఒక్కొక్కచోట సేల్సుటాక్సు ఒక పద్ధతిగా ఉంది. ఒకచోట అగ్రికల్చరు ఇన్‌కం టాక్సు వేస్తే మరొకచోట కాదంటున్నారు. అందువలన సెంట్రలైజ్‌డు టాక్సు స్ట్రక్చరు ఉండడానికి లేదు. ఇవన్నీచూస్తే మనము ఫెడరల్ గవర్నమెంటుగానే ఉండవలసివుంది. 1942 ఆగస్టు నెలలో చేసిన క్విట్ ఇండియా తీర్మానము పెద్ద తీర్మానం. అందులో "This Constitution according to the Congress view should be a Federal one with a large measure of autonomy for the federating units and residuary powers vesting in these units" అని ఉంది. అందువలన దీనిని ప్రాతిపదికగా తీసుకొని చేయాలి. ఎక్కువ అధికారాలు రాష్ట్రాలకు యిచ్చేసి యింటిగ్రిటికి కావలసినవి వారిదగ్గర పెట్టుకుంటే అందరము కలిసి ఏకగ్రీవంగా ఉండవచ్చు. చిన్నచిన్న ఫ్రిక్షన్సు రాకుండా పర్‌క్యాపిటా యిన్‌కం యెక్కువ చేసుకొనడానికి ఎకనామిక్ కండిషన్సు మార్పుచేసుకొని అందరి సృజనాత్మకశక్తి పెంపొందించుకుని శ్రీ అరబిందో ఘోష్‌గారు అన్నట్లు యూనిటీలో భారతదేశ శ్రేయస్సు యిమిడిఉందిగాని యూనిఫార్మిటీలో కాదు. విభిన్నత్వంలో ఐక్యత సాధించవలసిన అవసరం ఉంది. మనమందరం ఏకం కావాలని

కోరుతూ తీర్మానాన్ని మళ్ళీ చదివి వినిపిస్తాను. This Assembly recommends to the Government to impress upon the Government of India the need to amend the Constitution so as to confine foreign affairs, Defence, Communications, Planning and its co-ordination at States to the Centre and to greatly enlarge the State list to ensure Federal structure and real democracy. దీనిని అందరూ అంగీకరించాలని అందరూ బలపరచాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి):— అధ్యక్షా, ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ప్రప్రథమంగా సైక్లోస్టైయిల్ చేసినదానిలో సెమికోలన్ పెట్టినదానిలో అర్థం విభిన్నంగా రావచ్చునని తమదృష్టికి తెస్తున్నాను. "This Assembly recommends to the Government to impress upon the Government of India the need to amend the Constitution so as to confine foreign affairs, Defence, Communications, Planning and its co-ordination at States;..."

Here, at the end of the word States, there is a semi-colon. Instead of a semi-colon; after the words 'to the centre', immediately following, అక్కడ కూడా కామా పెట్టిఉంటే బాగుండును. and to greatly enlarge the State list to ensure Federal Structure and Real Democracy. అధ్యక్షా, సెంటర్ స్టేటు రిలేషన్‌షిప్ గురించి యీనాడు దేశంలో చాలామంది రాజకీయ వేత్తలే కాకుండా అందరికీయిది ఒక ప్రాథమిక ధ్యేయంగా తయారయినది. దీన్నిగురించి అనేక రంగాలలో వ్యాఖ్యానం జరుగుచున్నది. ఇప్పుడు బ్రయిస్ చెప్పినట్లు ఫెడరలిజంకు మూడు యిన్‌గ్రిడియంట్సు ఉండవలసిన పరిస్థితి ఉంది. ఫెడరేటింగు స్టేట్స్, సుప్రీం జుడీషియర్, సుప్రీమసీ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్ అవసరం ఉంది. మన గోపాలకృష్ణయ్య గారు చెప్పినట్లు ప్రపంచం అంతటా ఫెడరల్ స్ట్రక్చర్‌తో గవర్నమెంటు స్వభావం ఉంది. యూనిటరీ స్టేటు అనేది ఒక ఇంగ్లండులోనే ఉన్నదని చెప్పుకోవలసిన అగత్యం ఉంది. స్టేట్సు ఆటోనమస్‌గా ఉండడానికి ప్రయత్నించడం, మాకు యింకా పవర్సు కావాలని కోరడం చాలా బాగుంది. స్టేట్సు తమతమ స్టేట్సులో బ్యాక్‌వర్డునెస్‌ను తొలగించాలంటే తప్పకుండా స్టేటుకి చాలా ప్రాముఖ్యత యివ్వాలి. నేషన్ వైడ్‌గా దానిని రూపొందించితే దానిక్రింద ఏదయినా కార్యక్రమాలు నేషన్‌వైడ్‌గా చేసుకోవచ్చు. స్టేట్సుకు వారి సబ్జక్ట్సులో ఏతొందరా లేకుండా ఆటోనమి యివ్వడం మంచిదని నేను మనవిచేస్తున్నాను. ఇప్పుడు దీనిలో పొందుపరిచిన కమ్యూనికేషన్సు, ఫారిన్ ఎఫేయిర్స్, డిఫెన్సు ప్లానింగు అండ్ యిట్స్ కోఆర్డినేషన్ స్టేట్సుకు యివ్వకుండా సెంటర్ లిస్టులో ఉంచుకోవచ్చు. కాన్‌స్టిట్యూషను మూడు లిస్టులు ప్రొపోజు చేసినది. యూనియన్ లిస్టు, స్టేటు లిస్టు, కంకరెంటులిస్టు. డిఫెన్సు, ఫారిన్ ఎఫెయిర్స్, కమ్యూనికేషన్సు అటువంటివి సెంటరు పెట్టుకున్నా హెల్తు, ఎడ్యుకేషను, బోర్డరు సమస్యలు యిలాంటివి స్టేటుకే ఉంటే స్టేట్సు మీటింగ్సుకి వారి ప్రతినిధులను పంపించుకుంటారు, డిస్కస్ చేసుకుంటారు. చేసుకొని థ్రాష్ ఔట్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు ప్రెజెంట్ ట్రెండ్ ఎట్లా ఉంది అంటే I also strongly feel that there is need for several States in the country. ఎవరయినా స్టేటు కావాలని ముందుకు వస్తున్నారంటే స్టేటు యిచ్చేసినా ఫరవాలేదు. వారి సమస్యలను వారు పరిష్కరించుకొని నేషనల్ డెవలప్

మెంట్ కౌన్సిలులో యెక్కువ ప్రాతినిధ్యం ఉండడానికి అవకాశం ఉంటుంది. అట్లాగే సెంటరులో కూడా లోగడ చూసిన చరిత్రనుబట్టి చూస్తే ఉత్తరాదివారే యెక్కువ పై 10 మినిస్టరే అయే అవకాశాలున్నాయి. దక్షిణాదివారికి ప్రయిమినిస్టర్‌షిప్ నాయకత్వము వహించడానికి అవకాశం లేకుండా పోతున్నదంటే ఉత్తరాదివారికి యెక్కువ స్టేట్సు ఉండడం దక్షిణాదివారికి స్టేట్స్ లేకుండాపోవడము దీనివల్లనే జరుగుతున్నదని సాహసించి చెబుతున్నాను. కాబట్టి స్టేట్స్ యెన్ని రాగలిగితే అంత మంచిదేమో. ఇప్పుడు అమెరికాలో 48 స్టేట్సు యెన్నో ఉన్నాయి. ఇంకా ఒకటిరెండు వచ్చే పరిస్థితి ఉన్నా కలుపుకొనడానికి అవకాశాలు చూస్తున్నారు. అట్లాగే మనం కూడా అనేక స్టేట్స్ వచ్చేదానికి అవకాశం ఉన్నప్పుడు దానిని మాత్రం విభిన్నంగా చేయడము మంచిదికాదని చెబుతున్నాను. తరువాత సెంటర్ స్టేటు రిలేషన్‌షిప్స్‌లో కొన్ని యింపార్టెంటు పాయింట్స్ ఉన్నాయి. Even if the subject is in the State list, such as agriculture and education, ఇంటర్‌స్టేట్ రిలేషన్‌షిప్స్ విస్తృతంగా చర్చించడానికి అవకాశము యెక్కువగా స్టేట్స్‌కు యివ్వవలసిన పరిస్థితి ఉంది. ఫెడరల్ స్ట్రక్చర్‌లో సెంటర్ స్టేటుకు అనుబంధమయిన విషయాలు యెన్నో ఉంటాయి. వాటిని గురించి మాట్లాడడానికి నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్సుగాని సెంటర్‌లో అనేక సమస్యలు ఉత్పన్నం అయినప్పుడు బోర్డరు తగాదాలను గురించి మాట్లాడుకోడానికి సెంటరు పిలిపించినప్పుడు పోయి అక్కడ అవన్నీ పరిష్కరించుకోవచ్చు. అయితే దేశం మొత్తంమీద ఉండే ప్రాబ్లెం యేమిటంటే యిరాడికేషన్ ఆఫ్ పావర్టీ. దీన్ని గురించి సెంటరుకు కూడా యెంతయినా బాధ్యత ఉంది.

Sri K. Brahmananda Reddy:— Will discussion on this resolution be continued on the next-official day?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మాట్లాడే గౌరవసభ్యులు యెక్కువ ఉంటే కంటిన్యూ అవుతుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— మాట్లాడేవారు లేకుండా ఎట్లా? I just want to know. This is a fairly important matter. I will have also to speak on the matter. అందుకని ఊరికే భోజనానికి పోతే రిజల్యూషను పాసుచేసుకుందామనుకుంటున్నారేమో.

శ్రీ సి. వి. కె. రావు:— మీరు వెళ్ళిరండి మేము డిస్కసు చేసుకుంటాం.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— మన ఈశ్వరరెడ్డిగారు రిజల్యూషను వదలిపెట్టి ఏదో మాట్లాడారు. రిజల్యూషను మరచిపోయి వేరే కథలో పడ్డారు. మనము సౌత్‌లో స్టేట్సు యెక్కువ అయితే నార్తులో యెక్కువ చేసుకోలేరా? ఏమిటా ఆర్గ్యుమెంటు? అది అట్లా ఉండనీయండి. దాని సంగతిలోకి యిప్పుడు యెందుకు? దిసీజ్ యాన్ యింపార్టెంట్ మ్యాటర్, సర్. దీనిలో కొంత డిటైల్స్‌లోకి పోయి మాట్లాడవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. My only submission is, this is an important matter. Therefore, some study of it has got to be made. సెంటర్ స్టేటు రిలేషన్స్ గురించి అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ రిపోర్టు ఉంది. మనకు పార్లమెంటరీ డెమొ

క్రసీ పనికిరాదు. ప్రెసిడెన్షియల్ సిస్టం కావాలని కొంతమంది ఈమధ్య ఉపన్యాసాలలో చెప్పారు. అది వేరే కారణాలవలన వచ్చినదనుకోండి. కంకరెంటు లిస్టులో యేమి ఉంది? సెంట్రల్ లిస్టులలో యేమి వుండనేది కొంత ఆలోచించవలసిన అవసరము ఉంది. Merely to be guided generally by the proposition that the States should have more elasticity—probably that everybody will agree. యూనిటీ ఆఫ్ ది కంట్రీ, జనరల్ ప్లానింగ్‌లో కోఆర్డినేషన్ వేరే విషయాలను మనస్సులో పెట్టుకొని మాట్లాడవలసి ఉంటుంది. Comparison merely of some other countries, or federal structure along with certain other things, therefore, I am submitting to you, Sir, we have got also next Friday. It should not look as though it is a resolution which is accepted or negatived in almost a formal manner కొంత రియల్ డిస్కషన్ జరగాలని మనవిచేస్తున్నాను.

Sri B. Ratnasabhapathy:— I agree with the Chief Minister that this is a very important matter and discussion can be continued on next Friday also.........మీరు అనుమతియిస్తే దీనిచర్చను ఆపి వచ్చే శుక్రవారము కంటిన్యూ చేస్తే బాగుంటుంది. ఇప్పుడు నెక్స్టు ఐటం తీసుకొంటే బాగుంటుందేమో అధ్యక్షా.

Mr. Deputy Speaker:— As it is, it can go on. We cannot change the order.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి:— సెంటర్ స్టేటు కోఆర్డినేషను విషయము చెబుతున్నపుడు నన్ను ఆపారు. సెంటరు స్టేటు ఇంటర్ డిపెండెంటుగా వుండవలసిన అవసరము ఉంది. స్టేట్సు ఫైనాన్షియల్‌గా స్ట్రాంగ్ కావలసిన అవసరము యెంతయినా వుంది. వారి ఆర్థిక విధానమును వారు పెట్టుకొనేదానికి అవకాశము ఉంటే మంచిదని మనవిచేస్తున్నాను. ఒరిస్సాలో స్వతంత్రపార్టీ ప్రభుత్వము వుంది. వారు లాండ్ రెవిన్యూను రద్దుచేయడము వలన లోటుబడ్జెటు వచ్చినది. ఆ లోటును భర్తీచేసేదానికి వారుచేసిన కార్యక్రమాలు యేమిటనేది ఆలోచించాలి. మద్యనిషేధమును తీసివేయకుండా దానిద్వారా వచ్చిన ఆదాయముతో వారు చాలవరకు లోటు బడ్జెటును పూరించుకొన్నారు. సెంట్రల్ గవర్నమెంటు పక్షపాతవైఖరి అవలంభించకుండా అన్ని స్టేట్స్‌ని ఒకేమాదిరి చూస్తూ వారికి రావలసిన వాటాధనమును యివ్వవలసిన అవసరము యెంతయినా వుంది. కొన్ని స్టేట్స్‌కి ఒకరకమైన వైఖరి, మరికొన్ని స్టేట్స్‌కి మరొక వైఖరి చూపించడము మంచిదికాదు. నాన్ కాంగ్రెసు ప్రభుత్వాలు వున్నవనే కారణముచే యింకొక వైఖరి చూపించడము మంచిదికాదు. కాన్స్టిట్యూషన్ రూపొందించిన ప్రకారము ఫైనాన్స్ కమిషన్స్ ఏర్పడినవి. వారుచెప్పిన సజెషన్స్ ప్రకారము స్టేటుకు రావలసిన వాటాను స్టేట్సుకు యివ్వవలసిన బాధ్యత కేంద్రముమీద వుంది. సెంటర్ స్టేటు రిలేషన్‌షిప్ విషయములో ప్రధాన మంత్రి వైఖరి కొంత విచిత్రముగా వుంటున్నది. మద్రాసు ప్రభుత్వ సపోర్టు కేంద్రానికి వుండడమువలన వారికి కావలసిన ధనాన్ని యివ్వడము జరుగుతున్నది అని సాహసించి చెప్పకతప్పదు. స్టీలు ప్లాంటు యాజిటేషన్ టైములో చూపిన సవతితల్లి ప్రేమను ఖండించవలసిన అవసరము యెంతయినా వున్నది. స్టేట్స్‌కి కావలసిన అటోనమిని

యివ్వడము అవసరము. ద్రవిడ మున్నేత్ర కజగం మద్రాసు స్టేటుకు సెపరేట్ పతాకము వుండాలని ఆందోళన చేయడము జరిగింది. దానిని నేను సమర్థించడములేదు కాని స్టేట్స్‌కివున్న పవర్స్‌లో నిర్ణయాలు తీసుకొనే వైఖరిని కేంద్రము ఖాతరుచేయవలసిన పని ఉంది. పక్షపాత వైఖరి లేకుండా ఆమోదయోగ్యముగా చేయవలసి ఉంటుంది, ముఖ్య మంత్రుల సమావేశాలు ఢిల్లీలో జరుగుతూ ఉంటాయి. ఆయా ముఖ్యమంత్రులు వారివారి రిక్వెస్టు ప్లేస్ చేస్తారు. నేషనల్ డెవలప్‌మెంటు మీటింగ్సు జరుగుతూ ఉంటాయి. అక్కడ మన ప్రతినిధులు మాట్లాడే అవకాశము ఉంది. కేంద్రము సమర్థవంతముగా, అమోదయోగ్యముగా చేస్తే బాగుంటుంది. యూనిటరీ గవర్నమెంటుకు దారి తీస్తుందా, లేక ఫెడరల్ గవర్నమెంటుకు దారితీస్తుందా అనే పరిస్థితు లున్నవి. మోర్ ఫెడరల్ దేన్ యూనిటరీ సిస్టం అని కొందరు కాన్‌స్టిట్యూషనల్ ఎక్స్‌పర్ట్సు అంటున్నారు. సెత ల్వాడ్ వంటి జూరిస్టుసు మోర్ యూనిటరీ దేన్ ఫెడరల్ అని చెబుతున్నారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు ఆస్ట్రేలియా, కెనడా, అమెరికా, కెనడా, అమెరికావంటి దేశాలు ఫెడరల్ విధానమును రూపొందించుకొన్నవి. మనదేశము కూడ ఫెడరల్ వ్యవస్థను పునరుద్ధరణ చేస్తూ, స్టేట్స్‌కు కావలసిన అటోనమిని యిచ్చి ఫారిన్ ఎఫైర్స్, కమ్యూనికేషన్స్, డిఫెన్సు యివి చాల ముఖ్యము కాబట్టి వాటిని కేంద్రము వుంచుకొని శేసు లిస్టులో విషయాలలో స్టేట్సుకు యెక్కువ ప్రాతినిధ్యము యివ్వాలని మనవి చేస్తున్నాను. ఇక బార్డనుసమస్య ఉంది. మైసూరు, మహారాష్ట్ర బార్డర్ సమస్య. మనకు హోసూరు సమస్య పెద్ద సమస్యగా తయారయినవి. ఎట్లా పరిష్కారము చేయాలనేదానికి తర్జనభర్జనలు జరిగినవి. ఈ బార్డర్ సమస్యలను సెటిల్‌చేసే బాధ్యత కేంద్రముపైన వున్నదని మనవిచేస్తున్నాను. కేంద్రము యెక్కువ పవర్సుని పెట్టుకొనకుండా, పక్షపాత వైఖరి అవలంభించకుండా స్టేట్స్‌కి కావలసిన సదుపాయాలను కలిగిస్తే రీజినల్ టాలెంటును పెంపొందించేదానికి అవకాశము ఉంటుంది. స్టేటు సమస్యలను తాను పరిష్కరించుకొనే దానికి తగిన అవకాశములు ఉంటాయి. ఉన్న అర్థిక వనరులను యెక్కువ చేసుకొన డానికి అవకాశము ఉంటుంది. అందువలన నేను వావిలాల గోపాలకృష్ణయ్యగారు తెచ్చిన యీ ప్రతిపాదనను సమర్థిస్తున్నాను.

Sri C. V. K. Rao :— Mr. Deputy Speaker, Sir. This Resolution pertains to the Constitutional provisions of India. After all it is only 20 years, — 2 decades — since we have been implementing the written Constitution of India. It is only after the Second World War and after the libera-ion of this country from foreign domination, the people of this country have framed the Constitution which is meant to work for the entire administraiion of this country. We are citizens of India, wherever we may be.

Now, the whole question that is posed in this Resolution is that people residing in ccrtain parts of the country wherein legislatures exist there may be relaxation in the centralised powers of the administration of this country. Is it necessary or is not necessary is the question which one has got to answer bearing in mind this particular resolution before this House, Sir. If we peruse the Constitution, it clearly lays down that India shall be a Union of States. India is a Union of States and those States and the territories are specified.

The States may grow. The States may diminish. So the entire Constitution as such has to be looked as a whole. It is not a part. Curiously enough, where the State is concerned, is that particular State administration independent of the central administration or is it part of the central administration ? Like that, I may pose as well another question, Sir. Take the Parishad administration or district administration which comprises a particular zone in a State. Is it independent of itself or is it a part of the State or is it a part of the Union ? From that angle, I consider it is a part of the whole. A feeling and urge must develop in the citizens of this country that we are not a separate entity. We are a part of the whole. But while being a part of the whole, now as some State administrations and some State legislatures, political groups and parties are trying to put it, our powers are limited according to the Constitution and as such our powers must be enhanced as a State or as a Parishad or as a Municipality. Therefore the powers must be enhanced and necessary amendment has to be made. Is it pertinent ? Could we say that at the moment our powers are limited ? Our powers are not limited because the Preamble of the Constitution says so. I interpret that way. Our powers are not limited. The powers of an individual citizen in the country, wherever he may be, whether he is in the part of the territory or in a State according to the schedule in the Constitution, his powers are not limited. He has equal rights as anybody. When he has got equal rights, can it be said that the States have not so much rights in the Central adminrstration of this country ? In the Resolution it is said : "according to the real democracy". Where is real democracy ? I question. The trouble lies in the functioning of the entire political system. It is not making the broad Constitution function according to the fundamental rights, according to the objects of the Preamble of the Constitution. The whole trouble does not lie in the Constitutional provisions. The trouble lies in the type of men that have come into power. The Constitution is being used by a party, by a monolythic party for its own interests. Therefore for the real democracy to develop in this country, either the entire Constitutional provisions must be changed or even if the Constitution is changed, in whose hands the power lies depends the functioning of the State machinery. As such, today in whose hands the power lies? The written Constitution is all right. There is nothing wrong in the word : "Democracy". What is wrong in the whole democratic system is, in whose hands the power lies. Which is the class that rules. The Constitution as it is being exploited by a particular class. Therefore, unless and until that particular power is removed from the hands of that particular class and the power goes to the hands of the people themselves, the intention of the mover of the resolution could not be fulfilldd. Therefore for a real democracy to function, the people unfettered bp the pressure...

Mr. Deputy Speaker :— Do you advocate a party-less government ?

Sri C.V.K. Rao :— I am not advocating a party-less government. I am advocating a real party i.e. the real party of the people.

Today the party that is in power is not a party of the people. That ase my contention and as such all the troubles are arising.

Mr. Deputy Speaker :— Please define the yardstick then by which you could say that it is not a people's party.

Dr. T.S. Murthy:— What is the yardstick with which he would measure a particular party—people's party ?

Sri C.V.K. Rao :— I will give a simple example. Now there is free elections, adult franchise, one vote for one man. But who are the men, who are the people elected ? The rich men are elected. The men that are owning the means of production, the men that own factories, the men that own money are being returned to the August Bodies—legislatures. It is in microscopic minorities.

Sri J. Vengal Rao :— What about you ?

Sri C. V. K. Rao :— You know it very well. You never want me to be elected. It is only the will power of my people, the workers and it is not others that elected me. I would not have come here if the class that belongs to the hon. Deputy Chief Minister had to vote. Therefore it is the workers, it is the peasants, it is the common men against so many hurdles that have voted for us. Today why is it the democracy is functioning in the interests of these men that are owning the means of production ?

Mr. Deputy Speaker :— Mr. Rao, you may continue next time.

I am to announce to the House that the time for receipt of amendments to the Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1970, as reported by the Joint Select Committee is further. extended upto 11 a.m. tomorrow the 5th December 1970.

(The House then adjourned till half past eight of the clock on Saturday, the 5th December 1970).

The States may grow. The States may diminish. So the entire Constitution as such has to be looked as a whole. It is not a part. Curiously enough, where the State is concerned, is that particular State administration independent of the central administration or is it part of the central administration ? Like that, I may pose as well another question, Sir. Take the Parishad administration or district administration which comprises a partioular zone in a State. Is it independent of itself or is it a part of the State or is it a part of the Union ? From that angle, I consider it is a part of the whole. A feeling and urge must develop in the citizens of this country that we are not a separate entity. We are a part of the whole. But while being a part of the whole, now as some State administrations and some State legislatures, political groups and parties are trying to put it, our powers are limited according to the Constitution and as such our powers must be enhanced as a State or as a Parishad or as a Municipality. Therefore the powers must be enhanced and necessary amendment has to be made. Is it pertinent ? Could we say that at the moment our powers are limited ? Our powers are not limited because the Preamble of the Constitution says so. I interpret that way. Our powers are not limited. The powers of an individual citizen in the country, wherever he may be, whether he is in the part of the territory or in a State according to the schedule in the Constitution, his powers are not limited. He has equal rights as anybody. When he has got equal rights, can it be said that the States have not so much rights in the Central adminrstration of this country ? In the Resolution it is said : "according to the real democracy". Where is real democracy ? I question. The trouble lies in the functioning of the entire political system. It is not making the broad Constitution function according to the fundamental rights, according to the objects of the Preamble of the Constitution. The whole trouble does not lie in the Constitutional provisions. The trouble lies in the type of men that have come into power. The Constitution is being used by a party, by a monolythic party for its own interests. Therefore for the real democracy to develop in this country, either the entire Constitutional provisions must be changed or even if the Constitution is changed, in whose hands the power lies depends the functioning of the State machinery. As such, today in whose hands the power lies? The written Constitution is all right. There is nothing wrong in the word : "Democracy". What is wrong in the whole democratic system is, in whose hands the power lies. Which is the class that rules. The Constitution as it is being exploited by a particular class. Therefore, unless and until that particular power is removed from the hands of that particular class and the power goes to the hands of the people themselves, the intention of the mover of the resolution could not be fulfilldd. Therefore for a real democracy to function, the people unfettered bp the pressure...

Mr. Deputy Speaker :— Do you advocate a party-less government ?

Sri C.V.K. Rao :— I am not advocating a party-less government. I am advocating a real party i.e. the real party of the people.